బుధవారం 17 జూన్ 2026

https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



సెమీకండక్టర్ల తయారీకి

## ఏపీ గమ్యస్థానం

సెమీకాన్ ఎకోసిస్టమ్ సదస్సులో చంద్రబాబు

- వివరాలు 4 లో..

## అవకాశాల గని అమరావతి

- పెట్టుబడులు పెట్టేందుకు ముందుకురావాలి
- వాటర్ ఫ్రంట్ నగరంగా రూపుదిద్దుకుంటోంది
- అభివృద్ధి జరిగితే సంపద సృష్టి సాధ్యమవుతుంది
- అందుకు సైబరాబాద్ నిర్మాణమే నిదర్శనం
- వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు
- సింగపూర్ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- ఇన్నోవేటర్స్ అలే, గూగుల్ స్టాల్ సందర్శన



2

అంతర్జాతీయ మౌలికవసతులతో నిర్మిస్తున్న రాజధాని అమరావతిలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సరికొత్త ఆలోచనలతో రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టుబడిదారులను ఆహ్వానించారు. సింగపూర్‌లో రెండోరోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లో పాల్గొన్నారు. అమరావతి ప్రజా రాజధానిగా ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా నిర్మితమవుతోంది. 21 కి.మీ కృష్ణానది పొడవునా వాటర్ ఫ్రంట్ నగరంగా రూపుదిద్దుకుంటోంది. నాడు తాను నిర్మించిన సైబరాబాద్ నేడు తెలంగాణకు ప్రధాన ఆదాయ వనరుగా మారింది. అభివృద్ధి జరిగితే సంపద సృష్టి సాధ్యమవుతుంది. అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకురావాలని పిలుపునిచ్చారు.

## పెట్టుబడులకు అత్యుత్తమం ఆంధ్రప్రదేశ్

- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీదే పేటెంట్
- రెండో ఎంపికగా అమరావతిని ఎంచుకోండి
- సింగపూర్‌తో ప్రత్యేకించి సంబంధాలు ఉన్నాయి
- మూడు దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నాం
- భవిష్యత్ స్టార్టప్‌లదే.. ప్రాజెక్టులతో ముందుకురండి
- సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ రోడ్‌షోలో చంద్రబాబు



3

అత్యుత్తమ పాలసీలతో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యంత అనుకూల కేంద్రం. సింగపూర్‌తో భారత్‌కు ప్రత్యేకించి ఆంధ్రప్ర దేశ్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. సింగపూర్ నిర్మాత లీ క్వాన్ యూ అంటే చాలా అభిమానం. మూడుదశాబ్దాలుగా సింగ పూర్‌తో కలిసి పనిచేస్తున్నాం. ఏపీ రాజధాని అమరావతితో పాటు రాష్ట్రంలోని పట్టణాల అభివృద్ధి తదితర అంశాల్లో సింగపూ ర్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాం. పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ప్రాంతం. రెండో ఎంపికగా అమరావతిని ఎంచు కోవాలి. భవిష్యత్ స్టార్టప్‌లదే..ప్రాజెక్టులతో ముందుకురావాలని సింగపూర్ పారిశ్రామికవేత్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సింగపూర్ సీఐఐ బిజినెస్ రోడ్‌షోలో సీఎం పాల్గొన్నారు.

## మహిళలకు గొడ్డలిపార్టీ క్షమాపణ చెప్పాలి

- అనితపై వ్యాఖ్యలు నీచం
- మంత్రి నారా లోకేష్ ధ్వజం



అమరావతి(చైతన్యరథం): హోంమంత్రి అనితపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అనుచిత వ్యాఖ్యలు చేయడంపై మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనితపై అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలు వైసీపీ నేతల అసలు స్వరూపాన్ని బయట పెట్టా యని ధ్వజమెత్తారు. మంగళవారం అమరావతి వేదికగా మంత్రి లోకేష్ మీడియాతో మాట్లాడారు. తమ ప్రభుత్వ హయాం లో పాలన, అభివృద్ధి, శాంతిభద్రతలపై సమాధానాలు చెప్పలేక వైసీపీ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని ఆగ్రహించారు. మహిళా నేత, దళిత ప్రజాప్రతినిధిని లక్ష్యంగా చేసుకోవడం వైసీపీ నీచ రాజకీయ సంస్కృతికి నిదర్శనమని మండిపడ్డారు. అనిత రాజ కీయ ప్రస్థానం, కష్టపడి ఎదిగిన మహిళా వ్యక్తిత్వానికి నిదర్శన మని ప్రశంసించారు. అనితకు, మహిళలకు, దళిత సమాజానికి వైసీపీ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## జూలై మూడో వారంలో తల్లికి వందనం

- ఆధార్ వెరిఫికేషన్ త్వరలోనే పూర్తి
- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపునకు చర్యలు
- సకాలంలో 12 రకాల ఎంట్రన్స్ సెట్ల నిర్వహణ
- విద్యాశాఖ అధికారులతో సమీక్షలో మంత్రి లోకేష్



5

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం కింద ఆర్థిక సాయం త్వరితగతిన అందిం చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య అధికారులతో సమీక్ష నిర్వహించారు. తల్లికి వందనం పథకానికి సంబంధించి తల్లుల ఆధార్ వెరిఫికేషన్ ప్రక్రియ త్వరలోనే పూర్తవుతుందని, జూలై 3వ వారంలో నిధులను జమచేసేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వివరించారు.

## గడప గడపకు కూటమి విజయాలు

- 25 నుంచి ఇంటింటికీ తెలుగుదేశం
- 45 రోజుల కార్యక్రమానికి లోకేష్ పిలుపు



రెండేళ్ల కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై ప్రతి గడపకు వెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయాలని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పిలుపునిచ్చారు. మంగళ వారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర, జాతీయ కార్యవర్గంతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష నిర్వహించారు. కూటమి పాలన రెండేళ్ల విజయాలపై ఈ నెల 25 నుంచి 45 రోజుల పాటు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిగడపకు వెళ్లి చేసిన మంచిని చెప్పాలని సూచించారు.

- వివరాలు 4 లో..

## లోకేష్‌ను కలిసిన క్రికెటర్ జాంటీ రోడ్స్



మంత్రి నారా లోకేష్‌ను దక్షిణాఫ్రికా వెటరన్ స్టార్ క్రికెటర్ జాంటీ రోడ్స్ మంగళవారం కలిశారు. క్రీడలు, యువజన అభివృద్ధి, క్రీడారంగంలో ఆవిష్కరణలపై వారు చర్చించారు.క్రీడాకారుల్లో జాంటీ రోడ్స్ స్ఫూర్తి నింపారు. ఆయనను కలవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని లోకేష్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

5

## నైతిక విలువలు లేని జగన్

- ఆయనతో నడిచిన అధికారులు జైలుపాలయ్యారు
- చంద్రబాబు, లోకేష్‌తో నడిచిన అధికారులు అవార్డులు అందుకున్నారు
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

7



చైతన్యరథం




# అవకాశాలకు వేదిక అమరావతి

- పెట్టుబడులు పెట్టేందుకు ముందుకురావాలి
- వాటర్ ఫ్రంట్ నగరంగా రూపుదిద్దుకుంటోంది
- అభివృద్ధి జరిగితే సంపద సృష్టి సాధ్యమవుతుంది
- అందుకు సైబరాబాద్ నిర్మాణమే నిదర్శనం
- వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు
- సింగపూర్ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- ఇన్నోవేటర్స్ అలే, గూగుల్ స్టాల్ సందర్శన





సింగపూర్: అంతర్జాతీయ మౌలికవసతులతో నిర్మిస్తున్న రాజధాని అమరావతిలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సరికొత్త ఆలోచనలతో రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టుబడిదారులను ఆహ్వానించారు. సింగపూర్‌లో రెండవ రోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి వరల్డ్ సిటీస్ సమ్మిట్ లీడర్ షిప్ ప్లీనరీ-2లో పాల్గొని 'కెన్ స్మార్ట్ సిటీస్ లవ్ హ్యూమన్స్' అనే అంశంపై ప్రసంగించారు. అమరావతిని నాలెడ్జ్ సిటీగా తీర్చిదిద్దుతున్నామని, జాతీయ-అంతర్జాతీయ విద్యాసంస్థ లు వస్తున్నాయని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్ హబ్, డిజిట ల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటివి అమరావతికి ప్రత్యేకత తీసుకు వస్తాయని వివరించారు. అమరావతి ప్రజా రాజధానిగా, ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా నిర్మితమవుతోందని స్పష్టం చేశా రు. ఈక్విటీ, నేచర్, ఆపర్చ్యునిటీ, లివబుల్ సిటీగా అమరావతి ఉంటుందని తెలిపారు. 21 కి.మీ కృష్ణానది పొడవునా వాటర్ ఫ్రంట్ నగరంగా అమరావతి రూపుదిద్దుకుంటోందని, ఇన్నర్ - ఔటర్ రింగ్ రోడ్లు, ఐకానిక్ బ్రిడ్జిలతో అద్భుతంగా నిలుస్తుందని చెప్పారు. స్పోర్ట్స్, ఫైనాన్సియల్, నాలెడ్జ్, జస్టిస్, టూరిజం, హెల్త్, మీడియా వంటి థీమ్‌లతో అమరావతిని నిర్మిస్తున్నామని వివరిం చారు. సైక్లింగ్, వాకింగ్ ట్రాక్, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, అండర్ గ్రౌండ్ యుటిలిటీస్, గ్రీన్ ఎనర్జీ, నెట్ జీరో లక్ష్యంగా రాజధాని నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రపంచంలో మరెక్కడా లేని విధం గా ఒకే ఒక్క పిలుపుతో రాజధాని నిర్మాణం కోసం రైతులు 35వేల ఎకరాలను అప్పగిస్తే వాటిని అభివృద్ధి చేసి కొంత భాగాన్ని రైతులకు తిరిగి ప్లాట్లుగా ఇచ్చామని వివరించారు. 25 ఏళ్ల క్రితం తాను ఐటీ గురించి మాట్లాడానని.. ఐటీ భవిష్యత్‌ను ఆ రోజే ఊహించి ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ తీసుకోవడంతో ఇవాళ తెలుగువాళ్లు తలసరి ఆదాయంలో అందరికన్నా ముందున్నారని పేర్కొన్నారు.

## నాటి సైబరాబాద్ నేడు ఆదాయ వనరు


ఇప్పుడు ఏఐ గురించి ఆలోచన చేస్తున్నాం. నాడు తాను నిర్మించిన సైబరాబాద్ నేడు తెలంగాణకు ప్రధాన ఆదాయ వనరుగా మారింది. సైబరాబాద్‌లో నాడు ఎకరం రూ.2 లక్షలు ఉంటే నేడు ఎకరం రూ.200 కోట్లకు పెరిగింది. అభివృద్ధి జరిగితే సంపద సృష్టి సాధ్యమవుతుందని చెప్పేందుకు సైబరాబా ద్ నిదర్శనమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర విభజనతో మరోసారి కొత్త నగరాన్ని నిర్మించే అవకాశం తనకు లభించిందని పేర్కొన్నారు. ప్రసంగం అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సింగపూర్ ఇన్నోవేషన్, టెక్నాలజీ ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శిం చారు. సింగపూర్ పెవిలియన్‌లో ఏర్పాటు చేసిన అత్యాధునిక పట్టణాభివృద్ధి నమూనాలను సీఎం ఆసక్తిగా తిలకించారు. ఇన్నోవేటర్స్ అలేలో స్టార్టప్‌ల ఆవిష్కరణలను, గూగుల్ స్టాల్‌ను పరిశీలించారు. టెక్నాలజీ ఆధారిత పాలనలో సింగపూర్ అనుభవాలను తెలుసుకున్నారు.






# పెట్టుబడులకు అత్యుత్తమం ఆంధ్రప్రదేశ్

- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీదే పేటెంట్
- భారత్‌కు ఎకనమిక్ పవర్‌హౌస్‌గా ఎదుగుతోంది
- రెండో నివాసంగా అమరావతిని ఎంచుకోండి
- సింగపూర్‌తో ప్రత్యేకించి సంబంధాలు ఉన్నాయి
- లీ క్వాన్ యూ అంటే నాకు చాలా అభిమానం
- మూడు దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నాం
- హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్‌షిప్‌నూ నిర్మించాం
- భవిష్యత్ స్టార్టప్‌లదే.. ప్రాజెక్టులతో ముందుకురండి
- ఇదే అవకాశం.. అభివృద్ధిలో భాగస్వాములు కండి
- సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ రోడ్‌షోలో చంద్రబాబు
- సింగపూర్ పారిశ్రామికవేత్తలకు ముఖ్యమంత్రి పిలుపు





సింగపూర్: భూమి, నీరు, మౌలికవసతులు, అత్యుత్తమ పాలసీలతో పెట్టుబడులకు ఏపీ అత్యంత అనుకూల కేంద్రమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఏపీ పేటెంట్‌గా పేర్కొంటూ పెట్టుబడులకు ఎంతో సురక్షితమని స్పష్టం చేశారు. ఈ ఏడాది విశాఖలో తలపెట్టిన పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు సన్నాహకంగా సింగపూర్‌లో సీఐఐ నిర్వహించిన బిజినెస్ రోడ్‌షోలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. సింగపూర్‌తో భారత్‌కు.. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. సింగపూర్ నిర్మాత లీ క్వాన్ యూ అంటే నాకు చాలా అభిమానం. మూడు దశాబ్దాలుగా సింగపూర్‌తో కలిసి పనిచేస్తున్నాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబా ద్‌లో సింగపూర్ టౌన్‌షిప్‌నే నిర్మించాం. రాష్ట్ర విభజన తర్వాత కొత్త రాజధాని నిర్మాణం కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్ తయారుచేసి ఇచ్చింది. బ్లూ, గ్రీన్ రాజధానిగా ఓ అద్భుతమైన బృహత్ ప్రణాళికను రూపొందించి అందించింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతితో పాటు రాష్ట్రంలోని పట్టణాల అభివృద్ధి తదితర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాం. పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ప్రాంతం. సింగపూర్ పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్‌ను రెండో నివాసంగా అమరావతిని, ఎంచు కోవాలని పిలుపునిచ్చారు.

## స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం

ఏపీలో పరిశ్రమలకు భూమి కేటాయింపు, అనుమతులను వేగంగా జారీ చేస్తున్నాం. ప్రపంచ దిగ్గజ స్టీల్ కంపెనీ అయిన ఆర్సెలార్ మిట్టల్‌కు అనతికాలంలోనే అన్ని అనుమతులు వేగంగా ఇచ్చాం. 2028 నాటికి ఆర్సెలార్ మిట్టల్ ఉత్పత్తి కూడా ప్రారంభించి ఏపీ నుంచి ఎగుమతులు చేస్తుంది. గూగుల్ క్లౌడ్ ఏఐ డేటా హబ్ కూడా ఏర్పాటు అవుతోంది. ఆ సంస్థకు గ్రీన్ ఎనర్జీని సరఫరా చేయాలని నిర్ణయించాం. పెట్టుబడులు వచ్చిన మరుక్షణం నుంచే పరిశ్రమలు ప్రారంభించేలా ఓ నిర్దిష్టమైన కాలవ్యవధిని నిర్ణయిస్తున్నాం. గూగుల్‌తో పాటు దాదాపు 10 గిగావాట్ల సామర్థ్యం ఉన్న డేటా సెంటర్లను వివిధ కంపెనీలు ఏర్పాటు చేయబోతున్నాయి. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కూడా రూ.7వేల కోట్లతో శ్రీసిటీలో గృహోపకరణాల తయారీ యూనిట్‌ను ప్రారంభించనుంది. నైపుణ్యం ఉన్న మానవవనరులను తయారు చేసేందుకు ఆపరేషనల్ స్కిల్ యూనివర్సిటీనీ కూడా ఏర్పాటు చేస్తున్నాం. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ విస్తృతి పెరిగింది. దీని ఆధారంగానే నిర్ణయాలు ఉంటున్నాయి. ఏపీలోనూ అదే తరహాలో డేటా డ్రివెన్ నిర్ణయాలను తీసుకుని పౌరసేవలు అందిస్తున్నామని వివరించారు.



## ప్రపంచ ఆర్థికశక్తిగా భారత్

వికసిత్ భారత్ 2047 విజన్‌లాగే స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు రూపకల్పన చేశాం. త్వరలోనే భారత ఎకనామిక్ పవర్ హౌస్‌గా ఆంధ్రప్రదేశ్ మారుతుంది. ప్రపంచ ఆర్థికశక్తిగా భారత్ వేగంగా ఎదుగుతోంది. సుదీర్ఘమైన తీరప్రాంతం, అరుదైన ఖనిజాలు, పర్యాటక ప్రాంతాలు ఏపీ సొంతం. ఆక్వా, హార్టికల్చర్, వ్యవసాయం, సేవల రంగంలో ఏపీ కీలకమైన రాష్ట్రంగా ఉంది. దేశం, రాష్ట్రంలో సుస్థిరమైన ప్రభుత్వాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల కారణంగా వివిధ దేశాలు సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. పూర్తిస్థాయి సన్నద్ధతతో ఈ సంక్షోభాన్ని కూడా భారత్ సమర్థవంతంగా ఎదుర్కోగలిగింది. ఏపీ నుంచి ఎగుమతులు పెంచేందుకు మేం విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నాం. దీనికి అనుగుణంగా పోర్టులు, ఎయిర్ పోర్టులు సిద్ధం చేస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధి కోసం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా ఆర్థిక అసమానతలు తొలగించేలా పని చేస్తున్నాం. పారిశ్రామిక అనుకూల పరిస్థితులను కల్పించేలా 26 పాలసీలు అమలు చేస్తున్నాం. ఏపీలో భూమి లభ్యత, నీటి లభ్యత ఉంది. కృష్ణా, గోదావరి నదుల ద్వారా వివిధ ప్రాంతాలకు నీటి సరఫరా ఉంది. పారిశ్రామికంగా మౌలిక సదుపాయాలను పెద్దఎత్తున కల్పిస్తున్నామని వివరించారు.



## గ్లోబల్ నగరాలకు ఏపీ కనెక్టివిటీ

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిఒక్కరినీ వ్యాపారవేత్తలుగా మార్చేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ అనే విధానం తెచ్చాం. అలాగే ఎంఎస్‌ఎంఈ సహా వివిధ పరిశ్రమల్లో తయారయ్యే ఉత్పత్తుల నాణ్యతపై కూడా దృష్టిపెట్టాం. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా ఎక్కడా జాప్యం లేకుండా అనుమతులు వేగంగా వచ్చేలా చూస్తు న్నాం. ఏపీకి ఉన్న వెయ్యి కిలోమీటర్లకు పైగా తీర ప్రాంతంలో 6 ఆపరేషనల్ పోర్టులు ఉన్నాయి. ఈ పోర్టులను దేశంలోని వివిధ ప్రాంతాలకు, విదేశీ పోర్టులకు కనెక్ట్ చేసేలా ప్రయత్నాలు చేస్తున్నాం. 7 ఆపరేషనల్ ఎయిర్‌పోర్టులు ఏపీలో ఉన్నాయి. భోగాపురం లాంటి అంతర్జాతీయ విమానాశ్రయంతో గ్లోబల్ నగరాలకు కనెక్టివిటీ ఏర్పడుతుంది. లాజిస్టిక్స్, అగ్రికల్చర్, సివిల్ ఏవియేషన్, ఎనర్జీ లాంటి వివిధ అంశాల్లో ఫంక్షనల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నాం. ఏపీలో ఉన్న పోర్టులను దేశంలోని ఇతర ప్రాంతాలకు అనుసంధానించేలా రహదారి, రైల్ నెట్‌వర్క్‌ను కూడా పెద్దఎత్తున నిర్మిస్తున్నాం. ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరో స్పేస్, డ్రోన్, డిఫెన్స్ క్లస్టర్లతో పాటు రాష్ట్రంలోని 175 చోట్ల నియోజకవర్గ ఎంఎస్‌ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ఈ పారిశ్రామిక పార్కులకు నీరు, విద్యుత్ లాంటి మౌలిక సదుపాయాలు కూడా సిద్ధంగా ఉన్నాయి. రాయలసీమలోని పుట్టపర్తి వద్ద 5వ తరం ఫైటర్ జెట్ తయారీ, టెస్టింగ్ ఫెసిలిటీ కూడా వస్తోంది. ఈవీల వినియోగం పెంచటం ద్వారా కాలుష్యాన్ని తగ్గించేలా ప్రయత్నా లు చేస్తున్నామని ఏపీ స్థితిగతులను వివరించారు.

## నాలెడ్జ్ హబ్‌గా అమరావతి

అమరావతిని ఎడ్యుకేషన్, నాలెడ్జ్ హబ్‌గా తయారు చేయటం తో పాటు దేశంలోని ప్రధాన నగరాలను కనెక్ట్ చేస్తాం. హైస్పీడ్ రైల్ నెట్‌వర్క్ కూడా అమరావతిని హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలను కనెక్ట్ చేస్తుంది. బ్లూ, గ్రీన్ సిటీగా అమరావతిని నిర్మించటంతో పాటు ఈవీల వినియోగం, గ్రీన్ ఎనర్జీని వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నాం. అమరావతి లోనే ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు 133 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ ఏడాది డిసెంబరు నాటికల్లా క్వాంటం అమరావతిలో కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుంది. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నాం. ప్రాజెక్టులు పెట్టే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా మా ప్రభుత్వం సహకారం అందిస్తుంది. త్వరలోనే విశాఖ సమీపంలో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటు అయ్యే అవకాశం ఉంది. ఏపీలో అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు కూడా ఉన్నాయి. దేవాలయాలు, పర్యాటక, బుద్దిస్ట్ సర్క్యూట్ లు ఉన్నాయి. అక్వా, వ్యవసాయం, హార్టికల్చర్‌లో ఏపీ అగ్రస్థానం లో ఉంది. పెద్దఎత్తున ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు అవకాశం ఉంది. పెద్దఎత్తున ప్రకృతి సేద్యం ద్వారా వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను పండిస్తున్నాం. ఏపీకి వచ్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను పరీక్షించి పెట్టుబడులు పెట్టాలని పిలుపునిస్తున్నాను. పెట్టుబడులు పెట్టడానికి ఇది సువర్ణ అవకాశం. ఇండియా గ్రోత్ స్టోరీలో భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు.

## భవిష్యత్ అంతా స్టార్టప్‌లదే

భౌగోళిక రాజకీయ పరిస్థితుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి పెట్టుబడులు భారతదేశానికి వస్తున్నాయి. ఇందులో 25 శాతం మేర ఏపీలో ప్రాజెక్టులు పెట్టేందుకు ముందు కువచ్చాయి. భారత్‌లో ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో మౌలిక సదుపాయాలు ఉన్నాయి. పోర్టులు, ఎయిర్‌పోర్టులు ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాలను అనుసంధానం చేస్తున్నాయి. అంత ర్జాతీయంగా ఉత్పన్నమైన పరిస్థితులను ఎదుర్కొనేలా కొన్ని దేశాలు సొంతంగా నిధిని ఏర్పాటు చేశాయి. సింగపూర్ కూడా సావరిన్ ఫండ్స్‌ను ఏర్పాటు చేసుకున్నాయి. సమీప భవిష్యత్ అంతా స్టార్టప్‌లదే. వాటిని ప్రోత్సహిస్తే పెద్దఎత్తున ఉత్పత్తికి అవకాశం ఉంటుంది. పెద్ద కంపెనీలు, సంపన్నులు స్టార్టప్‌లలో పెట్టుబడి పెట్టడం విజయవంతమైన మార్గంగా భావిస్తున్నాయి. అమరావతిలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ను ఏర్పాటు చేశాం. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఈ ఆర్థిక నగరంలో ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రి పి.నారాయణ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఈడీబీ సీఈవో షన్మోహన్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సెమీకండక్టర్ల తయారీకి ఏపీ గమ్యస్థానం

- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో అత్యుత్తమం
- 30 రోజుల్లో వచ్చి పాలసీలను పరిశీలించుకోవాలి
- సింగపూర్ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- సెమీకాన్ ఎకోసిస్టమ్ సదస్సులో సీఎం చంద్రబాబు






సింగపూర్: సెమీకండక్టర్ల తయారీకి ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 30 రోజుల్లో రాష్ట్రానికి వచ్చి అమలు ఉన్న పాలసీలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు పిలుపుని చ్చారు. సింగపూర్‌లో సెమీకాన్ రౌండ్ టేబుల్ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్‌లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధా నాన్ని అనుసరిస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడు లకు భారత్ అత్యంత సురక్షితమైన ప్రాంతమని, అందులో ఆంధ్ర ప్రదేశ్ అనుకూలమైన రాష్ట్రమని వివరిస్తూ పెట్టుబడు లకు ఇది సరైన సమయమని పేర్కొన్నారు. సెమీకండ క్టర్ల తయారీకి ఏపీలో విస్తృతమైన అవకాశాలు ఉన్నా యని వివరించారు. రాయలసీమలో త్వరలోనే ఓ సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమ ఏర్పాటు అవుతోం దని ముఖ్యమంత్రి తెలిపారు. డిఫెన్స్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఫైటర్ జెట్‌ల తయారీ సహా ఆటో మొబైల్ తయారీ కేంద్రంగా రాయలసీమ ప్రాంతంలో అవకాశాలున్నాయని తెలిపారు. సెమీకండక్టర్లపై ఏర్పాటు చేసిన సెమీకాన్ ఎకోసిస్టమ్ రౌండ్ టేబుల్ సమావేశానికి సింగపూర్‌లోని వివిధ సెమీకండక్టర్ తయా రీ పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు. గ్లోబల్ ఫౌండ్రీస్, ఎన్‌ఎక్స్‌పీ, ఏఎస్ఎంపీటీ, ఒన్ సిస్టమ్ టెక్నాలజీస్, టెక్సెండ్ ఫొటోమాస్క్, ఆక్వాటెక్ తదితర సెమీకండక్టర్ తయారీ సంస్థలు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నాయి.

# 25 నుంచి ఇంటింటికీ తెలుగుదేశం

- కూటమి విజయాలు ప్రతిగడపకు తెలపాలి
- మంత్రి నుంచి బూత్ స్థాయి నాయకుడి వరకు ప్రతిఒక్కరూ జనంలోకి వెళ్లాల్సిందే
- సర్ ప్రక్రియలో ఓట్లు పోకుండా చూడాలి
- 45 రోజుల కార్యక్రమానికి లోకేష్ పిలుపు



అమరావతి(చైతన్యరథం): గత రెండేళ్ల కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై ప్రతిగడపకు వెళ్లి ప్రజలను చైతన్య వంతులను చేయాల్సిన బాధ్యత పార్టీ క్యాడర్‌పై ఉందని తెలుగు దేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళవారం మంగళగిరి పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర, జాతీయ కార్యవర్గంతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష నిర్వహించారు. కూటమి పాలన రెండేళ్ల విజయాలపై ఈ నెల 25 నుంచి ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ నేతలు వెళ్లాలని పిలుపునిచ్చారు. మొత్తం 45 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎంపీ, ఎమ్మెల్యేల నుంచి బూత్ స్థాయి వరకు నాయకులంతా రాష్ట్రంలోని ప్రతిగడపకు వెళ్లి చేసిన మంచిని చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేలా ప్రతి ఇంటికి కరపత్రాలు, బుక్ లెట్లు అందించాలన్నారు. కూటమిలోని జనసేన, బీజేపీ క్యాడర్‌ను కలుపుకుని వెళ్లి విజయవంతం చేయా లని, ఇది అధినేత చంద్రబాబు ఆదేశమని స్పష్టం చేశారు. సుమారు రెండు గంటల పాటు ఈ సమావేశం కొనసాగింది. అన్ని నియోజకవర్గాల్లో ఇంటింటికీ వెళ్లాలని యువనేత దిశానిర్దేశం చేశారు. తమ ఇబ్బందులను కొంతమంది ఎమ్మెల్యేలు లోకేష్‌కు వివరించారు. అర్హులైన వారు కొత్త పెన్షన్లు అడుగుతున్నారని తెలి పారు. గ్రామానికి వెళ్లిన వెంటనే చిన్నచిన్న పనులు అడుగుతు న్నారని, దీనికి కొంత నిధులు ఇవ్వాలని కోరారు. ఈ సమస్య తనకు కూడా ఉందని ఏపీ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోవాలని ఎమ్మెల్యేలకు లోకేష్ సూచించారు. అన్ని విషయాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతామని పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీ వరకు పార్లమెం టు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో కూటమి రెండేళ్ల విజయో త్సవ సభలు నిర్వహించి కూటమి ప్రభుత్వ విజయాలపై ప్రజలను జాగృతం చేయాలన్నారు. ఇప్పటికే ప్రారంభమైన స్పెషల్ ఇంటెన్సి వ్ రివిజన్‌పై ప్రతి కార్యకర్త అప్రమత్తంగా వ్యవహరించాలి, దీనిపై ఇప్పటికే క్యాడర్‌కు తరగతులు నిర్వహించడంతో పాటు బీఎల్‌ఏ లను కూడా నియమించామని తెలిపారు. ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత నాయకులదేనని స్పష్టం చేశా రు. శాసనసభ్యులు బీఎల్‌ఏలతో టచ్‌లో ఉండి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని, ఎక్కడైనా సమస్య తీవ్రంగా ఉంటే పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ వెరిఫికేషన్ సెల్‌ను సంప్రదించాలని సూచించారు.

# ఫిజికల్ ఎడ్యుకేషన్ టెస్ట్ ఫలితాల విడుదల


- 89.76 శాతం మంది ఉత్తీర్ణత
- అభ్యర్థులకు మంత్రి లోకేష్ అభినందనలు

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఏపీపీఈసీఈటీ) ఫలితాలను మంత్రి నారా లోకేష్ మంగళ వారం ప్రకటించారు. మొత్తం 89.76 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది పీఈసెట్ కోసం మొత్తం 4,037 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారు. వారిలో 2,958మంది పరీక్షకు హాజర య్యారు. హాజరైన వారిలో 2,655 మంది అర్హత సాధించారు. ఫలితాల్లో పురుష అభ్యర్థులు అధికంగా ఉత్తీర్ణత సాధించా రు. పరీక్షకు హాజరైన పురుషుల్లో 92.91 శాతం మంది (1,993 మంది) అర్హత సాధించగా, మహిళల్లో 81.43శాతం (662 మంది) ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు తెలిపారు.

ఫిజికల్ ఎడ్యు కేషన్, క్రీడల రంగంలో కెరీర్‌ను ఎంచు కోవాలనుకునే అభ్యర్థులందరికీ మంత్రి లోకేష్ శు భాకాంక్షలు తెలిపారు. వారి భవిష్యత్ ప్రయాణం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. అభ్యర్థులు తమ రిజల్ట్స్‌ను అధికారిక వెబ్‌సైట్ (https://cets.apsche.ap.gov.in/PECET/) ద్వారా చూసుకోవచ్చు. అలాగే ర్యాంక్ కార్డులను కూడా అదే పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అదనంగా మనమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా కూడా ఫలి తాలు తెలుసుకునే సౌకర్యం కల్పించినట్లు అధికారులు తెలిపారు.

# సీబీఎన్ 361 డిగ్రీస్ పుస్తకం ఆవిష్కరణ

- చంద్రబాబు విజన్‌ను విశ్లేషిస్తూ రచన
- త్వరలో తెలుగు, భారతీయ భాషల్లో విడుదల



సింగపూర్: సీబీఎన్ 361డిగ్రీస్ పాలీమ్యాథ్ పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్‌లో ఆవిష్కరించారు. కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పుస్తకం తొలి ప్రతులను సింగపూర్‌లోని భారత హైకమి షనర్ శిల్పక్ అంబులే, మంత్రి పి.నారాయణ, కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులకు అందజేశారు. ఈ పుస్తకాన్ని రేపటి కోసం దినపత్రిక చీఫ్ ఎడిటర్ శాఖమూరు శ్రీనివాస ప్రసాద్ రచించారు. దీనిని విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ సత్యనారాయణ ఆంగ్లంలో అనువదించారు. దార్శనిక నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ సందర్భాల్లో తీసుకున్న నిర్ణయాలను విశ్లేషిస్తూ ఈ పుస్తకాన్ని రచించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ పాలకులుగా గుర్తింపు ఉన్న సింగపూర్, న్యూజిల్యాండ్ మాజీ ప్రధానులు లీ క్వాన్ యూ, జేసిందా ఆర్డాన్ లాంటి అంతర్జాతీయ దిగ్గజ నేతల తరహాలోనే సీఎం చంద్రబాబు నిర్ణయాలు తీసుకుంటున్నారని.. ఏపీ అభివృద్ధికి విజన్ రూపకల్పనతోపాటు అమరావతి రాజధా ని నిర్మాణంలో తీసుకుంటున్న శ్రద్ధ దీనికి ప్రత్యక్ష ఉదాహరణ అని రచయిత శాఖమూరు శ్రీనివాస ప్రసాద్ వివరించారు. ఏపీ రెరా మాజీ చైర్మన్ రామనాథ్ వివిధ సందర్భాల్లో వ్యక్తం చేసిన అభిప్రాయాల్లో బాహ్య ప్రపంచానికి తెలియని అంశాలను సీబీఎన్ 361 డిగ్రీస్ పుస్తకంలో ఆవిష్కరించినట్టు తెలిపారు. సింగపూర్ రూపకర్త లీ క్వాన్ యూ శతజయంతిని పురస్కరించుకుని విడుదల చేసిన వెండి నాణాన్ని సీఎం చంద్రబాబుకు అసోసియేషన్ ప్రతి నిధులు బహూకరించారు. త్వరలోనే ఈ పుస్తకం తెలుగు, హిందీ సహా వివిధ భారతీయ భాషల్లో విడుదల చేయనున్నట్టు అసోసి యేషన్ ప్రతినిధులు తెలిపారు. గతంలో వెలువడిన చంద్రబాబు ఠ.0 పుస్తకం సాఫ్ట్ కాపీ 8 మిలియన్ల మేర డౌన్‌లోడ్ అయిందని తెలిపారు. ఈ పుస్తకంలో పొందుపరచిన అంశాలు రాజకీయ పరిశోధకులు, నాయకత్వ లక్షణాలపై అధ్యయనం చేస్తున్న వారికి, మేనేజ్‌మెంట్ విద్య అభ్యసించే వారికి ఉపయుక్తంగా ఉందని నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో రెరా మాజీ చైర్మన్ రామనాథ్, కేవీ సత్యనారాయణ, శంకరప్రసాద్, సింగపూర్‌లోని తెలుగు ప్రముఖులు పాల్గొన్నారు.



# జూలై మూడో వారంలో తల్లికి వందనం

- జూన్ 29న షైనింగ్ స్టార్స్ కార్యక్రమం నిర్వహణ
- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపునకు చర్యలు
- సకాలంలో 12 రకాల ఎంట్రన్స్ సెట్లు నిర్వహణ
- త్వరగా నోటిఫికేషన్లకు చర్యలు తీసుకోవాలి
- రాష్ట్రానికి ఎన్‌సీసీ స్టేట్ యూనిట్ మంజూరు
- విద్యాశాఖ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



అమరావతి(చైతన్యరథం): ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం కింద ఆర్థికసాయం త్వరితగతిన అందించేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య,ఉన్నత విద్య అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా తల్లికి వందనం పథకం, బడి పిలుస్తోంది, షైనింగ్ స్టార్స్, మెగా పీటీఎం, యోగాంధ్ర, టెట్ నిర్వహణ అంశాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికపై ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థుల ప్రవే శాల పెంపుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

తల్లికి వందనం పథకానికి సంబంధించి తల్లుల ఆధార్ వెరిఫికేషన్ ప్రక్రియ త్వరలోనే పూర్తవుతుందని, జూలై 3వ వారంలో పథకం అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వివరించారు.జూన్ 29న షైనింగ్ స్టార్స్ కార్యక్రమం, జూలై మూడో వారంలో మెగా పీటీఎం నిర్వహణకు సమావేశంలో నిర్ణయించారు. మిగులు ఉపాధ్యాయుల పని సర్దుబాటుపైనా సమావేశంలో చర్చించారు.

## ఉన్నత విద్యాశాఖ అధికారులతో సమీక్ష

రాష్ట్రంలో ఎప్ సెట్, పాలిసెట్, ఆర్ సెట్ వంటి 12 రకాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లకు ఎటువంటి జాప్యం లేకుండా సాధ్యమైనంత త్వరగా నోటిఫికేషన్లు విడుదల చేసి, నిర్ణీత సమయంలో అడ్మిషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించే సెట్స్, పొరుగు రాష్ట్రాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌ల తేదీలను కూడా గమనంలోకి తీసుకుని విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా రాష్ట్రంలోని వివిధ సెట్‌ల తేదీలను ఖరారు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లో సీట్ల పెంపును పరిశీలించాలని సూచించారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో మెకానికల్, సివిల్ విభాగాల సీట్లకు డిమాండ్ ఉందని అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్‌కు సంబంధించి 254 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో 1.88 లక్షల సీట్ల భర్తీకి గాను ఎప్ సెట్ నోటిఫికేషన్‌కు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో యూనివర్సిటీల ఏర్పాటుకు ఆసక్తి చూపుతు న్న థాపర్ ఇనిస్టిట్యూట్, జేమ్స్ కుక్ యూనివర్సిటీ, మెల్ బోర్న్ యూనివర్సిటీ, మేధావి స్కిల్ యూనివర్సిటీ,జేఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ వంటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలతో చర్చల పురోగతిపై మంత్రి సమీక్షించారు.జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటును వేగవంతం చేయాల్సిందిగా మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ఎన్‌సీసీ కార్యకలాపాలు, శిక్షణ, క్యాంపులు సమన్వయం చేయడానికి ఎన్‌సీసీ స్టేట్ డైరెక్టరేట్‌ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.దేశంలో ఎన్‌సీసీ వ్యవస్థను బలోపేతం చేయడానికి, ఆంధ్రప్రదేశ్ యువతకు మరింత సైనిక శిక్షణ, ప్రోత్సాహం అందించడానికి ఈ ప్రత్యేక కేంద్రం ఉపకరించగలదని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి జే.శ్యామలరావు, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా, ఉన్నతవిద్య కమిషనర్ నారాయణ్ భరత్ గుప్తా,సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# పుంగనూర టీడీపీ నేతలతో లోకేష్ భేటీ

- ఎస్ఐఆర్ ప్రక్రియపై దిశానిర్దేశం
- పార్టీ బలోపేతంపై చర్చ

మంగళగిరి(చైతన్యరథం): చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ కార్య నిర్వాహక అధ్యక్షుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియపై మంత్రి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపైనా సమావేశంలో చర్చించారు.త్వరలోనే పార్టీ సంస్థాగత కమిటీలను పూర్తి చేస్తామని చెప్పారు. కార్యకర్తలపై నమోదైన అక్రమ కేసుల ఎత్తివేతకు చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో పార్టీ పరంగా తలెత్తుతున్న సమస్యలను నేతలు, కార్యకర్తలు లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. జోనల్ ఇన్‌ఛార్జ్, నియోజకవర్గ పరిశీలకులను పంపి సమస్యలను పరిష్కరిస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు. అనంతరం పార్టీ కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు.

# లోకేష్‌ను కలిసిన క్రికెటర్ జాంటీ రోడ్స్



అమరావతి(చైతన్యరథం): ఏపీ మంత్రి నారా లోకేష్‌ను దక్షిణా ఫ్రికా వెటరన్ స్టార్ క్రికెటర్ జాంటీ రోడ్స్ కలిశారు. క్రీడలు, యువజన అభివృద్ధి, క్రీడారంగంలో ఆవిష్కరణలపై చర్చించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా లోకేశ్ వెల్లడించారు. అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులు అవలంబించడం, రాబోయే తరం ఛాంపియన్లను తీర్చిదిద్దడంపై ఇద్దరం చర్చించాం. ఏపీని ప్రపంచ స్థాయి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రపంచ వ్యాప్త క్రీడాకారుల్లో జాంటీ రోడ్స్ స్ఫూర్తి నింపారు. ఆయనను కలవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని లోకేష్ పేర్కొన్నారు.





# బీసీలపై కక్షగట్టిన గొడ్డలి పార్టీ

- అమర్‌నాథ్‌గౌడ్‌ని బలిగొని మూడేళ్లు
- ఆ కుటుంబానికి అండగా ఉంటాం: లోకేష్



అమరావతి(చైతన్యరథం): వైసీపీ అధినేత జగన్‌రెడ్డిపై మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలపై గొడ్డలి పార్టీ కక్షగట్టిందని ధ్వజమెత్తారు. అమరావతి వేదికగా మంగళవారం మీడియాతో మంత్రి లోకేష్ మాట్లాడారు. తన అక్కను గొడ్డలి పార్టీ నేతలు వేధిస్తుంటే ప్రశ్నించినందుకు జూన్ 15, 2023న బడికి వెళుతున్న 15 ఏళ్ల బీసీ బాలుడు అమర్నాథ్ గౌడ్‌ను దారుణంగా కొట్టి కట్టేసి సజీవ దహనం చేశారని మండిపడ్డారు. నాడు గొడ్డలి పార్టీ నిందితులను రక్షించేందుకు ప్రయత్నించిందని ఆగ్రహించారు. అన్యాయంగా అమర్‌నాథ్‌గౌడ్‌ని చంపేశారని.. బాలుడు మృతిచెంది మూడేళ్లు అవుతోందని తెలిపారు. జగన్ హయాంలో బీసీలకు అన్యాయం జరిగిందని ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో బీసీలపై కక్షపూరిత చర్యలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. బీసీలు అంటే జగన్‌కు ఎంత కక్షో అమర్నాథ్‌గౌడ్ సజీవదహనం నిరూపించిందని పేర్కొన్నారు. గొడ్డలి పార్టీ వల్ల అన్ని విధాలా నష్టపోయిన అమర్నాథ్‌గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## నేడు మంగళగిరి లోకేష్ పర్యటన

అమరావతి(చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గంలో బుధవారం మంత్రి నారా లోకేష్ పర్యటించనున్నారు.ఉదయం 7.45-8.45వరకు మంగళగిరి-నిడమర్రు రోడ్డులో నిడమర్రు రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం 8.55-9.55 మధ్య మంగళగిరి మండలం కాజ గ్రామంలో కాజ లేక్ పార్క్‌ను ప్రారంభిస్తారు. ఆతర్వాత 10.10-11.20 మధ్య నూతక్కి-తాడేపల్లి రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తారు. 11.30-12.00గంటల మధ్య పాత మంగళగిరి బిట్రవారి వీధిలో నూతనంగా అభివృద్ధిచేసిన మహాప్రస్థానాన్ని సందర్శిస్తారు.

చైతన్యరథం

# మంత్రి లోకేష్ ప్రజాదర్బార్

## 90వ రోజు ప్రజల నుంచి వినతుల స్వీకరణ - అన్నివిధాలుగా అండగా ఉంటామని హామీ










మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ 90వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. పల్నాడు జిల్లాకు అత్యంత ముఖ్యమైన వరికపూడిశెల ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వరికపూడిశెల జలసాధన సమితి ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. బుద్ధ యోగా ఫౌండేషన్ ద్వారా మోసపోయిన 1056 మంది యోగా ఇన్‌స్ట్రక్టర్స్‌కు తగిన న్యాయం చేయాలని బాధితులు కోరారు.

గత మూడేళ్లుగా తాము చేసిన సేవలను గుర్తించి తగిన న్యాయం చేయడంతోపాటు భవిష్యత్‌లో కూడా ఈ సేవలు ప్రభుత్వ పర్యవేక్షణలో కొనసాగించేలా చొరవ చూపా లని అభ్యర్థించారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలోని బ్యాంక్ ఆఫ్ బరోడాలో జరిగిన గోల్డ్ లోన్ అవతవకలపై సమగ్ర విచార ణ జరిపించాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. తాము కుదవ పెట్టిన బంగారం వస్తువుతో పాటు తూకంలో తేడాలు ఉన్నాయని ఆవే దన వ్యక్తం చేశారు. అక్రమాలకు పాల్పడిన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో పేద గర్భిణుల ఆరోగ్య సంరక్ష ణకు నగదు బదిలీ పథకం ప్రవేశపెట్టడంతో పాటు మహిళల ఆత్మరక్షణకు ప్రతి నియోజకవర్గంలో మహిళా పోలీసుస్టేషన్ ఏర్పాటుచేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం వెంకటాద్రిపాలెం పంచాయతీ సమగ్ర అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని గ్రామానికి చెందిన ఎన్.మల్లికార్జుననాయుడు వినతిపత్రం ఇచ్చా రు. గ్రామంలో రోడ్ల నిర్మాణంతో పాటు గండివాగుపై బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

























# ఆ బీసీ బిడ్డ గుర్తున్నాడా.. జగన్?

- నా బీసీలు అని గుండెలు బాదుకోవడానికి నువ్వు అనర్హుడివి
- అమర్‌నాథ్ గౌడ్ నివాళి సభలో మంత్రి కొలుసు ఆగ్రహం

అమరావతి (చైతన్య రథం): వైసీపీ జగన్మోహన్ రెడ్డి రాక్షస ప్రభుత్వంలో సైకో మూకల చేతిలో ప్రాణాలు కోల్పోయిన బీసీ జాతి బిడ్డ అమర్నాథ్ గౌడ్ 3వ వర్ధంతి సందర్భంగా గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి నివాళి అర్పించారు. ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ.. 'నీ రాక్షస పాలనలో సైకో మూకల చేతిలో ప్రాణాలు వదిలిన బీసీ బిడ్డ గుర్తున్నాడా జగన్?' అని నిలదీశారు. అధికారంలో ఉండి అమాయక బీసీ బిడ్డ ప్రాణాలు తీసిన మీకు.. ఇప్పుడు నా బీసీలు అంటూ గుండెలు బాదుకునే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. "బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పాలవారిపాలెంకు చెందిన అమర్నాథ్ గౌడ్‌ను 2023లో సరిగ్గా ఇదే రోజు తన అక్కను వేధిస్తున్న వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తిని నిలదీసినందుకు బాలుడి నోట్లో పుస్తకాలు కుక్కి, అత్యంత కిరాతకంగా పెట్రోల్ పోసి తగులబెట్టి చంపేశారు. మీ ఐదేళ్ల పాలనలో బీసీలను ఉద్ధరించామని చెప్పుకుంటున్న మీరు, అమర్నాథ్ గౌడ్ హత్య గురించి ఏనాడూ ఎందుకు నోరెత్తలేదు? అంటే.... మీకు బీసీలపై ప్రేమ ప్రసంగాలు చేసేటప్పుడు వచ్చి, ప్రసంగం అయిపోయిన వెంటనే పోతుందా? అమర్నాథ్ గౌడ్‌ను కోల్పోయి గుండెలు అవిసేలా ఆ కుటుంబ సభ్యులు రోధిస్తుంటే కనీసం మీకు వెళ్లాలని కూడా అనిపించలేదా? అంటే అమర్నాథ్ గౌడ్‌కి ఓటు లేదు కాబట్టి, అతని ప్రాణానికి మీ దగ్గర విలువ లేదా? బీసీలపై మీ ప్రేమ కేవలం ఓట్ల కోసమే తప్ప..... వాళ్లపై ప్రేమ లేదని తేలిపోయింది. కానీ మీరు నోరు తెరిస్తే నా బీసీలు అని అంటుంటే బీసీలంతా ఆగ్రహంతో రగిలిపోతున్నారనే సంగతి గుర్తుపెట్టుకోండి. బీసీలపై మీది ముమ్మాటికీ కపట ప్రేమ, సవతితల్లి ప్రేమే తప్ప.... వేరొకటి కాదు. బీసీలు ప్రశ్నిస్తే కిరాతకంగా చంపేసే మీ వైసీపీ నేతలకు కొమ్ముకాసే మీకు బీసీల గురించి నోరెత్తే నైతిక విలువ, అర్హత లేదు. బీసీల పక్షపాతిగా బీసీల కోసం అహరహం కృషి చేసే సీఎం చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్‌కు కృతజ్ఞతలు



తెలియజేస్తున్నాను. బీసీల అభ్యున్నతి చంద్రబాబుతోనే సాధ్యం..... ఇదే వాస్తవం" అని మంత్రి కొలుసు పేర్కొన్నారు.

# నైతిక విలువలు లేని నేత జగన్

- జగన్ రాజకీయ ప్రస్థానం అవినీతి లక్ష్యంగా నడిచింది.. నడుస్తుంది
- జగన్‌తో నడిచిన అధికారులు అరెస్ట్ అయ్యి జైలుపాలయ్యారు
- చంద్రబాబు, లోకేష్‌తో నడిచిన అధికారులు అవార్డులు అందుకున్నారు
- లోకేష్ పీఏకి గవర్నర్ గోల్డ్ మెడల్ ఇస్తే.. జగన్ పీఏ కేఎన్ఆర్ అవినీతితో చట్టానికి చిక్కాడు
- చంద్రబాబు హయాంలో కర్తవ్య నిర్వహణతో వున్న ఐఏఎస్ శ్రీలక్ష్మి..
- అవినీతి జగన్‌తో చేయి కలిపి జైలుపాలై అచేతనమయ్యారు
- ఐదేళ్ల జగన్ అవినీతి పాలన చూసిన తర్వాత రాష్ట్ర ప్రజలు మరలా కొరివితో తలగోక్కోవడానికి సిద్ధపడతారా?
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ధ్వజం

మంగళగిరి (చైతన్య రథం): వైఎస్ జగన్మోహన్ రెడ్డి నైతిక విలువలు లేని నికార్సయిన అవినీతి రాజకీయ నాయకుడని, ఆయన రాజకీయ ప్రస్థానమంతా కేవలం ప్రజాధనాన్ని దోచుకోవడమే లక్ష్యంగా సాగిందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డీ.. మీ నైతిక విలువల గురించి ఈరోజు రాష్ట్ర ప్రజలు మాట్లాడుకుంటున్నారు. మీ తండ్రి అధికారంలో ఉన్నప్పుడు మీరు చేసిన అక్రమ ఆస్తుల సంపాదన, కుంభకోణాల కేసుల్లో సీబీఐ మిమ్మల్ని అరెస్ట్ చేస్తే.. ఏకంగా 16 నెలలపాటు హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఊచలు లెక్కపెట్టిన చరిత్ర మీది కాదా? 16 నెలలు జైల్లో చిప్పకూడు తిన్న చరిత్ర కలిగిన మీరు ఈరోజు నీతులు మాట్లాడుతుంటే రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారు. మీ తండ్రి సీఎంగా ఉన్న సమయంలో పదవిని అడ్డం పెట్టుకుని మీరు నడిపించిన 'క్విడ్ ప్రో కో' అవినీతి వ్యాపారం గురించి ఎవరికి తెలియదు?" అని ప్రశ్నించారు.

"అధికారులారా ఒక్కసారి కళ్ళు తెరవండి. యజమానిని బట్టి పనిచేసేవాళ్లు ఉంటారు. 'రౌతును బట్టి గుర్రం నడుస్తుంది' అన్నట్లు చంద్రబాబు నాయుడు, లోకేష్ పక్కన నడిచిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు దేశ విదేశాల్లో అందలం ఎక్కారు. అవార్డులు, రివార్డులు, మెడల్స్ అందుకున్నారు. కానీ, జగన్మోహన్ రెడ్డి పంచన చేరిన అధికారుల గతి ఏమైంది? శ్రీలక్ష్మి, ధనుంజయ్ రెడ్డి, పి.ఎస్.ఆర్. ఆంజనేయులులాంటి ఎంతోమంది సీనియర్ అధికారులు జగన్ పెట్టిన అవినీతి ప్రలోభాలకు బానిసలై, ఆయన చెప్పిన అరాచకాలకు సై అని ఈరోజు జైలుపాలయ్యారు. తలెత్తుకుని సమాజంలో తిరగలేక సిగ్గుపడుతున్నారు. నారా లోకేష్ ఓఎస్డీ తమ సమర్థతతో గవర్నర్ చేతుల మీదుగా గౌరవప్రదంగా గోల్డ్ మెడల్స్ సాధిస్తే... ఈ జగన్మోహన్ రెడ్డి దగ్గర పీఏగా పనిచేసిన కేఎన్ఆర్ (కృష్ణమోహన్ రెడ్డి) కథేంటి? ఐదేళ్ల క్రితం రెండు గదుల ఇంట్లో ఉన్నోడు, వందలాది కోట్ల అవినీతికి పాల్పడి, భార్య పేరిట 20 కోట్లు దాచి చట్టానికి చిక్కాడు. పీఏనే వందల కోట్లు కొడితే, వెనక ఉండి నడిపించిన అసలోడు, 'ఘనాపాటి' జగన్ ఇంకెన్ని వేల కోట్లు దిగమింగాడో ప్రజలు అడుగుతున్నారు. నాడు చంద్రబాబు నాయుడు విజన్ వల్ల సత్యం రామలింగరాజులాంటి ఐటీ దిగ్గజాలు అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ పక్కన కూర్చునే స్థాయికి ఎదిగారు. రాష్ట్ర కీర్తిని ప్రపంచవ్యాప్తం చేశారు. అదే రామలింగరాజు ఎప్పుడైతే జగన్ కుటుంబంతో, వైఎస్సార్ సాన్నిహిత్యంతో అక్రమాలకు చేయి కలిపాడో.. చివరికి ఘోరంగా జైలుపాలయ్యాడు. చంద్రబాబుతో ఉంటే ప్రపంచ దేశాల గుర్తింపు వస్తుంది. అదే జగన్మోహన్ రెడ్డిలాంటి అవినీతిపరుడితో ఉంటే చివరకు జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుంది" అని హితవు పలికారు.



"జగన్మోహన్ రెడ్డి దగ్గర పీఏగా పనిచేసిన కేఎన్ఆర్ కథేంటి? మూడు రాష్ట్రాల్లో స్థలాలు, బెజవాడ, కడప, తిరుపతిలో ఇళ్లు, రెండు కిలోల కంటే ఎక్కువ బంగారం, బెజవాడలో కార్ల షోరూమ్, హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీ.. ఇవన్నీ సంపాదించాడు. ఆఖరికి భార్య బ్యాంక్ ఖాతాలో ఏకంగా 20 కోట్ల రూపాయలు దాచాడు. ఇది కేవలం మచ్చుకు మాత్రమే, ఇంకా ఇన్వెస్టిగేషన్ నడుస్తూనే ఉంది. జగన్ ఐదేళ్ల కాలంలో సీఎం పేషీలో అంతా తానై నడిపిన ఐఏఎస్ ఆఫీసర్ ధనుంజయ్ రెడ్డి జైలుపాలయ్యాడు. అదే చంద్రబాబు పేషీలో పనిచేసిన అధికారులు కేంద్ర ప్రభుత్వంలో ఉన్నత పదవుల్లో అందలం ఎక్కారు. నాడు చంద్రబాబు హయాంలో ఎంతో ఇమేజ్ ఉన్న ఐఏఎస్ ఆఫీసర్ శ్రీలక్ష్మి, జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఆయన స్నేహంలో పడి, అవినీతికి బానిసై జైలుపాలైంది. ఆఖరికి ఆవిడ క్యాబినెట్ సెక్రటరీ అవ్వాల్సిన ఆవిడ, ఈరోజు అచేతనంగా మారిపోయింది. అలాగే ఐఏఎస్ ఆఫీసర్ వి.బి. ఆచార్య కూడా జగన్ స్నేహం వల్ల జైలుపాలయ్యాడు. నాడు గుంటూరు, కర్నూలు జిల్లాల్లో ఎస్పీగా పనిచేసి, పేరు చెబితేనే అసాంఘిక శక్తులను గడగడలాడించిన సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ పి.ఎస్.ఆర్. ఆంజనేయులుకు చంద్రబాబు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. రాజకీయ నాయకులు కూడా ఆయన దెబ్బకు తోక ముడిచేవారు. అలాంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డితో చేతులు కలిపి, ఆయన అరాచకాల్లో, అవినీతిలో భాగస్వామి అయి ఎడిషనల్ డీజీ ర్యాంకులో ఉండి కూడా జైలుపాలయ్యాడు. మన రాష్ట్ర చరిత్రలో ఒక అడిషనల్ డీజీ జైలుకు వెళ్లడం ఇదే మొదటిసారి. ఈరోజు ఆయన సమాజంలో తలెత్తుకోలేక సిగ్గుపడుతున్నారు. ఐపీఎస్ అధికారులు పి.వి. సునీల్ కుమార్ (ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నాడు), కాంతి రాణా టాటా (ఐజీ ర్యాంక్ ఆఫీసర్, సస్పెండ్ అయ్యాడు), విశాల్ గున్నీ, ఎడిషనల్ డైరెక్టర్ జనరల్ ఎన్. సంజయ్.. వీళ్లందరికీ ఎందుకు ఈ గతి పట్టింది? కేవలం జగన్మోహన్ రెడ్డితో సాన్నిహిత్యం పెంచుకోవడం వల్లే. ఒక అవినీతిపరుడితో, నైతిక విలువలు లేని వ్యక్తితో, ఒక అరాచక శక్తితో చేతులు కలిపితే ఎలాంటి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులైనా నాశనమైపోతారని చెప్పడానికి వీరే నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు, ప్రజలు ఈ తేడాను గమనించాలి" అని వర్ల రామయ్య పిలుపునిచ్చారు.

"నీ స్నేహితుడెవరో చెప్పు.. నీ గుణమేంటో చెప్తా" అనే సామెత చందంగా.. జగన్మోహన్ రెడ్డితో కలిసి నడిచిన వాళ్లంతా అవినీతి ఊబిలో కూరుకుపోయి జైలుపాలవుతుంటే, చంద్రబాబు నాయుడు పక్కన ఉన్నవాళ్లు మెడల్స్ సాధిస్తున్నారని వర్ల రామయ్య ఎద్దేవా చేశారు. లోకేష్ బాబు ఓఎస్డీలు తమ సమర్థతతో మెడల్స్ అందుకుంటుంటే, జగన్మోహన్ రెడ్డి పీఏలు, అనుచరులు మాత్రం వేల కోట్ల ప్రజాధనాన్ని దిగమింగి జైలుపాలవుతున్నారని ఆయన మండిపడ్డారు. ఐదేళ్ల క్రితం కేవలం రెండు గదుల ఇంట్లో ఉన్న వ్యక్తి కేఎన్ఆర్, జగన్మోహన్ రెడ్డి దగ్గర చిన్న పీఏ ఉద్యోగంలో చేరి ఈరోజు వందల కోట్ల అవినీతికి పాల్పడ్డాడు. అతని భార్య బ్యాంక్ ఖాతాలోనే ఏకంగా 20 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఏ ఉద్యోగం చేశాడని, ఏ వ్యాపారం చేశాడని ఇన్ని కోట్లు వచ్చాయి? జగన్ పీఏలు అంటే ఇలాగే సంపాదిస్తారన్న మాట. లిక్కర్ స్కామ్‌లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కసిరెడ్డి లాంటి వాళ్లు కోట్లాది రూపాయలు కొట్టేశారు. కసిరెడ్డి బెయిల్ కూడా ఇప్పుడు క్యాన్సిల్ అవ్వబోతోంది. ఇంట్లో యజమానికి తెలియకుండా ఎవరైనా కోట్లు కోట్లు కొట్టేస్తారా? ఆయన పీఏనే రూ.200 కోట్లు, రూ.300 కోట్లు కొట్టేస్తే, వెనక ఉన్న అసలోడు ఇంకెంత కొట్టాలి? కసిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలు వందల కోట్లు కొట్టేస్తుంటే.. ఆనాటి సీఎం జగన్మోహన్ రెడ్డికి తెలియకుండానే ఇదంతా జరిగిందా? ఇదంతా సింపుల్ లాజిక్, ఎవరూ ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా పనిచేసిన వాసుదేవ రెడ్డి అనే వ్యక్తిని జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా డెప్యూటేషన్ మీద ఎందుకు తెచ్చుకున్నాడు? కేవలం ఈ రకంగా వేల కోట్లు కొట్టేయడానికే కదా! అతను ఇన్ని కోట్లు కొట్టేసి 56 రోజులు జైల్లో ఉన్నాడు. ఇంత మంది అనుచరులు అరెస్ట్ అవుతుంటే జగన్ ఎందుకు నోరెత్తడం లేదు? "ఛీఛీ.. నా పీఏ అయి ఉండి ఇంత అవినీతికి పాల్పడతావా, నా వెనుక ఉండి ఇంత తతంగం నడుపుతావా" అని ఎందుకు వాళ్లను నిలదీయడం లేదు? జగన్ కామ్‌గా ఉన్నాడంటేనే అర్థమైపోతోంది.. ఇదంతా ఆయనకు తెలిసే జరుగుతోందని! జగన్మోహన్ రెడ్డికి తెలియకుండా రాష్ట్రంలో రూపాయి అవినీతి కూడా జరగలేదు. ప్రతి కేసులోనూ, ప్రతి అవినీతిలోనూ అంతిమ లబ్ధిదారుడు జగన్మోహన్ రెడ్డి మాత్రమే! ఈ రెడ్డందరూ కొట్టేసిన దాంట్లో మేజర్ షేర్ ఎవరిది? వాళ్లకు 5 శాతమో, 10 శాతమో ఇచ్చి.. మిగతా 90 శాతం జగన్ తీసుకున్నారు కదా! జగన్ ఎప్పుడైనా తాను 'అవినీతి రహితుడిని' అని పాత పేపర్లలోనైనా చెప్పుకున్నాడా? తాను ఒక్క రూపాయి అవినీతి చేయలేదని ఎక్కడా చెప్పలేదే! ఇంత జరుగుతున్నా జగన్మోహన్ రెడ్డి ఎందుకు సమాధానం చెప్పకుండా బుకాయిస్తున్నారు? క్వశ్చన్ పేపర్లు లీక్ అయ్యాయని, మెగా డీఎస్సీ సరిగ్గా చేయలేదని.. ప్రజల దృష్టిని మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. పీఏలు, అధికారులు వందల కోట్లు కొట్టేసినప్పుడే అసలోడి భాగస్వామ్యం ఏంటో అర్థమైపోతుంది. రాష్ట్ర ప్రజలు ఇంకా ఎంత కాలం జగన్మోహన్ రెడ్డి అంటూ మోసపోతారు? ఈ అవినీతి వెనుక ఉన్న అదృశ్య శక్తి ఎవరో ఇప్పటికైనా ప్రజలు కళ్ళు తెరిచి గ్రహించాలని వర్ల రామయ్య విజ్ఞప్తి చేశారు.

"పాపం.. జగన్మోహన్ రెడ్డికి ఏం తెలియదు, అంతా కింద ఉన్నోళ్లే కొట్టేసారు" అని ఎవరైనా అనుకుంటే అంతకంటే అమాయకత్వం మరొకటి లేదు. ధనుంజయ్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, కసిరెడ్డి.. వీళ్లంతా జగన్ కనుసన్నల్లోనే వేల కోట్ల ప్రజాధనాన్ని దోచేశారు. ఈ వేల కోట్ల రూపాయల వెనుక ఉన్న అసలైన 'అదృశ్య శక్తి' ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ బాగా తెలుసు. దీనిపై జగన్ సమాధానం చెప్పి తీరాలి.

జగన్మోహన్ రెడ్డికి నైతిక విలువలు అనేవి మొదటి నుంచి లేవు. ఆయన తండ్రి వైఎస్సార్ బ్రతికున్నప్పటి నుంచే ఈయన క్యారెక్టర్ ఏంటో తెలిసిపోయింది. అందుకే అప్పట్లోనే కొడుకును బెంగళూరులోనే ఉండమన్నారు, హైదరాబాద్‌లో అడుగుపెట్టొద్దని ఆంక్షలు పెట్టారు. ఒక తండ్రి తన కొడుకు సరైనవాడైతే పక్కన ఉండాలని కోరుకుంటాడు కానీ, రావద్దని ఎందుకు చెప్తాడు? అప్పుడే జగన్ అసలు రంగు రాష్ట్ర ప్రజలకు తెలిసిపోయింది. అవినీతే ఏకైక లక్ష్యంగా ఆయన రాజకీయం నడుపుతున్నారు. నాయకుడిని బట్టే కింద ఉన్నవాళ్ల భవిష్యత్తు ఉంటుంది. జగన్మోహన్ రెడ్డి వెంట నడిచిన అధికారులంతా ఈరోజు అరెస్టులు, జైళ్ల పాలవుతుంటే.. అదే చంద్రబాబు నాయుడు పక్కన ఉన్నవాళ్లకు రివార్డులు, అవార్డులు, డిగ్రీలు, మెడల్స్ వస్తున్నాయి. ఈ ఇద్దరి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని రాష్ట్ర ప్రజలందరూ గమనించాలి. రాష్ట్ర ప్రజలారా.. ఇకనైనా కళ్ళు తెరవండి. పాలును పాలు, నీటికి నీరు వేరు చేసినట్లు.. హంసలాగా అవినీతిపరులను ఏరిపారేయాల్సిన బాధ్యత మీపై ఉంది. జగన్ లాంటి వ్యక్తి పన్నే మోసపు వలలో మళ్లీ పడకండి. ఐదేళ్లపాటు ఆయన పెట్టిన అరాచకాలను, 'భస్మాసుర హస్తాన్ని' కళ్లారా అనుభవించాం. మళ్లీ కొరివితో తల గోక్కోవడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలోచన చేయవద్దు. ఆ అవినీతి పాలన వైపు కనీసం దృష్టి కూడా మరల్చొద్దని వర్ల రామయ్య రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

చైతన్యరథం

# వెన్నుపోటుదారుడు జగనే!

- బీసీ సంక్షేమ మంత్రి సవిత ఆగ్రహం
- ఏపీకి భవిష్యత్తు కూటమితోనే...
- గర్వపడేలా సీఎం చంద్రబాబు రెండేళ్ల పాలన
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం
- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు
- గ్రామాల్లో సైతం భారీ ఎత్తున రోడ్ల నిర్మాణం
- వైసీపీ హయాంలో నిద్రపోయిన పీఆర్ శాఖ
- అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రావాలి
- జగన్, వైసీపీ నేతలకు మంత్రి సవిత సవాల్



పుట్టపర్తి/ శ్రీసత్యసాయి (చైతన్య రథం): ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రంలో విధ్వంస పాలనతో ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసి చరిత్రలో వెన్నుపోటు దారుడిగా నిలిచిపోయారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి మంత్రి సవిత విమర్శించారు. కూటమి ప్రభుత్వంతోనే ఏపీ ప్రజల భవిష్యత్తుకు భరోసా లభిస్తోందని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధిపైనా, గత పాలనలో జరిగిన విధ్వంసంపైనా చర్చకు సిద్ధమని వైసీపీ నాయకులకు మంత్రి సవిత సవాల్ విసిరారు. పుట్టపర్తిలో మంగళవారం నిర్వహించిన రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు సహా పలువురు ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, పరిటాల సునీత, పల్లె సింధూర రెడ్డి, ఎంపీ బీకే పార్థసారథితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టడానికి రేయింబవళ్లు కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రస్తుతం దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో అత్యధిక శాతం ఏపీకే తరలివస్తున్నాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలుచేస్తూనే, రాజధాని అమరావతిని, పోలవరం ప్రాజెక్టు పనులను కూడా పూర్తి చేస్తున్నారన్నారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం-2 పథకాలతో పాటు అధికారంలోకి రాగానే పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు తమ ప్రభుత్వం పెంచిందన్నారు. కూటమిలో ఉన్న పార్టీల కార్యకర్తలు గర్వపడేలా రెండేళ్ల పాలన సాగిందని మంత్రి సవిత తెలిపారు.

**జగన్ అతిపెద్ద వెన్నుపోటుదారుడు**

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ విధ్వంస పాలన చేశారని మంత్రి సవిత మండిపడ్డారు. అమ్మఒడి, పెన్షన్ల పెంపు పేరుతో ప్రజలను జగన్ వెన్నుపోటు పొడిచారన్నారు. 2019 ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి, వాటిని అమలు చేయడంలో జగన్ రెడ్డి విఫలమయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాల అమలుకు ప్రాధాన్యమిచ్చిందన్నారు. బీసీ సంక్షేమ శాఖ తరపున గతంలో కూడా అమలు చేయని ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ప్రభుత్వ విద్యా సంస్థలతో పాటు హాస్టళ్లు, గురుకులాల్లో ఇటీవల విడుదలైన టెన్త్, ఇంటర్‌లో అత్యుత్తమ ఫలితాలు వచ్చాయన్నారు. వైసీపీ, కూటమి ప్రభుత్వాల అభివృద్ధిపై చర్చకు రావాలని జగన్‌కు మంత్రి సవిత సవాల్ విసిరారు. ఏ శాఖపైనైనా, రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలోనైనా చేపట్టిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని ఆమె స్పష్టం చేశారు.

**ఆనాడు మీ పీఆర్ శాఖ నిద్రపోయిందా..?**

రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టడంలో మంత్రి నారా లోకేష్ కాలి గోటుకు కూడా జగన్‌గానీ, ఆయన పార్టీ నాయకులుగానీ సరిపోరని మంత్రి సవిత అన్నారు. 2014-19లో రాష్ట్రంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా నారా లోకేష్ గ్రామాల్లో విస్తృతంగా రహదారులు నిర్మించారన్నారు. ప్రస్తుతం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పీఆర్ మంత్రిగా పంచాయతీల్లో రోడ్లు నిర్మిస్తున్నారన్నారు. 2019-24 మధ్య ఒక్క రోడ్డు కూడా వేయలేదన్నారు. ఆనాడు ప్రభుత్వంలో పీఆర్ శాఖ నిద్రపోయిందా..? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అన్ని గ్రామాల్లోనూ, పంచాయతీల్లోనూ బీటీ, సిమెంట్ రోడ్లను విస్తృతంగా చేపట్టామన్నారు. కూటమి పాలనతోనే రాష్ట్రాభివృద్ధి అని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. కూటమిలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో జరిగే ఏ ఎన్నికల్లోనైనా కూటమి మద్దతుదారులే గెలవాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## మెరుగైన జీవన విధానంతోనే

# హెల్తీ.. వెల్తీ ఏపీ సాధ్యం

- బందరు మెడికల్ కాలేజీని రాష్ట్రంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దుదాం
- ఆస్పత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- మెడికల్ కాలేజీ ఆస్పత్రి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి కొల్లు




మచిలీపట్నం (చైతన్య రథం): మచిలీపట్నం మెడికల్ కాలేజీని రాష్ట్రంలోనే అత్యుత్తమ ఆస్పత్రిగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నం మెడికల్ కాలేజీ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. సభ్యులు బోయిన రాజు, లింగం విజయ్, భూపతి త్రిపుర, ఎండీ బాషాతో ప్రమాణం చేయించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ "మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. ఆ చరిత్రను కాపాడాల్సిన బాధ్యత ప్రతి సభ్యునిపైనా ఉంద"న్నారు. జిల్లా నలుమూలల నుండి నిత్యం వందలాది మంది సామాన్యులు వస్తున్నారు. బ్రిటీష్ కాలం నాటి బిల్డింగుల్లో ఎన్నో ఇబ్బందులుండేవి. బ్రాహ్మణయ్య ఎమ్మెల్యేగా ఉన్నపుడు కొంత అభివృద్ధి చేశారు. ఆ తర్వాత ఈ ఆస్పత్రిలో రూ.3.50 కోట్లతో కొత్త భవనాలు నిర్మించాం. రూ.13 కోట్ల వ్యయంతో 2014లో 100 పడకల ఆస్పత్రి నిర్మించాం. తల్లి పిల్లల ఆస్పత్రి నిర్మించుకున్నాం. డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. సుమారు 12 డయాలసిస్ మెషిన్లు అందుబాటులోకి తీసుకొచ్చాం. పార్లమెంటు సభ్యునిగా ఉన్న కొనకళ్ల నారాయణరావు అంబులెన్స్ అందించారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు, భెల్ సీఎస్ఆర్ నిధులతో వాటర్ ప్లాంట్, ఇతర సదుపాయాలు కల్పించాయి. కూటమి అధికారంలోకి వచ్చాక మరిన్ని సదుపాయాలు కల్పించా"మని వెల్లడించారు.

"రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. మన జీవన శైలి మార్చుకోవడం ద్వారా మాత్రమే హెల్తీ వెల్తీ రాష్ట్రం సాకారమవుతుంది. ఆరోగ్యాన్ని కాపాడుకున్నపుడు మాత్రమే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి సూచిస్తున్నారు. గతంలో విజయనగరం, మచిలీపట్నం జిల్లాల్లోనే ప్రభుత్వ మెడికల్ కాలేజీలు లేవు. ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి నిర్మాణం చేపట్టాం. బందరు మెడికల్ కాలేజీ 300 బెడ్స్‌తో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినపుడు 500 బెడ్స్‌కు పెంచాలని కోరాం. ఇప్పుడు 553 బెడ్స్ అందుబాటులో ఉండడం ఆనందంగా ఉంది. గతంలో అత్యవసర పరిస్థితుల్లో వచ్చినపుడు సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. విజయవాడ తరలించే సమయంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు" అని గుర్తు చేశారు. ఆస్పత్రిలో సిబ్బంది పనితీరు మరింత మెరుగు పడాలని సూచించారు.

"ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నాం. ఆస్పత్రి సిబ్బంది ప్రజల కోసం పని చేయాలి. ఆస్పత్రికి మంచి పేరు వస్తే అది అందరి కృషితోనే సాధ్యం. తీర ప్రాంతంలో ఎక్కువ మంది కిడ్నీ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో కిడ్నీ సమస్యలపై రీసెర్చ్ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలి. ప్రభుత్వ ఆస్పత్రి ద్వారా మెడికల్ క్యాంపులు నిర్వహించాలి. అవసరమైన సదుపాయాలన్నీ కల్పిస్తాం. మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలి. అశ్వినీ కుమార్, గోవిందరావు లాంటి ఎంతో మంది ప్రముఖ వైద్యులు మచిలీపట్నం ఆస్పత్రిలో పని చేశారు. వారిని మరిపించేలా ఆస్పత్రి సిబ్బంది పని చేయాలి. కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా చూడాలి" అని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నవీన్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ, కాగిత వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# గొడ్డలి పార్టీ అరాచకానికి అమర్‌నాథ్ గౌడ్ బలి



- వైసీపీ ఘాతుకానికి మూడేళ్లు పూర్తి
- మంగళగిరిలో కొవ్వొత్తుల ర్యాలీతో నివాళి

మంగళగిరి(చైతన్యరథం): బీసీ బాలుడు అమర్‌నాథ్‌గౌడ్ దారుణ హత్య జరిగి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళ గిరి పట్టణ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఎంఎస్ఎస్ భవన్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ బీసీ సెల్ నాయకులు మాట్లాడుతూ తన అక్కను వేధిస్తున్న వారిని ప్రశ్నించినందుకే అమర్‌నాథ్‌గౌడ్ అనే అమాయక బాలుడిని దారుణంగా హత్య చేయడం అత్యంత బాధాకరమన్నారు. నాటి వైసీపీ ప్రభుత్వం నిందితులను కాపాడేందుకు ప్రయత్నించడం మరింత దురదృష్టక రమని విమర్శించారు. బీసీ వర్గాలపై వివక్ష, దాడులు జరిగిన ప్పుడు వారికి అండగా నిలవాల్సిన పాలకులు రాజకీయ ప్రయోజ నాల కోసం వ్యవహరించడం ప్రజలు గమనించారన్నారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీలో మంగళగిరి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, బీసీ నాయకులు తాత కోటయ్య, చాగంటి పాటి పూర్ణ చందరరావు, జూపల్లి వెంకటేశ్వరరావు, ఇజ్జిగాని వీర శంకర్, పలగాని గంగాధర్, జొన్నాదుల బాలకృష్ణ, చింత మోహన్, కాటూరి పావని, మరీదు పుష్పాంజలి, శొంఠి రామ్మోహనరావు, శొంఠి కళ్యాణి, శొంఠి సత్యనారాయణ, పంది భార్గవతేజ, పంది మదన రావు, మాన్యం సుబ్బారావు, దోసపాటి నవీన్, పంది రామకృష్ణ, కేరం నాగేశ్వరరావు, పడమటి సుబ్బారావు, యార్లగడ్డ సాంబశివ రావు, మాన్యం హరికృష్ణ, మేకా గోపి, కోసూరి గోవిందరావు, యార్లగడ్డ శ్రీలక్ష్మి, ఉప్పాల శ్రీకాంత్, క్రాంతి, జెముడుగాని మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమంలో ఏపీ దేశానికే ఆదర్శం

- వైసీపీ హయాంలో బకాయిలు... కూటమి హయాంలో చెల్లింపులు
- ధాన్యం బకాయిలుగావున్న రూ.1,674 కోట్లు చెల్లింపు
- రైతు బాధిత కుటుంబాలకు రూ.7 లక్షల ఎక్స్‌గ్రేషియా
- మామిడి, ఉల్లి, పొగాకు, కోకో రైతులకు రూ.588 కోట్లు సాయం
- 22.5 లక్షల పంపుసెట్లకు 9 గంటల ఉచిత విద్యుత్
- గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా రాయలసీమ
- సూక్ష్మసేద్యంలో దేశంలోనే నంబర్-1 ఏపీ
- వైసీపీ అబద్ధాల ప్రచారంతో రైతులను తప్పుదోవ పట్టించొద్దు
- రైతు వ్యతిరేక ప్రచారాలకు ప్రజలే సమాధానం చెబుతారు
- రైతు కష్టానికి విలువ... కుటుంబానికి భద్రతే కూటమి పాలన
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టీకరణ



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, రైతు కుటుంబాల ఆర్థిక భద్రత విషయంలో కూటమి ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ఆత్మహత్యల విషయంలో వైసీపీ సానుకూల పత్రికలో పనిగట్టుకుని అబద్ధాలను ప్రచురిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. జూన్ 2024 నుండి ఇప్పటి వరకు 540 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్న ప్రచారం నిజం కాదని తెలిపారు. త్రిసభ్య కమిటీ విచారణ అనంతరం గత రెండేళ్ల కాలంలో 148 కేసులు మాత్రమే రైతు ఆత్మహత్యలుగా నిర్ధారణ అయినట్లు వెల్లడించారు. వ్యవసాయ కారణాల వల్ల బలవన్మరణానికి పాల్పడిన రైతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.7 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తోందని తెలిపారు. ఇప్పటికే 148 కేసుల్లో 112 మంది రైతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసేందుకు బిల్లులు సమర్పించామని, మిగిలిన కేసులను కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో మరణించిన 81 మంది రైతులకు పరిహారం నగదు ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.5.67 కోట్ల నగదును సంబంధిత రైతుల కుటుంబాలకు చెల్లించామని మంత్రి తెలిపారు.

రైతుల ఆర్థిక భద్రత కోసం కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి అర్హత రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం అందజేస్తున్నామని చెప్పారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా రూ.6,000 అందజేస్తోందని వివరించారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని 46.86 లక్షల రైతు కుటుంబాలకు మూడు విడతలుగా మొత్తం రూ.8,985.41 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.6,560.18 కోట్లు కాగా, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2,425.23 కోట్లు అని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ హయాంలో రైతులకు చెల్లించాల్సిన ధాన్యం సేకరణ బకాయిలు పెండింగ్‌లో ఉండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1,674.47 కోట్ల పాత బకాయిలను పూర్తిగా చెల్లించి రైతులకు అండగా నిలిచిందని మంత్రి వెల్లడించారు. రైతు శ్రమ దోపిడీకి గురికాకుండా, ఆయన శ్రమ సంపదగా మారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఏ ఒక్క రైతు కూడా నష్టపోకూడదన్న ఉద్దేశంతో ధరల స్థిరీకరణ నిధి ద్వారా విస్తృత సహాయం అందించామని తెలిపారు. గత బడ్జెట్‌లో రూ.300 కోట్లు కేటాయించినప్పటికీ, రైతుల ప్రయోజనాల కోసం దాదాపు రెట్టింపు స్థాయిలో రూ.588 కోట్లు ఖర్చు చేసి లక్ష మంది రైతులను ఆదుకున్నామని వివరించారు. తోతాపూరి మామిడి రైతులకు రూ.190 కోట్లు, కడప, కర్నూలు ఉల్లి రైతులకు కొనుగోలు చర్యల కోసం రూ.17.56 కోట్లు, ఉల్లి పంట నష్టపరిహారం కింద హెక్టారుకు రూ.25 వేల నుంచి రూ.50 వేలకు పెంచి రూ.128.33 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. అదే విధంగా పొగాకు రైతులకు రూ.240 కోట్లు, కోకో రైతులకు రూ.12 కోట్లు చెల్లించి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. 2026–27 ఆర్థిక సంవత్సరంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.500 కోట్లు ప్రతిపాదించామని, అవసరమైతే రైతుల కోసం అదనపు నిధులు కూడా ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు.

ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం ద్వారా రాష్ట్రంలోని 22.5 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు రోజుకు 9 గంటలపాటు నిరంతర పగటి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకంపై రూ.13,241.17 కోట్ల సబ్సిడీ వ్యయం జరిగినట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 68,988 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు చెప్పారు.

రాష్ట్ర ఉద్యానవన రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న మంత్రి, రాయలసీమను గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు లక్ష కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టును కేంద్ర సహకారం, ప్రైవేటు పెట్టుబడులతో అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. పండ్ల ఉత్పత్తిలో 15.6 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ దేశంలో మొదటి స్థానంలో ఉందని, ఆయిల్ పామ్, బొప్పాయి, నిమ్మ, కోకో, టమోటా, కొబ్బరి ఉత్పాదకతలో దేశంలో అగ్రస్థానంలో నిలిచిందని వెల్లడించారు. మిరప ఉత్పత్తిలో రాష్ట్రం రెండో స్థానంలో ఉందన్నారు. పామాయిల్ తోటల విస్తరణకు 2026–27లో రూ.204 కోట్లు ప్రతిపాదించామని, పశ్చిమ గోదావరి జిల్లాను కోకో హబ్‌గా అభివృద్ధి చేసి 'కోకో సిటీ' ఏర్పాటు ద్వారా చాక్లెట్ పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వ కాలానికి సంబంధించిన రూ.1,990.10 కోట్ల ప్రీమియం సబ్సిడీ బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పాపం జగన్ చేసిందే. మొదటి రెండేళ్లు ఇచ్చారు, అందులో రూ.1,990 కోట్లు బకాయి పెట్టారు, మిగతా మూడు ఏళ్లు ప్రీమియం కట్టలేదు. బకాయిని తిరిగి కట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

సూక్ష్మసేద్యం అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 5.5 లక్షల ఎకరాలను కొత్తగా సూక్ష్మసేద్య పరిధిలోకి తీసుకువచ్చామని మంత్రి పేర్కొన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, గిట్టుబాటు ధరలు, నష్టపరిహారం, విద్యుత్, సాగునీరు, మార్కెటింగ్ సదుపాయాలు వంటి అన్ని అంశాల్లో ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. అసత్య ప్రచారాలను నమ్మకుండా రైతులు వాస్తవాలను గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఖరీఫ్ సాగుకు అవసరమైన ఎరువుల కొరత లేదని, రైతులకు సకాలంలో ఎరువులు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని మంత్రి కింజరాపు తెలిపారు. జూన్ 8వ తేదీ నుండి జూన్ 16వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 95,506 మంది రైతులకు మొత్తం 4,77,501 ఎరువుల బస్తాలు విక్రయించినట్లు మంత్రి వెల్లడించారు. ఇందులో 3,56,916 యూరియా బస్తాలు, 1,20,585 డీఏపీ బస్తాలు రైతులకు అందించామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎరువులను అక్రమంగా అమ్ముకున్నారని, ఎరువులను రైతులకు అందచేసేందుకు ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చామని, రాష్ట్రవ్యాప్తంగా సక్రమంగా ఎరువుల కొనుగోలు జరుగుతున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

# వెలిగొండ నిర్వాసితులకు త్వరలోనే పరిహారం

- అదనపు బడ్జెట్‌లో రూ.905 కోట్లు కేటాయించిన సీఎం
- నల్లమలసాగర్ నింపడమే లక్ష్యంగా వెలిగొండ పనులు
- టన్నెల్స్‌లో లైనింగ్, టీబీఎం తొలగింపు ముమ్మరం
- క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల



దోర్నాల (చైతన్య రథం): సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఈనెలలో వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ పరిహారం అందిస్తామని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. నల్లమలసాగర్ రిజర్వాయర్‌లో నీళ్లు నింపడానికి, నిర్వాసితుల పునరావాసానికి అదనపు బడ్జెట్‌లో రూ.905 కోట్లు కేటాయించామని స్పష్టం చేశారు. మంగళవారం అధికారులతో కలిసి దోర్నాలలో వెలిగొండ ప్రాజెక్టు జంట సొరంగాల్లోకి వెళ్లి టన్నెల్ లైనింగ్, టన్నెల్ బోరింగ్ మెషిన్ తొలగింపు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వెలిగొండ ప్రాజెక్టులో హెడ్ రెగ్యులేటర్ల రిటైనింగ్ వాల్, వింగ్స్, రిటర్న్స్ పనులు పూర్తి చేశామని తెలిపిన మంత్రి నిమ్మల, కొల్లంవాగు నుండి 1 టీఎంసి నీరు టన్నెల్స్‌లోకి చేరేలా 1.80 లక్షల క్యూబిక్ మీటర్లకుగానూ ఇప్పటికే 58 వేల క్యూబిక్ మీటర్ల మక్ తొలగించామని, అదేవిధంగా టన్నెల్–1లో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మక్ తొలగించాలని ఇప్పటికి 40 వేల క్యూబిక్ మీటర్లు తొలగించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 20 నెలల్లో టన్నెల్–2లో 7 కి.మీ లైనింగ్‌కుగానూ 5.5 కి.మీ లైనింగ్ పనులు పూర్తి చేశామని, మిగిలిన 1.5 కి.మీ లైనింగ్ జూలై చివరి నాటికి పూర్తి చేసేలా పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

5 ఏళ్ళ వైసీపీ పాలనలో హైకోర్టు ఆదేశాలతో టన్నెల్–2లో చిక్కుకుపోయిన టన్నెల్ బోరింగ్ మెషిన్ వెలికితీత పనులు చేపట్టి, మొత్తం 7 కంపార్ట్‌మెంట్లలో ఇప్పటికి 3 కంపార్ట్‌మెంట్లు బయటకు తీసుకొచ్చామని, టన్నెల్ బోరింగ్ మెషిన్‌లో క్లిష్టమైన హెడ్‌ను అక్కడక్కడే టన్నెల్‌లోనే పూడ్చిపెట్టడానికి అవకాశాలు పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.

ఫీడర్ కెనాల్‌లో 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ పనులు జనవరిలో ప్రారంభించి నేటికి 5 నెలల్లో పూర్తి చేశామని తెలిపిన మంత్రి నిమ్మల, నత్తనడకన సాగుతున్న 21 కి.మీ లైనింగ్ పనులు వేగవంతం చేయాలని అధికారులను, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. మొంథా తుఫాన్ కారణంగా ఫీడర్ కెనాల్‌లో పడిన భారీ గండికి సిసి వాల్ నిర్మించి పూర్తి చేయబోతున్నామని అన్నారు.

తీగలేరు, ఈస్టర్న్ మెయిన్ కెనాల్స్‌తో పాటు పర్మనెంట్ డైవర్షన్ రోడ్డు పనులు సైతం జూన్ నెలాఖరు నాటికి పూర్తికానున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం సీజన్ మొదలయ్యే నాటికి నల్లమలసాగర్ రిజర్వాయర్ నింపేలా పనులు జరుగుతున్నాయని తెలిపారు.

వైసీపీ నాయకులు వెలిగొండకు బడ్జెట్‌లో నిధులు కేటాయించడం లేదని అంటూనే వెనుకబడిన ప్రకాశం జిల్లా ప్రజలకు తమ గొడ్డలి పార్టీ నాయకుడు చేసిన మోసాన్ని ఒప్పుకున్నారన్నారు. 5 ఏళ్లలో నిర్వాసితులకు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా వారిని ఇబ్బంది పెట్టారని, కూటమి ప్రభుత్వం అదనపు బడ్జెట్‌లో నిధులు కేటాయించి వారికి అండగా నిలబడ్డామని స్పష్టం చేశారు. జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడుతోపాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు, జలవనరుల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, వెలిగొండ ప్రాజెక్ట్ సీఈ రమేష్ బాబు, ఎస్‌ఈ అబూతాలెం మరియు ఇతర ఉన్నతాధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆక్వా రైతులను ఆదుకుంటున్నది ఎన్డీఏ ప్రభుత్వమే

**- రాజకీయ లబ్ధి కోసమే గొడ్డలి పార్టీ విమర్శలు**

**- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం**

అమరావతి (చైతన్య రథం): ఆక్వా రంగాన్ని అస్తవ్యస్తం చేసి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్న గొడ్డలి పార్టీకి వాస్తవాలు మాట్లాడే అర్హత లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. పార్వతీపురం మన్యం జిల్లాలో సమీక్షా సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రతి చిన్న విషయాన్ని రాజకీయ కోణంలో చూస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం గొడ్డలి పార్టీ అధ్యక్షుడికి వెన్నతో పెట్టిన విద్య అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఫీడ్ తయారీ సంస్థలు ఏకపక్షంగా ధరలు పెంచేందుకు ప్రయత్నించినప్పుడు, ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి ఆ ప్రక్రియను వెంటనే నిలిపివేసిందని మంత్రి స్పష్టం చేశారు. "రైతులపై భారం మోపే ఏ ప్రయత్నాన్ని ఈ ప్రభుత్వం ఉపేక్షించ దు. విజయవాడలో ఏపీడా ఆధ్వర్యంలో సుదీర్ఘ సమావేశం నిర్వహించి, ప్రపంచవ్యాప్త ముడి పదార్థాల ధరల పెరుగుదల వల్ల కలిగిన ఇబ్బందుల ను రైతులకు, యాజమాన్యాలకు వివరించాం. ధరల విషయంలో పారదర్శకత ఉండాలని, ఏ నిర్ణయం తీసుకున్నా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే జరగాలని తేల్చిచెప్పాం" అని ఆయన పేర్కొన్నారు.




**అబద్ధపు ప్రచారానికి చెక్**

గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ సబ్సిడీ పేరుతో జరిగిన మోసాలను మంత్రి ఎండగట్టారు. "అప్పుడు ఎన్నికల ముందు అందరికీ రూపాయిన్నరకు విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక జోన్, నాన్‌జోన్ అంటూ రైతుల మధ్య చిచ్చు పెట్టారు. కానీ, నేడు ఎన్డీఏ ప్రభుత్వం ఎలాంటి పరిమితులు లేకుండా ప్రతి రైతుకూ రూపాయిన్నరకే విద్యుత్ అందిస్తోంది. గత ప్రభుత్వం 57 నెలల్లో రూ.3,300 కోట్లు ఇస్తే, మేము ఒక్క సంవత్సరంలోనే రూ.1,170 కోట్ల సబ్సిడీని నేరుగా రైతుల ఖాతాల్లోకి చేరుస్తున్నాం. ఇది కదా రైతు పక్షపాత ప్రభుత్వం అంటే?" అని సవాల్ విసిరారు.

గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ల్యాబ్‌లన్నీ కేవలం బోర్డులకే పరిమితమని, రాష్ట్రంలో ఎక్కడా ఒక్క ల్యాబ్ కూడా పూర్తిస్థాయిలో పనిచేయడం లేదని అచ్చెన్నాయుడు ఆరోపించారు. "ఏ గ్రామానికి రమ్మన్నా వస్తా.. అక్కడ ఒక్క పని చేసే ల్యాబ్ చూపిస్తే నా పదవికి రాజీనామా చేస్తా. మీది అబద్ధాల పునాదుల ప్రభుత్వం, మాది వాస్తవాల ప్రభుత్వం" అని ఆయన నిప్పులు చెరిగారు. రొయ్యల ఫీడ్ ధరల నిర్ణయంలో రైతుల ప్రమేయం ఉండాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వివరించారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేసిందని, అందులో రైతులు, తయారీదారులు, ప్రభుత్వ అధికారులు ఉంటారని చెప్పారు. ఇకపై ధరల పెరుగుదలైనా, తగ్గుదలైనా చర్చల ద్వారానే జరుగుతుందని స్పష్టం చేశారు.

"రాజకీయాల కోసం రైతుల ఉసురు తీసుకోవద్దు. ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలను చూసి ఓర్వలేక విమర్శించడం మానుకోండి. నిజాలు మాట్లాడటం నేర్చుకోండి" అని గొడ్డలి పార్టీ అధ్యక్షుడు ఉద్దేశించి మంత్రి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

# వైసీపీ పైశాచికత్వానికి పరాకాష్ట అమర్నాథ్ గౌడ్ హత్య

- **ఐదేళ్ల పాలనంతా బడుగు బలహీన వర్గాలను వేధించడమే**
- **చేయాల్సిన అరాచకాలన్నీ చేసి ఇప్పుడు వైసీపీ నీతులు చెప్తోంది**
- **రాష్ట్రంలో అలజడులే అజెండాగా జగన్ అడుగులేస్తున్నాడు**
- **అమర్నాథ్ గౌడ్ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన మంత్రి కొల్లు**

మచిలీపట్నం (చైతన్య రథం): జగన్ రెడ్డి అరాచకత్వానికి, పైశాచిక పాలనకు అమర్నాథ్ గౌడ్ హత్య ప్రత్యక్ష సాక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. రేపల్లె నియోజకవర్గానికి చెందిన పదో తరగతి విద్యార్థి అమర్నాథ్ గౌడ్ వర్ధంతి సందర్భంగా మచిలీపట్నంలోని బస్టాండ్ సెంటర్ వద్దనున్న సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం వద్ద ఘన నివాళి అర్పించారు. భారీ ర్యాలీగా వచ్చి అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. "జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనంతా బడుగు బలహీనవర్గాలను అణచివేయడమే లక్ష్యంగా సాగింది. వైసీపీ దురాగతానికి అమర్నాథ్ హత్య నిలువెత్తు నిదర్శనం. అక్కను వేధిస్తున్నారని తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయడమే అమర్నాథ్ చేసిన పాపమా?" అని ప్రశ్నించారు. "తెల్లవారుఝామున ట్యూషన్‌కు వెళ్తున్న సమయంలో దారి కాచి నోట్లో పుస్తకాలు కుక్కి, కాళ్లు చేతులు కట్టేసి పెట్రోల్ పోసి తగులబెట్టేశారు. ఈ ఘటనలో అసలు నిందితుడు వెంకటేశ్వర రెడ్డి బెయిల్‌పై వచ్చి అందరినీ చంపేస్తానంటూ బెదిరింపులకు దిగాడంటే వైసీపీ నేతల్లో పైశాచికత్వం ఏ స్థాయిలో పేరుకుపోయిందో అర్థం చేసుకోవాలి. ఇదే సమయంలో మాస్కు అడిగినందుకు డా.సుధాకర్‌ను హత్య చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని ఒక ఎమ్మెల్సీ అతి కిరాతకంగా హత్య చేసి డోర్ డెలివరీ చేశారు. తోట చంద్రయ్య, నందం సుబ్బయ్య లాంటి ఎంతో మందిని చంపేశారు. వైసీపీ నేత పిల్లల కంటే ఎక్కువ మార్కులు వచ్చాయని హెప్సిబా అనే బాలికను వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారు. వైసీపీ నేతల వేధింపులు భరించలేక నంద్యాలలో ముస్లిం కుటుంబం మొత్తం రైలు పట్టాలపై ప్రాణాలు వదిలింది. సొంత బాబాయి హత్య సహా.. ఐదేళ్లు చేయాల్సిన దుర్మార్గాలన్నీ చేసిన వైసీపీ నేతలు ఇప్పుడు నీతులు చెబుతున్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి, ప్రజానీకానికి వెన్నుపోటు పొడిచారు. అందుకే ప్రజలంతా తిరగబడి జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి



వచ్చాక అమర్నాథ్ గౌడ్ లాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటోంది. మహిళలపై ఎక్కడైనా దాడులు జరిగితే 24 గంటల్లోనే చర్యలు తీసుకుంటున్నాం. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిస్తున్నాం" అన్నారు.

"జగన్ రెడ్డి పాలనలో పోలీసులు కూడా నోరెత్తి మాట్లాడే పరిస్థితి లేకుండా పోయింది. అధికారుల్ని, పోలీసుల్ని కులం పేరుతో, మతం పేరుతో వేధిస్తున్నారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలిస్తే.. ఏడాది తర్వాత వచ్చి ఏదో జరిగిపోయిందంటూ మాట్లాడుతున్నాడు. డీఎస్సీ జరగనీయకుండా 260 కేసులు వేసినా అన్నీ పరిష్కరించి ఉద్యోగాలు భర్తీ చేశాం. పేకాట ఆడినోళ్లకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలిచ్చామంటూ పేర్ని నాని నీతి లేకుండా మాట్లాడుతున్నాడు. బ్రిడ్జ్ గేమ్‌కు పేకాటకు తేడా తెలియని వాళ్లు రాజకీయాల్లో ఉండడం మన దౌర్భాగ్యం. నిన్నటి వరకు పేకాట అంటూ డ్రామాలాడిన వైసీపీ నేతలు.. ఇప్పుడు స్పోర్ట్స్ కోటాలో చంద్రబాబు నాయుడు సామాజిక వర్గానికి ఉద్యోగాలిచ్చేశారంటున్నాడు. గతంలో డీఎస్పీల పదోన్నతుల్లో చంద్రబాబు నాయుడు సామాజిక వర్గానికి ఎక్కువ లబ్ధి చేకూర్చారన్నారు. ఇప్పుడు మళ్లీ అదే స్థాయి కుట్రలు చేస్తున్నారు. కుట్రలు, కుతంత్రాలు తప్ప ప్రజా శ్రేయస్సు పట్టని జగన్ రెడ్డి లాంటి వారిని రాజకీయాల నుండి శాశ్వతంగా పారద్రోలే వరకు ప్రజలంతా ఏకమై పని చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, సీనియర్ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు, జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# ఆనం కృషి ఫలించింది!

**ఆత్మకూరు మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్**



నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక చొరవ, నిరంతర కృషి ఫలితంగా ఆత్మకూరు నియోజకవర్గంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆత్మకూరు నియోజకవర్గంలో బాలికల విద్యాభివృద్ధికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఎప్పటి నుంచో విశేష ప్రాధాన్యత ఇస్తున్నారు. గతంలో మంత్రిగా పనిచేసిన సమయంలోనే గ్రామీణ ప్రాంత బాలికలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో గురుకుల పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ విద్యాలయాల ఏర్పాటుకు కృషి చేసి వేలాది మంది విద్యార్థినులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించారు. మంత్రి ఆనం కృషి ఫలితంగానే ఆత్మకూరులో బీసీ బాలికల గురుకుల పాఠశాల ఏర్పాటు కాగా, తాజాగా అదే విద్యాసంస్థను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా మెట్ట ప్రాంతానికి చెందిన విద్యార్థినులకు ఇంటర్ విద్యను స్థానికంగానే అభ్యసించే అవకాశం లభించింది. ఈ జూనియర్ కళాశాలలో ఎం.పి.సి., బై.పి.సి. గ్రూపులను ప్రారంభించనున్న నేపథ్యంలో వైద్య, ఇంజినీరింగ్, సైన్స్ రంగాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే గ్రామీణ బాలికలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థినులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నాణ్యమైన విద్యను పొందే అవకాశం ఏర్పడింది. జూనియర్ కళాశాల మంజూరుకు కృషి చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నారు. అదే విధంగా నెల్లూరు జిల్లా గోలగమూడిలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలను కూడా జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఆరు బీసీ గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా, అందులో రెండు విద్యాసంస్థలు నెల్లూరు జిల్లాకు దక్కడం విశేషం. జిల్లా విద్యా అభివృద్ధికి ఇది మరో మైలురాయిగా నిలుస్తుందని విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# గుడివాడ అనుచిత వ్యాఖ్యలు మహిళలను కించపర్చడమే!

**మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ శైలజ ధ్వజం**



అమరావతి (చైతన్య రథం): రాజకీయ మర్యాద తెలియని వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ హోం మంత్రి అనితపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ పేర్కొన్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా.. మహిళలను అవమానించేలా మాట్లాడటం ఎంత మాత్రం సమర్థనీయం కాదన్నారు. ఒక మహిళా మంత్రిపై స్థాయి దిగజారి వ్యాఖ్యలు చేయడం.. ఆమెను మాత్రమే కాదు, మహిళలందరినీ అవమానించినట్టేనని గుడివాడ అమర్‌నాథ్‌పై ధ్వజమెత్తారు. "మహిళల రూపం, దుస్తులు, మేకప్ గురించి మాట్లాడటం రాజకీయ విమర్శ కాదు, మహిళల గౌరవాన్ని కించపరచడమే. ఒక మహిళను ఆమె రూపాన్ని బట్టి కాదు, ఆమె పనితీరు, సామర్థ్యాన్ని బట్టి అంచనా వేయాలి. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మరింత బాధాకరం. రాజకీయ విభేదాలుంటే విధానాలపై చర్చించాలి గానీ, వ్యక్తిగత దూషణలకు దిగడం దిగజారుడుతనమే. మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు సమాజానికి తప్పు సంకేతాలు పంపుతాయి. మహిళలకు రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్ గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత విచారకరం. ఇలాంటి వ్యాఖ్యలు మరింత మంది మహిళలు రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తిని దెబ్బతీసే ప్రమాదం ఉంది. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్న ఈ సమయంలో వారిని నిరుత్సాహపరిచే వ్యాఖ్యలు గుడివాడ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

"మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా రాజకీయంగా ఎవరూ ఎదగలేరు. నైతిక విలువలు, సంస్కారం లేనివారు ఎప్పటికీ నిజమైన నాయకులు కాలేరు. మహిళల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజా జీవితంలో ఉన్నవారికి ఆ బాధ్యత మరింత ఎక్కువ. ఇలాంటి వ్యాఖ్యలను మహిళా సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసే ఈ వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ తీవ్రంగా ఖండిస్తోంది. గుడివాడ అమర్‌నాథ్ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి" అని ఛైర్‌పర్సన్ శైలజ డిమాండ్ చేశారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో ఏపీ భేష్

- రెండేళ్లలో మహిళా రక్షణ, డ్రగ్స్ నియంత్రణలో గణనీయ పురోగతి
- ప్రజా భద్రత, సైబర్ రక్షణ, విపత్తు నిర్వహణలో విశిష్ట పురోగతి
- సాంకేతికత, పారదర్శకత, జవాబుదారీతనంతో సమగ్ర సంస్కరణలు
- హోం వ్యవహారాలు, విపత్తు నిర్వహణ మంత్రి అనిత వంగలపూడి



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గత రెండేళ్ల కాలంలో శాంతిభద్రతల పరిరక్షణ, మహిళల రక్షణ, డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాల అరికట్టడం, విపత్తుల నిర్వహణ, జైళ్ల సంస్కరణలు, పోలీసు సంక్షేమం వంటి అన్ని రంగాల్లో సమగ్ర సంస్కరణలను చేపట్టి విశేష ఫలితాలు సాధించిందని రాష్ట్ర హోం వ్యవహారాలు మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి అనిత వంగలపూడి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రయోజనాలకు పరిమితమైన వ్యవస్థలను ప్రజా సేవా దృక్పథంతో పునర్నిర్మిస్తూ, ప్రజలకు జవాబుదారీగా పనిచేసే పరిపాలనా వ్యవస్థను ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ అనేది కేవలం అధికార ప్రదర్శన కాదని, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునే బాధ్యతగా ప్రభుత్వం విశ్వసిస్తోందని ఆమె తెలిపారు.

ప్రజల భాగస్వామ్యం, పోలీసు-ప్రజల సమన్వయం, సాంకేతికత వినియోగం, పారదర్శక పరిపాలన, వేగవంతమైన స్పందన, చట్టాలను కఠినంగా అమలు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత సురక్షిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. నేరం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, నేరం జరగకుండా ముందుగానే నిరోధించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల భద్రత, మహిళల గౌరవం, యువత భవిష్యత్తు, సమాజ శాంతి కోసం రాజీపడకుండా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

**నేర నియంత్రణలో గణనీయ పురోగతి - 14.1 శాతం క్రైమ్ రేట్ తగ్గింపు...**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన నిఘా వ్యవస్థలు, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులు, అంతర్‌శాఖ సమన్వయాన్ని మెరుగుపర్చడం ద్వారా రాష్ట్రంలో మొత్తం నేరాల శాతం సుమారు 14.1 శాతం మేర తగ్గిందని మంత్రి తెలిపారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత విశ్లేషణ, డిజిటల్ నిఘా వ్యవస్థల ద్వారా ఇన్విజిబుల్ పోలీసింగ్‌ను అమలు చేస్తూ నేరాలను ముందుగానే గుర్తించి నిరోధించే దిశగా ప్రభుత్వం విజయవంతంగా ముందుకు అడుగులు వేసిందన్నారు. నేరస్థుల కదలికలను పర్యవేక్షించడం, ఆధారాలను వేగంగా సేకరించడం, విచారణలను వేగవంతం చేయడం ద్వారా శిక్షల శాతం పెరిగేలా చర్యలు చేపట్టబడుతున్నాయన్నారు.

**మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం...**

ఒక మహిళ అర్ధరాత్రి కూడా నిర్భయంగా వీధిలో నడవగలిగితేనే నిజమైన స్వాతంత్ర్యం సాధించినట్టే అనే భావనతో ప్రభుత్వం మహిళా భద్రతను అత్యంత ప్రాధాన్యతా అంశంగా తీసుకోవడం జరిగిందన్నారు. ఈ లక్ష్యంతో మహిళా రక్షణకు ప్రత్యేక విభాగాల ఏర్పాటు, ప్రతి జిల్లాలో ప్రత్యేక భద్రతా వ్యవస్థలు, సాంకేతిక ఆధారిత స్పందన యంత్రాంగం, శక్తి యాప్ ద్వారా అత్యవసర సహాయం మరియు మహిళలపై నేరాలకు ప్రత్యేక పర్యవేక్షణ అమలు చేయబడుతున్నదన్నారు. శక్తి యాప్ ద్వారా ఇప్పటివరకు 11.15 లక్షలకు పైగా అత్యవసర ఎస్‌వోఎస్ కాల్స్ అందాయని, వాటిపై తక్షణ చర్యలు కూడా తీసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు.

**ఆపరేషన్ ముస్కాన్ - వేలాది కుటుంబాల్లో మళ్లీ ఆనందం...**

తప్పిపోయిన చిన్నారులు, మహిళలు, వృద్ధులను గుర్తించి కుటుంబాలకు చేర్చేందుకు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ అత్యంతగా విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 8,396 మంది తప్పిపోయిన వ్యక్తులను గుర్తించి, వారి కుటుంబాలకు తిరిగి చేర్చడం జరిగిందన్నారు. ఈ విజయాలు పోలీసు శాఖ మానవీయ కోణాన్ని ప్రతిబింబిస్తున్నదని మంత్రి తెలిపారు.

**చిన్నారుల రక్షణలో రాజీలేని వైఖరి...**

పోక్సో కేసులను ప్రభుత్వం అత్యంత సున్నితమైన అంశంగా పరిగణిస్తూ చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు. ప్రత్యేక దర్యాప్తు బృందాలు, వేగవంతమైన ఫోరెన్సిక్ పరీక్షలు, ప్రత్యేక ప్రాసిక్యూషన్ వ్యవస్థ ఏర్పాటుతో పాటు బాధితులకు మానసిక, సామాజిక సహాయం అందించడం జరుగుచున్నదన్నారు. ఇప్పటివరకు 2,293 మంది చిన్నారులకు కౌన్సెలింగ్, పునరావాస సేవలు అందించబడ్డాయని తెలిపారు.

**డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో చారిత్రాత్మక చర్యలు...**

గతంలో రాష్ట్రాన్ని తీవ్రంగా కలవరపరిచిన గంజాయి, మాదకద్రవ్యాల సమస్యపై ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం వల్ల మంచి ఫలితాలు కనిపించాయని మంత్రి తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎస్‌టీఏ ద్వారా అంతర్రాష్ట్ర మాదకద్రవ్యాల నెట్‌వర్కులపై దాడులు, గంజాయి సాగు నిర్మూలన, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా రక్షించే అవగాహన చర్యలు చేపట్టబడ్డాయన్నారు. ఫలితంగా 56,674 గంజాయి కేసులు నమోదు, 2,366 మందిపై చట్టపరమైన చర్యలు చేపట్టడంతో పాటు రూ.4 కోట్లకు పైగా విలువైన ఆస్తుల స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. జీరో గంజాయి సాగు లక్ష్యంతో సమగ్ర చర్యలు అమలులో ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

**సైబర్ నేరాలపై సాంకేతిక యుద్ధం...**

డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేస్తోందన్నారు. సైబర్ వార్ రూమ్స్ ఏర్పాటు, బ్యాంకులు, టెలికాం సంస్థలతో సమన్వయం, 1930 సైబర్ హెల్ప్‌లైన్, ఆన్‌లైన్ మోసాలపై రియల్ టైమ్ స్పందన వంటి చర్యల ఫలితంగా సుమారు రూ.247 కోట్ల ప్రజల సొమ్మును మోసగాళ్ల బారిన పడకుండా రక్షించడం జరిగిందన్నారు. సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు కూడా విస్తృతంగా నిర్వహించబడుతున్నాయన్నారు.

**అత్యవసర సేవల్లో వేగవంతమైన స్పందన...**

ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం వారి వద్దకు చేరుకోవాలనే లక్ష్యంతో స్పందన వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించడం జరిగిందన్నారు. 2024లో సగటున 30 నిమిషాలుగా ఉన్న స్పందన సమయం ప్రస్తుతం 10 నిమిషాల లోపుకు తగ్గిందని తెలిపారు. అత్యవసర సేవలలో 97.47 శాతం సమర్థవంతమైన స్పందన రేటు నమోదు కావడం విశేషమన్నారు.

**ఫోరెన్సిక్ రంగంలో సమగ్ర పునర్నిర్మాణం...**

శాస్త్రీయ దర్యాప్తుకు వెన్నెముకైన ఫోరెన్సిక్ వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు. జనవరి నుండి మే వరకు 7,793 కేసులకు సంబంధించిన ఫోరెన్సిక్ విశ్లేషణలు పూర్తి చేయబడ్డాయన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫోరెన్సిక్ ప్రయోగశాలలను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు.

**రోడ్డు భద్రత - ప్రాణనష్టాల తగ్గింపే లక్ష్యం...**

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణ, ట్రాఫిక్ అమలు బలోపేతం తదితర చర్యలు చేపట్టడంతో ప్రమాదాల తీవ్రత తగ్గుముఖం పట్టిందని మంత్రి తెలిపారు.

**పోలీసు సంక్షేమంలో చారిత్రక నిర్ణయాలు...**

పోలీసు సిబ్బంది సంక్షేమం లేకుండా సమర్థవంతమైన శాంతిభద్రతలు సాధ్యం కాదనే భావనతో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందన్నారు. 6,000 మందికి పైగా పోలీసు నియామకాలు, 505 మంది గెజిటెడ్ అధికారులకు పదోన్నతులు, కానిస్టేబుల్ శిక్షణార్థుల స్టైపెండ్‌ను రూ.4,000 నుండి రూ.7,500కు పెంపు చేయడం జరిగిందన్నారు. ఇందుకోసం రూ.7.5 కోట్ల అదనపు నిధుల కేటాయింపు చేయడం జరిగిందన్నారు.

**జైళ్లను సంస్కరణ కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం...**

జైళ్లు కేవలం శిక్షా కేంద్రాలు మాత్రమే కాకుండా పునరావాస కేంద్రాలుగా మారాలనే లక్ష్యంతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి శిక్షణ, మానసిక ఆరోగ్య సేవలు, డీ-అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. ఖైదీలు సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి అవసరమైన మార్గదర్శకత్వం అందించబడుతోందన్నారు.

**విపత్తు నిర్వహణలో దేశానికే ఆదర్శం...**

గత రెండేళ్లలో విపత్తు నిర్వహణ వ్యవస్థను పూర్తిగా పునర్వ్యవస్థీకరించడం జరిగిందని మంత్రి తెలిపారు. 26 ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, 22 ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, డ్రోన్ ఆధారిత పర్యవేక్షణ, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, రియల్ టైమ్ మానిటరింగ్ ద్వారా ప్రాణనష్టం తగ్గించే దిశగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 872 మంది రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణలు నిర్వహించబడ్డాయన్నారు.


**అగ్నిమాపక సేవలు - స్పందన నుంచి నివారణ దిశగా...**

అగ్నిప్రమాదాల సమయంలో వేగవంతమైన స్పందనతో పాటు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అత్యాధునిక పరికరాలు, సాంకేతిక సదుపాయాలతో అగ్నిమాపక శాఖను బలోపేతం చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

**సమర్థవంతమైన ప్రాసిక్యూషన్ - నేరస్థులకు కఠిన శిక్షలు...**

నేరస్థులకు శిక్షలు ఖరారయ్యేలా ప్రాసిక్యూషన్ వ్యవస్థను బలోపేతం చేయడంతో 279 కీలక కేసుల్లో విజయవంతమైన తీర్పులు, 8 మందికి మరణదండన, 3 మందికి యావజ్జీవ కారాగార శిక్ష, 42 మందికి 20 సంవత్సరాలకు పైగా శిక్ష, 14 మందికి 14 సంవత్సరాల జైలు శిక్ష విధించబడ్డాయని మంత్రి తెలిపారు.

అదనపు డిజి మధుసూదన రెడ్డి, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార విశ్వజిత్, ఎస్‌పీఎఫ్ డిజి డా. త్రివిక్రమ వర్మ, హోం శాఖ స్పెషల్ సెక్రటరీ విజయకుమార్, ఈగల్ చీఫ్ ఐజి రవికృష్ణ, ఐజిలు శ్రీకాంత్, రాజకుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ఎండి ప్రకర్ జైన్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ వెంకట రమణ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



# రైతాంగ సంక్షేమమే మొదటి ప్రాధాన్యత

- రాష్ట్ర జీపీడీలో వ్యవసాయ, అనుబంధ రంగాల ప్రధాన పాత్ర
- రెండేళ్లలో 65 వేల కోట్లు ఖర్చు చేశాం
- సంక్షేమ పథకాల అమలులో ఏపీ దేశానికే ఆదర్శం
- రెండేళ్లలో రాష్ట్రాభివృద్ధిలో స్పష్టమైన మార్పు తెచ్చాం
- 1042 ఎకరాల భూములను 22ఏ జాబితా నుండి తొలగించాం
- పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టీకరణ
- విజయోత్సాహంగా 'రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం'
- హాజరైన గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి



ఏలూరు (చైతన్య రథం): రైతాంగ సంక్షేమమే కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యతని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక ఇండోర్ స్టేడియంలో మంగళవారం 'రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, డా. కామినేని శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ దేశానికి వెన్నెముకైన రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. విత్తనం నాటిన దగ్గర నుండి పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించే వరకు రైతుకు అన్ని విధాలా తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం చివరిలో 4.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, 6.30 లక్షల మంది రైతుల నుండి రూ.9,132 కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయ సీజన్లో కూటమి ప్రభుత్వం 7.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 10.27 లక్షల మంది రైతుల నుండి కొనుగోలు చేసి రూ.17,455 కోట్లను రైతులకు చెల్లించామన్నారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసి 6 నెలలకు పైగా బకాయిలు పెట్టిన ధాన్యం కొనుగోలు సొమ్ము రూ.1,674 కోట్లను, నెల రోజుల్లోనే రైతుల ఖాతాలకు జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలలోగా రైతుల ఖాతాలకు సొమ్మును జమ చేస్తున్నామని మంత్రి చెప్పారు. జిల్లాలో ప్రధానమైన పంట వరి అని, ఆదాయం పెరగాలంటే మార్పు రావాలన్నారు. ఆయిల్ పామ్, కొబ్బరిలో కోకో అంతర పంటగా రైతులు వేస్తున్నారని, వాటి ద్వారా అధిక ఆదాయం సాగిస్తున్నారన్నారు. డ్రిప్ ఇరిగేషన్, సోలార్ పంప్ సెట్లు సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. జిల్లా జీడీపీ వృద్ధి రేటులో వ్యవసాయ, అనుబంధ రంగాల ద్వారా 8.8 శాతం సాధించామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మన జిల్లా జీడీపీ వృద్ధి రేటులో 5వ స్థానంలో ఉందని, 2027 నాటికి మూడవ స్థానానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 12 లక్షల కోట్ల రూపాయలు అప్పులతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని, అయినప్పటికీ రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు ఎటువంటి కొరత లేకుండా చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో పెన్షన్లకు ఇప్పటివరకు రూ.65 వేల కోట్లను ఖర్చు చేశామని, రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జిల్లాలో 22ఏ కేసుల పరిష్కారంలో జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని, ఇంత వరకు 1,800 రైతులకు చెందిన 1,042 ఎకరాల భూములను వివాదాస్పద భూముల జాబితా నుండి తొలగించామన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యతను ఇస్తున్నామని, విశాఖలో నిర్వహించిన సీఐఐ సమ్మిట్‌లో 14 లక్షల కోట్ల పెట్టుబడులకు కృషి చేస్తామని, ఈ పరిశ్రమల ఏర్పాటుతో 10 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఉపముఖ్యమంత్రి కృషితో రాష్ట్రంలోని పంచాయతీరాజ్ శాఖ దేశంలో 24వ స్థానం నుండి మొదటి స్థానానికి చేరుకున్నదన్నారు. జిల్లాలో 240 కిలోమీటర్ల మేర కొత్తగా రోడ్లు నిర్మించామన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాను అన్నపూర్ణంగా అన్నదాతలు తీర్చిదిద్దారని, అన్నదాత అంటే అందరికీ భోజనం పెట్టేదాత అన్నారు. గత ప్రభుత్వం అన్నదాతకు రూ.16 వేలు బటన్ నొక్కి చేతులు దులుపుకున్నారని, కూటమి ప్రభుత్వంలో రూ.24 వేలు పెంచి రైతు అభివృద్ధి, సంక్షేమం కొరకు అహర్నిశలు కృషిచేస్తుందని అన్నారు. 2017 సంవత్సరంలో రూ.2,603 కోట్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు చింతలపూడి ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేశారని, గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టును గాలికి వదిలేసారని అన్నారు. ఆ ప్రాజెక్టు పూర్తయితే ఏలూరు, కృష్ణా జిల్లాకు త్రాగునీరు, సాగునీరు పుష్కలంగా ఉండేవని అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టు 70 శాతం పూర్తి చేస్తే, గత ప్రభుత్వం 10 శాతం కూడా పూర్తి చేయలేదని అన్నారు. వారి నిర్వహణ వల్ల రూ.400 కోట్లు విలువ చేసే డయాఫ్రమ్ వాల్ డామేజీ అయినా పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం రాగానే ప్రపంచ నిపుణులను రప్పించి మరలా రూ.400 కోట్లు వెచ్చించి డయాఫ్రమ్ వాల్‌ను నిర్మించామని అన్నారు. వచ్చే సంవత్సరం గోదావరి పుష్కరాలకు ముందుగానే పోలవరం పూర్తి చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం గత రెండేళ్ల కాలంలో ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలతో అనేక కీలక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, వృద్ధులు మరియు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తూ పలు పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, గృహనిర్మాణం, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పన వంటి రంగాల్లో ప్రభుత్వం సాధించిన పురోగతి ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక, జవాబుదారీ పాలనను అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల సహకారంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం ఐదు ఏళ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అయిన వ్యయం, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమ వ్యయాన్ని అంకెలతో సహా ప్రతి గ్రామ పంచాయతీలలో డిస్‌ప్లే చేయాలని జిల్లా కలెక్టర్‌కు సూచించామని అన్నారు.

ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాలలో ఒకే ప్రభుత్వాలు కంటిన్యూగా ఉంటే అభివృద్ధి, సంక్షేమం బ్రహ్మాండంగా జరుగుతాయని అన్నారు. కేంద్రంలో 12 ఏళ్లుగా ఒకే ప్రభుత్వం ఉండడం చేత ప్రపంచంలోనే మన భారతదేశం ఎన్నో ఘనవిజయాలు సాధించి మొదటి స్థానంలో ఉండేందుకు పోటీ పడుతుందని అన్నారు. 76 ఏళ్ల వయసులో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్‌లో పర్యటిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకురావడానికి మూడు నెలలకు ఒక్కసారి విదేశాలకు వెళ్తున్నారని అన్నారు. రెండేళ్లలో ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చాయని పేర్కొన్నారు. కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. పామాయిల్, కోకో, మామిడి, టొబాకో తదితర పంటలకు రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ఫలితాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రజలకు ప్రత్యక్షంగా అందుతున్నాయని, పారదర్శక పాలనతో ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసిందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనే ద్వంద్వ లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మిగిలిన అన్ని కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేస్తుందని వెల్లడించారు.

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకం కింద జిల్లాలో రూ.390 కోట్లు తల్లుల ఖాతాలకు జమ చేశామన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా 1.27 లక్షల మందికి ఆహారం అందించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా జిల్లాలో 1.90 లక్షల మంది రైతులకు రూ.225 కోట్లను అందించామని, 2.67 లక్షల మందికి పెన్షన్లుగా రూ.3,630 కోట్లను అందించామన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా జిల్లాలో 15 వేల బంగారు కుటుంబాలను గుర్తించి, 4,800 మార్గదర్శులను అనుసంధానం చేశామన్నారు. జిల్లాలో పేదలకు 12,500 గృహాలు నిర్మించామన్నారు. ఎన్నో దశాబ్దాలుగా విద్యుత్ సౌకర్యం లేని గిరిజన గ్రామాలలో సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం అందించామన్నారు.

ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయిందని అన్నారు. రెండు ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉందని, ఈ రోజు ఏలూరు జిల్లాలో విజయవంతంగా కార్యక్రమం జరిగిందని తెలిపారు. రెండేళ్ల పాలనలో ప్రజల మనోభావాలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని, అయినా కూడా ఇంకా చేయవలసిన కార్యక్రమాలు ఉన్నాయని దశలవారీగా అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తామని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో విసిగిపోయి ప్రజా ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని, రెండేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికీ తెలియ చెప్పాలని కోరారు.

కైకలూరు ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ దుర్మార్గపు పాలన నుండి ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు దేవుళ్లని అన్నారు. పోలవరం, రాజధాని అమరావతి నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల భూ సమస్యలు అధికమయ్యాయని, 22ఏ భూముల విషయంలో ఏలూరు జిల్లాలో రెండు సార్లు పీజీఆర్ఎస్ ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన సమావేశాలు నిర్వహించి ఎంతో మంది రైతులకు విముక్తి కలిగించామని అన్నారు. కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని, ఇందుకు 95 శాతం పనులు అయ్యాయని అన్నారు.

ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో విశేష మార్పులు తీసుకువచ్చాయని తెలిపారు. నిరుపేదలు, రైతులు, మహిళలు, యువత, వృద్ధులతో సహా అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని వివరించారు. ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి బలమని అదే నమ్మకంతో మరింత సమర్థవంతమైన పాలన అందిస్తున్నామని, ప్రజలంతా అండగా ఉండాలని అన్నారు.

కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ యం.జె. అభిషేక్ గౌడ, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ రీజియన్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, ఏపీ అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఏపీ ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు జుత్తిగ నాగరాజు, ఇంచార్జ్ రెవెన్యూ అధికారి ఎల్. దేవకీదేవి, ఆర్డీవో కె. లక్ష్మీప్రసన్న, ఏపీ ఎస్సీ మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యేలు ఘంటా మురళీరామకృష్ణ, అంబికా కృష్ణ, మాజీ శాసన మండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, ఏలూరు యూడీఏ చైర్మన్ పెద్దిబోయిన వాణి శివప్రసాదు, ఏఎంసీ చైర్మన్లు మామిళ్లపల్లి పార్థసారథి, గారపాటి రామసీత, ఏలూరు బీజేపీ అధ్యక్షులు సి.హెచ్. విక్రమ కిషోర్, ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షులు కొటికలపూడి గోవిందరాజులు, వివిధ ఏఎంసీ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రైతులు, మహిళలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వారానికి 5 రోజుల పని విధానం

## మరో ఏడాది పొడిగింపు

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం, వివిధ శాఖాధిపతుల కార్యాలయాలు, పలు కార్పొరేషన్లు, ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగుల 5 రోజుల పని దినాల విధానాన్ని మరో ఏడాది పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి (పొలిటికల్) జె. శ్యామలరావు జీవో ఎంఎస్ సంఖ్య: 71 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు ఈ నెల 27వ తేదీ నుండి అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. వారానికి 5 రోజుల పని దినం ఉదయం 10 గం. నుండి సా. 5.30 గం. వరకు ఉంటుందని తెలిపారు.

## మైనారిటీల అభివృద్ధికి రూ.40 కోట్ల అదనపు నిధులు

### స్వాగతించిన ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమం (పీఎంజేవీకే) అమలుకోసం మైనారిటీల సంక్షేమ శాఖకు రూ.40 కోట్ల అదనపు నిధులను విడుదల చేయడం హర్షణీయమని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తోందని, ఆయన తీసుకుంటున్న సామాజిక సాధికారత చర్యలు మైనారిటీ వర్గాల్లో కొత్త విశ్వాసాన్ని నింపుతున్నాయని తెలిపారు. మంత్రి నారా లోకేష్ మైనారిటీ యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మైనారిటీల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల సమర్థ అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ అదనపు నిధుల ద్వారా మైనారిటీ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన మరింత వేగవంతం అవుతుందని అబ్దుల్ అజీజ్ ఆశాభావం వ్యక్తం చేశారు. మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మరింత ఫలితాలను ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు.

# బాలల విద్య బలోపేతానికి ఐటీసీతో కృషి

- అంగన్‌వాడీల అభివృద్ధితో చిన్నారుల ఉజ్వల భవిష్యత్
- ప్రతి చిన్నారికీ నాణ్యమైన విద్యే లక్ష్యం
- అంగన్‌వాడీ కేంద్రాల్లో నూతన అభ్యాస వాతావరణం.. ఐటీసీ ప్రత్యేక కార్యక్రమం
- రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం (చైతన్య రథం): చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలే బలమైన వేదిక అని, బాలల విద్య బలోపేతానికి ప్రభుత్వం-ఐటీసీ సంస్థలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయని రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఐటీసీ మిషన్ సునెహ్రా కల్, ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్‌వాడీ కేంద్రాల బలోపేత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మంచి విద్యతోనే ఉన్నతమైన జీవితం సాధ్యమని, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకువచ్చి విద్యను మరింత బలోపేతం చేయడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యంగా 3 నుండి 6 సంవత్సరాల వయస్సు గల ప్రీ స్కూల్ చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక బాల్య సంరక్షణ, విద్య అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. చిన్నారులకు ఆనందదాయకమైన, బాలల కేంద్రిత అభ్యాస వాతావరణాన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కల్పించేందుకు ఐటీసీ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ప్రీ-స్కూల్ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని 105 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమం అమలు చేయడం ఆనందదాయకమన్నారు. ఐటీసీ వైస్ ప్రెసిడెంట్ (హెచ్‌ఆర్) వీరస్వామి మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐసీడీఎస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణలు అందించి వారి సామర్థ్యాలను పెంపొందించడం, ప్లే కిట్లు మరియు ప్రీ-స్కూల్ బోధనా-అభ్యాస సామగ్రిని అందించడం ద్వారా నాణ్యమైన విద్యను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. చిన్నారుల సమగ్రాభివృద్ధికి బాలల కేంద్రిత బోధనా విధానాలను బలోపేతం చేయడంతో పాటు, తల్లిదండ్రులు మరియు సమాజ భాగస్వామ్యాన్ని పెంచి పిల్లల అభ్యాస ప్రక్రియలో కుటుంబాల పాత్రను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ప్రతి చిన్నారి ఆత్మవిశ్వాసంతో ప్రాథమిక పాఠశాలలో అడుగుపెట్టేలా పాఠశాల సిద్ధతను మెరుగుపరచడమే లక్ష్యమన్నారు.

ఐటీసీ వైస్ ప్రెసిడెంట్ కేఎన్ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన అభ్యాస వాతావరణం ఏర్పడి, చిన్నారుల సమగ్ర అభివృద్ధి, తల్లిదండ్రుల భాగస్వామ్యం, సమాజ సహకారం మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. గణపతి సుబ్రమణియన్ ఐటీసీ లిమిటెడ్, మిషన్ సునెహ్రా కల్ ద్వారా విద్య, బాలల సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కృష్ణమూర్తి, ఫ్యాక్టరీస్ మేనేజర్ గణపతి సుబ్రహ్మణ్యం, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఐటీసీ ఎంఎస్‌కె దెబాస్మిత, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ పర్సనల్ మేనేజర్ వినయ్ బాబు, ప్రాజెక్ట్ మేనేజర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురికి ఐటీసీ కిట్లు పంపిణీ చేశారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి సుభాష్ పరిశీలించి నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.

## వైసీపీ మాజీ సర్పంచ్ కొడుకు

# దౌర్జన్యంపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు



- 30 గజాల స్థలం పేరిట భారీ మోసం.. చర్యలు తీసుకోవాలంటూ వినతి
- బరితెగించిన భూబకాసురులు.. నడిరోడ్డుపై మహిళను అవమానించిన వైనం
- పెద్ద కర్మ రోజే గొడవపడి పిల్లలతో వెళ్లిన కోడలు..
- మూడేళ్ల తర్వాత వీఆర్వో అండతో అక్రమ మ్యుటేషన్
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మంత్రి టీజీ, దేవినేని ఉమా

మంగళగిరి (చైతన్య రథం): అన్నమయ్య జిల్లా సదుం మండలం ఇందార్లవారిపల్లె గ్రామానికి చెందిన నాగరాజు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో సర్వే నెంబర్ 228లో గల 'గ్రామ కంఠం' భూమి ఉంది. ఈ స్థలంలో వైఎస్సార్‌సీపీ మాజీ ప్రెసిడెంట్ కె. కృష్ణారెడ్డి కుమారుడైన కె. గౌరి కుమార్ రెడ్డి అనే వ్యక్తి చట్టవిరుద్ధంగా తన సొంత పొలం కోసం బోరు బావిని వేసుకున్నాడు. గ్రామం నడిబొడ్డున, అందరికీ ఉపయోగపడాల్సిన ఉమ్మడి స్థలంలో ఇలా ప్రైవేట్ బోరు బావి ఎలా తవ్వుతారని ఊరి ప్రజలందరూ కలిసి ఆయనను నిలదీశారు. దీనికి సదరు వ్యక్తి ఏమాత్రం వెనక్కి తగ్గకుండా... "మీకు దిక్కున్న చోట చెప్పుకోండి, నన్నెవరూ ఏమీ చేయలేరు" అంటూ తనపై, గ్రామస్థులపై తీవ్రంగా దౌర్జన్యం చేస్తూ, బెదిరింపులకు దిగాడు. గత ప్రభుత్వ అండతో విర్రవీగుతూ, ఇప్పటికీ ఉమ్మడి ఆస్తులను కబ్జా చేయాలని చూస్తున్నాడు. ఈ అక్రమ బోరు బావి వ్యవహారంపై తహశీల్దార్ దృష్టికి కూడా తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ విషయంపై తక్షణమే జోక్యం చేసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని నేతలు పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి. భరత్, టీడీపీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దేవినేని ఉమా మహేశ్వరరావులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.

కృష్ణా జిల్లా మచిలీపట్నంకు చెందిన రమేష్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన స్థలాన్ని కొర్రపాటి శ్రీనివాసరావు అనే వ్యక్తికి అమ్మడానికి ఒప్పందం చేసుకున్నాను. అయితే, శ్రీనివాసరావుకు బ్యాంకు లోన్ రావడంలో సమస్య ఎదురైంది. ప్లాన్ అప్రూవల్ కోసం ఒక 30 గజాల స్థలాన్ని పంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయాలని, అప్రూవల్ తన పేరు మీదే వస్తుందని శ్రీనివాసరావు నమ్మించడంతో తాను డిసెంబర్ 2023లో 30 గజాల స్థలాన్ని పోతేపల్లి పంచాయతీకి రిజిస్ట్రేషన్ చేశాను. దాదాపు రెండు నెలల తర్వాత తనకు అసలు నిజం తెలిసింది. శ్రీనివాసరావు తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, పాత డాక్యుమెంట్ల నుండి తన సంతకాలను ఫోర్జరీ చేశాడు. లైసెన్స్‌డ్ స్ట్రక్చరల్ ఇంజనీర్, పంచాయతీ సెక్రటరీ సహకారంతో తన పేరు మీదే ప్లాన్ అప్రూవల్ బ్లూ ప్రింట్ మార్చేసి, దొంగతనంగా పర్మిషన్లు పొందాడు. ఈ అక్రమ అప్రూవల్ పత్రాలను చూపెట్టి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ పామర్రు బ్రాంచ్ నుండి శ్రీనివాసరావు తన పేరు మీద భారీ లోన్ చేయించుకున్నాడు. ఈ భారీ మోసంలో కొనుగోలుదారుడితో పాటు బ్యాంకు మేనేజర్, మధ్యవర్తి, ప్రభుత్వ అధికారులు చేతులు కలిపారు. తానే స్వయంగా అక్రమంగా ప్లాన్ అప్రూవల్ తెచ్చుకున్నానని, తనకు ఎలాంటి భయం లేదంటూ నిందితుడు శ్రీనివాసరావు తనకు వాట్సాప్‌లో మెసేజ్ పంపి బరితెగింపు ప్రదర్శించాడు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం భీముగానిపల్లి గ్రామానికి చెందిన మంగమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు తమ గ్రామంలో నాలుగు గుంటల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమి తమకు 22 జూలై 2008న కుటుంబ సభ్యుల ద్వారా రిజిస్ట్రేషన్ అయ్యింది. అప్పటి నుండి ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. అయితే, పుంగనూరు టౌన్ కొత్త ఇండ్ల ప్రాంతానికి చెందిన గి. విక్రమ్ రెడ్డి అనే వ్యక్తి గత కొంత కాలంగా ఆ భూమిపై కన్నేసి, దాన్ని అక్రమంగా స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 3వ తేదీ మధ్యాహ్నం సమయంలో విక్రమ్ రెడ్డి తన అనుచరులతో కలిసి తమ భూమిలోకి చొరబడి, అక్కడ కంచె వేయడానికి ప్రయత్నించాడు. దీనిని గమనించి "తమ భూమిలో కంచె ఎందుకు వేస్తున్నావు?" అని నిలదీశాను. దీంతో ఆగ్రహానికి గురైన విక్రమ్ రెడ్డి అతని అనుచరులు తమని నడిరోడ్డుపై అందరూ చూస్తుండగానే బూతులు తిడుతూ, దాడికి తెగబడ్డారు. కొట్టడానికి ప్రయత్నిస్తూ, జాకెట్ లాగి, కాళ్లతో తన్నుతూ తీవ్రంగా అవమానించారు. చుట్టుపక్కల వారు చూస్తున్నారనే భయం కూడా లేకుండా అమానుషంగా ప్రవర్తించారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

కృష్ణా జిల్లా కంకిపాడు మండలం మద్దూరు గ్రామానికి చెందిన వేమూరి శ్రీలత గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 2015లో గుంటూరు జిల్లా, వట్టిచెరుకూరు మండలం, కుర్నూతల గ్రామంలో ఒక ఎకరా వ్యవసాయ భూమిని (సర్వే నెంబర్: 215/ఎ2, 215/బి) కొనుగోలు చేశాం. అప్పట్లో ఎంటెక్ చదువుతున్న తమ ఏకైక కుమారుడు వేమూరి అయ్యప్ప పేరున ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయించాం. 2019లో అయ్యప్పకు గుంటూరు జిల్లా దుగ్గి మండలం ధర్మవరం గ్రామానికి చెందిన వున్నం కోటేశ్వరరావు, రమాదేవిల కుమార్తె అభిలాషతో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు (తేజాన్ - 2020), ఒక కుమార్తె (రోషిణి - 2023) జన్మించారు. అయితే, భార్యాభర్తల మధ్య తలెత్తిన తగాదాల కారణంగా మనస్తాపానికి గురైన తన కుమారుడు 2023 మార్చిలో ఆత్మహత్య చేసుకుని మరణించాడు. కుమారుడు చనిపోయిన 11వ రోజే (పెద్ద కర్మ నాడే) భార్య అభిలాష తమతో గొడవపడి, బలవంతంగా పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. కుమారుడు మరణించిన మూడేళ్ల తర్వాత, ఎవరికీ తెలియకుండా అయ్యప్ప పేరున ఉన్న ఆ ఎకరా భూమిని కుర్నూతల వి.ఆర్.వో జే. వెంకటేశ్వరరావు సహకారంతో కేవలం వున్నం అభిలాష పేరు మీదకు మాత్రమే మ్యుటేషన్ మార్పించారు. ఐదు నెలల క్రితమే గుట్టుచప్పుడు కాకుండా పొలం డాక్యుమెంట్ల నకళ్లు తెప్పించుకుని, అభిలాష పేరు మీద పాస్ పుస్తకాలు కూడా జారీ చేయించుకున్నారు. ఆ ఆస్తి పిల్లలకు చెందకుండా రహస్యంగా దాన్ని అమ్ముకోవడానికే అభిలాష ఈ అక్రమ మ్యుటేషన్ చేయించింది. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన వెంకట శ్రీనివాసరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. జి.కొండూరు గ్రామంలోని 118 నంబర్ గల ప్లాట్‌ను 'కోట శ్రీనివాసరావు' అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేశాను. అయితే, కొనుగోలు చేసిన సమయంలో సదరు వ్యక్తి ప్లాట్‌కు సంబంధించిన సరైన సరిహద్దులను చూపించకుండా కాలయాపన చేశాడు. ప్రస్తుతం ఆ లేఅవుట్ స్థలంలో కొందరు వ్యక్తులు నకిలీ పత్రాలతో అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ విషయమై స్థానిక రెవెన్యూ అధికారులు, తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా తమకు ఎలాంటి న్యాయం జరగడం లేదు. తన ప్లాట్‌ను చూపించాలని అధికారులను కోరగా... "అక్కడ ప్లాట్ ఏమీ లేదు" అని రెవెన్యూ సిబ్బంది నోటి మాటగా చెబుతున్నారు. ఒకవేళ ప్లాట్ లేకపోతే... అదే విషయాన్ని లిఖితపూర్వకంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటే, తహశీల్దార్ కార్యాలయం నుండి ఎలాంటి అధికారిక పత్రం ఇవ్వడం లేదు. అటు భూమిని అమ్మిన కోట శ్రీనివాసరావు మాత్రం "ప్లాట్ అక్కడే ఉంది" అని చెబుతున్నాడే తప్ప, హద్దులు చూపించడానికి ముందుకు రావడం లేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

ఏలూరు జిల్లా నూజివీడు మండలం ముక్కొల్లుపాడు గ్రామానికి చెందిన రాంప్రసాద్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన తండ్రి తోట లింగారావుకు తమ గ్రామ పరిధిలోని సర్వే నెం. 333/8, 239/12, 339/15లలో మొత్తం 0.89 సెంట్ల భూమిని ప్రభుత్వం డి-పట్టా కింద మంజూరు చేసింది. నాటి నుండి నేటి వరకు దాదాపు 30 సంవత్సరాలుగా ఆ భూమి తమ స్వాధీనంలోనే ఉంది. ఆ పొలంలో వ్యవసాయం చేసుకుంటూనే తమ కుటుంబం జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో తూర్పుదిగవల్లి గ్రామానికి చెందిన చిదట మారేశ్వరరావు అనే వ్యక్తి గత కొంత కాలంగా ఈ భూమిపై కన్నేసి, దాన్ని అక్రమంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ఏలాంటి హక్కులు లేకపోయినా... ఆ భూమి తనదేనంటూ తమను బెదిరిస్తూ అన్యాయంగా గొడవలకు దిగుతున్నాడు. తరతరాలుగా తాము సాగు చేసుకుంటున్న భూమిని రౌడీయిజంతో లాక్కోవాలని చూస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని, ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# యువత, మహిళ భవితే లక్ష్యంగా..!

- సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల రంగంలో ఏపీకి జాతీయస్థాయి గుర్తింపు
- సీఎం చంద్రబాబు విజన్‌తో ఎంఎస్‌ఎంఈ రంగంలో విప్లవాత్మక సంస్కరణలు
- ఎంఎస్‌ఎంఈ, సెర్ప్, ఎన్నారై ఎంపవర్‌మెంట్ అండ్ రిలేషన్స్ శాఖలలో అద్వితీయ పురోగతి
- రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి గత రెండేళ్లలో అనేక వినూత్న సంస్కరణలు, ప్రోత్సాహక విధానాలు, ఆర్థిక సహాయక కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వం, రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై ఉన్న స్పష్టమైన దృష్టి, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్న అచంచల సంకల్పంతో ఎంఎస్‌ఎంఈ రంగాన్ని రాష్ట్ర అభివృద్ధి కార్యాచరణలో కీలక కేంద్రబిందువుగా నిలిపి, పారిశ్రామికాభివృద్ధి మరియు ఉపాధి సృష్టికి ప్రధాన చోదక శక్తిగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచారం విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఎదురైన సవాళ్లను అవకాశాలుగా మలుచుకుంటూ, పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి, ఆదాయ వృద్ధి అనే నాలుగు అంశాలపై రాష్ట్ర ఆర్థికాభివృద్ధి వ్యూహాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర స్థూల ఆర్థికోత్పత్తి (జీఎస్‌డీపీ) పెరగాలంటే ప్రతి కుటుంబ ఆదాయం పెరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయం పెరిగితే వినియోగ సామర్థ్యం పెరుగుతుందని, దానివల్ల మండలాలు, జిల్లాలు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మొత్తం అభివృద్ధి చెందుతుందనే దృక్పథంతో పలు కార్యక్రమాలు రూపొందించి అమలు చేయబడుచున్నాయన్నారు.

**సమగ్రాభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్...**

ఎంఎస్‌ఎంఈల ద్వారా పారిశ్రామికాభివృద్ధి, సెర్ప్ ద్వారా మహిళా సాధికారత, ఏపీఎన్నార్టీఎస్ ద్వారా ప్రవాసాంధ్రుల సంక్షేమం అనే మూడు శక్తివంతమైన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి యజ్ఞాన్ని కొనసాగిస్తోందని మంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి ఆదాయం, ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి మహిళకు ఆర్థిక స్వావలంబన, ప్రతి ప్రవాసాంధ్రుడికి భరోసా అనే దార్శనిక లక్ష్యాన్ని సాకారం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత రెండేళ్లలో సాధించిన విజయాలు ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులు, పారిశ్రామికీకరణ, మహిళా సాధికారత, సామాజిక భద్రత, ప్రవాసాంధ్రుల సంక్షేమ రంగాల్లో దేశానికే ఆదర్శ రాష్ట్రంగా నిలిపాయని మంత్రి పేర్కొన్నారు.

**ఎంఎస్‌ఎంఈ రంగంలో విప్లవాత్మక సంస్కరణలు - ఉపాధి, పారిశ్రామికాభివృద్ధికి కొత్త ఊపు...**

ఉద్యోగాలు అడిగే రాష్ట్రం కాదు, ఉద్యోగాలు సృష్టించే రాష్ట్రం అనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక విజన్‌కు అనుగుణంగా ఎంఎస్‌ఎంఈ రంగాన్ని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదక శక్తిగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 55,000 సూక్ష్మ, 8,000 చిన్న, 1,000కు పైగా మధ్యతరహా పరిశ్రమలు కార్యకలాపాలు నిర్వహిస్తూ లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. ఎంఎస్‌ఎంఈ రంగంలో సేవా రంగం 49 శాతం, వాణిజ్య రంగం 28 శాతం, తయారీ రంగం 23 శాతం వాటా కలిగి ఉండగా, రాష్ట్రాన్ని దేశంలోనే ప్రముఖ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తయారీ రంగ విస్తరణ, సాంకేతిక ఆధునికీకరణ, పెట్టుబడుల ఆకర్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. టెక్స్టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ, క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్ & ఏరోస్పేస్, లాజిస్టిక్స్, ఫార్మా, మెడికల్ డివైసెస్ తదితర రంగాలకు ప్రత్యేక విధానాలు రూపొందించి పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు.

**ప్రతి నియోజకవర్గానికి ఎంఎస్‌ఎంఈ పార్కుల లక్ష్యం...**

పరిశ్రమలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్‌ఎంఈ పార్కుల అభివృద్ధి చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 792 పరిశ్రమలకు భూ కేటాయింపులు, 1,03,000కు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు.

**దేశంలోనే వినూత్న ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీ...**

ప్రైవేట్ భూస్వాములు తమ భూములను పారిశ్రామిక పార్కులుగా అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ ప్రభుత్వం దేశంలోనే వినూత్నమైన ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ విధానాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ విధానం ద్వారా రూ.1,900 కోట్లకు పైగా పెట్టుబడులు, 16,500కు పైగా ఉపాధి అవకాశాలు కల్పించే దశలో ఉన్నాయని వివరించారు.



**ఎంఎస్‌ఎంఈ రివైవల్ పాలసీ -సిక్ యూనిట్లకు పునర్జీవం...**

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పరిశ్రమలకు పునరుద్ధరణ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ఎంఎస్‌ఎంఈ రివైవల్ పాలసీని అమలు చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా యాజమాన్య మార్పిడి, పునర్వ్యవస్థీకరణ, పెట్టుబడుల సమీకరణ, సులభ నిష్క్రమణ విధానాలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు.

**ఎంఎస్‌ఎంఈలకు భారీ ఆర్థిక మద్దతు...**

ఎంఎస్‌ఎంఈల ఆర్థిక బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష ప్రాధాన్యతనిస్తూ గత రెండేళ్లలో రూ.1.90 లక్షల కోట్లకు పైగా బ్యాంకు రుణాలను మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. వీటిలో సీజీటీఎంఎస్ఈ పథకం ద్వారా రూ.22,448కోట్ల కొలేటరల్-ఫ్రీ రుణాలు, పీఎం ముద్రా పథకం కింద రూ.40,000 కోట్లకు పైగా రుణాలు, పీఎంఈజీపీ ద్వారా 3,300యూనిట్లకు, స్టాండ్ అప్ ఇండియా పథకం కింద 30,000 యూనిట్లకు ఆర్థిక సహాయం అందించ బడింద న్నారు. అదనంగా చిన్న, సూక్ష్మ పరిశ్రమలకు రుణాల లభ్యతను మరింత సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్ల కొలేటరల్-ఫ్రీ లోన్ గ్యారంటీ ఫండ్‌ను ఏర్పాటు చేసి, ఇప్పటికే రూ.10 కోట్లకు పైగా గ్యారంటీ మద్దతును అందించిందని, దీనివల్ల పారిశ్రామికవే త్తలకు మూలధన సమీకరణలో గణనీయమైన ఊరటనిచ్చిందని మంత్రి తెలిపారు.

**సీఎంఈపీ ద్వారా యువతకు అవకాశాలు...**

చీఫ్ మినిస్టర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అడ్వాన్స్‌మెంట్ ప్రోగ్రాం కింద రూ.300 కోట్లతో కార్యక్రమాన్ని అమలు చేస్తూ యువతలో వ్యవస్థాపకతను ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు.దీని ద్వారా వేలాది కొత్త వ్యాపారాలు, 17,600కు పైగా కొత్త ఉద్యోగాలు కల్పించబడనున్నాయని తెలిపారు.

**డిజిటల్ ఎంఎస్‌ఎంఈ - గ్లోబల్ ఎంఎస్‌ఎంఈ**

ఎంఎస్‌ఎంఈలను డిజిటల్ యుగానికి అనుగుణంగా ప్రపంచ స్థాయి పోటీతత్వంతో తీర్చిదిద్దేందుకు ఎన్ఎస్ఈ, జీఈఎంఏ, వొడాఫోన్, ఐడియా బిజినెస్, ఈఆర్ఎంఈఎక్స్, ఎంఆర్‌టీసీ, సీబి తదితర ప్రముఖ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మక భాగస్వామ్యాలు కుదుర్చుకుందని మంత్రి తెలిపారు. ఈ భాగస్వామ్యాల ద్వారా ఈఆర్పీ ఆధారిత వ్యాపార నిర్వహణ వ్యవస్థలు, ఈ-కామర్స్ వేదికలు, డిజిటల్ చెల్లింపులు, 'ట్రెడ్స్' ద్వారా ఇన్వాయిస్ ఫైనాన్సింగ్, ఆన్‌లైన్ వివాద పరిష్కార వ్యవస్థ, ఎగుమతుల ప్రోత్సాహం, మార్కెట్ అనుసంధానం వంటి సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి ఎంఎస్‌ఎంఈలకు సాంకేతిక, ఆర్థిక, మార్కెటింగ్ రంగాల్లో సమగ్ర మద్దతు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

**సెర్ప్ ద్వారా మహిళా సాధికారతకు స్వర్ణయుగం...**

గ్రామీణ మహిళలను సంక్షేమ లబ్ధిదారులుగా కాకుండా అభివృద్ధి భాగస్వాములుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతను మరింత బలోపేతం చేసే దిశగా గత రెండేళ్లలో మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.63,000 కోట్లకు పైగా బ్యాంక్ లింకేజ్ అందించబడిందని మంత్రి తెలిపారు. అదే విధంగా, మహిళల ఆర్థిక అవసరాలకు సులభంగా, తక్కువ వడ్డీతో రుణాలు అందించే శ్రీనిధి వ్యవస్థ ద్వారా రూ.9,300 కోట్లకు పైగా రుణాలు మంజూరు చేసి, స్వయం ఉపాధి, సూక్ష్మ వ్యాపారాలు మరియు జీవనోపాధి కార్యక్రమాల విస్తరణకు ప్రభుత్వం విశేషంగా తోడ్పాటు అందించిందని పేర్కొన్నారు.

**కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ రక్షణ...**

గతంలో ఇతర అవసరాలకు మళ్లించబడిన సుమారు రూ.2,000 కోట్ల కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ నిధులను తిరిగి భద్రపరిచి, మండల సమాఖ్యల ఖాతాల్లో జమ చేసి మహిళా సంఘాల ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నామని తెలిపారు.

**మహిళా పారిశ్రామికవేత్తల సృష్టి...**

మహిళలను ఉద్యోగాల కోసం ఎదురుచూసే స్థాయి నుంచి ఉద్యోగాలు సృష్టించే పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో గత ఏడాది 1 లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను సృష్టించే ప్రతిష్ఠాత్మక లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. శిక్షణ, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ మద్దతు మరియు సాంకేతిక మార్గదర్శకత్వం ద్వారా మహిళలను స్వయం ఉపాధి, సూక్ష్మ పరిశ్రమలు మరియు వ్యాపార రంగాల్లో విజయవంతమైన వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

**గ్రామీణ మహిళలకు జీవనోపాధి విస్తరణ...**

మురింగా, బాంబూ, న్యూట్రి ఎంటర్‌ప్రైజెస్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆరోగ్య సేవలు, వ్యవసాయ అనుబంధ రంగాలు తదితర విభాగాల్లో మహిళలకు నైపుణ్య శిక్షణ, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ మద్దతు మరియు వ్యాపార నిర్వహణ సామర్థ్యాలను పెంపొందించే కార్యక్రమాలను ప్రభుత్వం విస్తృతంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేస్తున్న నాణ్యమైన ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు చేరవేసేందుకు "స్వయం ఏపీ" పేరుతో ప్రత్యేక బ్రాండ్‌ను ప్రారంభించామని, తొలి దశలో 100కు పైగా ఉత్పత్తులను ఈ బ్రాండ్ కింద మార్కెట్లోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ మహిళల ఉత్పత్తులకు గ్లోబల్ గుర్తింపు కల్పించడం, వారి ఆదాయాన్ని పెంచడం, స్థానిక ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్లతో అనుసంధానం చేయడం 'స్వయం ఏపీ' ప్రధాన లక్ష్యమని మంత్రి వివరించారు.

**డిజిటల్ ఫైనాన్షియల్ లిటరసీ...**

మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతను మరింత బలోపేతం చేసే దిశగా రుణాల నిర్వహణ, పొదుపు వివరాలు, ఈఎంఐ చెల్లింపులు, ఆరోగ్య రికార్డులు, డిజిటల్ సేవలు తదితర అంశాలను ఒకే వేదికలో అందుబాటులోకి తీసుకువచ్చే ఆధునిక సమగ్ర డిజిటల్ వ్యవస్థలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని మంత్రి తెలిపారు. ఈ వ్యవస్థల ద్వారా మహిళల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపు, ఆర్థిక క్రమశిక్షణ, ఆరోగ్య అవగాహన మెరుగుపడటంతో పాటు, వారి వ్యక్తిగత మరియు ఆర్థిక పురోగతికి అవసరమైన సేవలు సమగ్రంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

**ఎస్‌హెచ్‌జి సమావేశాలకు సాంకేతికత...**

స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జియో-ఫెన్సింగ్ ఆధారిత హాజరు విధానం, డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అలాగే మహిళల్లో ఆర్థిక అవగాహన, పొదుపు సంస్కృతి, బాధ్యతాయుత రుణ వినియోగాన్ని పెంపొందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

**సామాజిక భద్రతలో దేశానికే ఆదర్శం...**

పేదల సంక్షేమం, సామాజిక భద్రత ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యతలలో ఒకటని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 62,34,445 మంది లబ్ధిదారులకు సామాజిక భద్రతా పెన్షన్లు అందజేస్తూ, ఇందుకోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.33,000 కోట్లకు పైగా వ్యయం చేస్తోందని తెలిపారు. అలాగే నిరుపేదలు, వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర బలహీన వర్గాలకు మరింత ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో సాధారణ పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.4,000కు, వికలాంగుల పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కు, కిడ్నీ వ్యాధిగ్రస్తుల పెన్షన్‌ను రూ.5,000 నుంచి రూ.10,000కు, పక్షవాతం మరియు ప్రమాద బాధితుల పెన్షన్‌ను రూ.5,000 నుంచి రూ.10,000కు పెంచినట్లు మంత్రి వెల్లడించారు. ఈ పెన్షన్ వ్యవస్థ ద్వారా లక్షలాది నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భద్రత, గౌరవప్రదమైన జీవనం, స్వావలంబన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

**ఏపీఎన్నార్టీఎస్ ద్వారా ప్రవాసాంధ్రులకు భరోసా...**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రుల సంక్షేమం, భద్రత మరియు సాధికారత కోసం ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ ద్వారా సమగ్ర సేవలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గత రెండేళ్లలో 1,376 ఫిర్యాదులను పరిష్కరించగా, డీజీపీ ఎన్నారై సెల్ ద్వారా అందిన మరో 398 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు. విదేశాల్లో వివిధ కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొన్న 104 మంది ప్రవాసాంధ్రులను రక్షించి స్వదేశానికి రప్పించడం జరిగిందన్నారు.

ప్రవాసాంధ్రుల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని 8,258 మంది ప్రవాసాంధ్రులకు తిరుమలతో పాటు ప్రముఖ దేవాలయాల్లో ప్రత్యేక దర్శన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అలాగే అమరావతిలో నిర్మాణంలో ఉన్న ఎన్నార్టీ ఐకాన్ టవర్స్ ప్రాజెక్టు వేగంగా పురోగమిస్తోందని, ఇందులో 74 కార్యాలయ స్థలాలు, 50 నివాస యూనిట్లు, ఆధునిక వాణిజ్య మరియు సేవా సదుపాయాలు అభివృద్ధి చేయబడుతున్నాయని వివరించారు.

విదేశాలకు ఉపాధి కోసం వెళ్లే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, వారికి ప్రత్యేక బీమా పథకాలు, వీసా మరియు వలస సంబంధిత సమస్యల పరిష్కారం, అత్యవసర సహాయక సేవలు, చట్టపరమైన మద్దతు అందిస్తున్నామని తెలిపారు. దీంతో పాటు ప్రవాసాంధ్రులు ఎక్కడ ఉన్నా ప్రభుత్వంతో అనుసంధానమై అవసరమైన సమయంలో తక్షణ సహాయం పొందేలా బలమైన సహాయక వ్యవస్థను ఏపీఎన్నార్టీఎస్ ద్వారా ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. సమావేశంలో సెర్ప్ సీఈవో వాకాటి కరుణ, సెర్ప్ ఎండీ దినేష్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ శుభమ్ బన్సాల్, ఏపీ ఎంఎస్‌ఎంఈ సీఈవో విశ్వ మనోహర్, ఏపీఎన్నార్టీఎస్ సీఈవో డాక్టర్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

# మైనార్టీల ప్రగతి రథం...

# కూటమి ప్రభుత్వ సంక్షేమ పథం







- **బడ్జెట్‌లో రూ.15,900 కోట్లు కేటాయింపు**
- **'తాలీం-ఎ-హునార్'తో ముస్లిం విద్యార్థులకు కార్పొరేట్ విద్యా వెలుగులు**
- **అల్లా సేవకులకు పెద్దపీట: ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనాలకు రూ.220 కోట్లు విడుదల**

మైనార్టీల ఆర్థిక, రాజకీయ, విద్యా చైతన్యానికి కూటమి ప్రభుత్వం అనేక విప్లవాత్మకమైన కార్యక్రమాలు చేపడుతోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తీవ్రంగా దగాపడిన ముస్లిం మైనార్టీలు నేడు చంద్రబాబునాయుడు పాలనలో సమాజంలో ఉన్నత గౌరవం పొందుతున్నారు. గత పాలనలో నిలిచిపోయిన అనేక పథకాలను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించి మైనార్టీలకు అండగా నిలిచింది. మైనార్టీల్లో విద్యా చైతన్యం తీసుకురావడానికి "తాలీం-ఎ-హునార్" అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో రూ.6కోట్ల వ్యయంతో ఈ పథకం ద్వారా సుమారు 250 మంది పేద ముస్లిం విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్య అందిస్తున్నారు. పదో తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు ఉచితంగా ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఐఐటీ, జేఈఈ, నీట్, ఎంసెట్ వంటి ఎంట్రన్స్‌లకు ఉచితంగా కోచింగ్ ఇస్తున్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి రూ.20 కోట్లు కేటాయించి తిరిగి ప్రారంభించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పేద ముస్లిం విద్యార్థులు కోసం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో మందికి బాసటగా నిలుస్తోంది.

### కూటమి ప్రభుత్వంలోనే మైనార్టీల అభ్యున్నతి

వెనుకబడిన వర్గాల సంక్షేమంతో పాటు వారి అభ్యున్నతికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. మత విశ్వాసాలకు పెద్దపీట వేస్తూనే ఆర్థిక చేయూత అందిస్తోంది. పవిత్ర హజ్ యాత్ర చేస్తున్న ప్రతి ముస్లింకు రూ.లక్ష ఆర్థిక సాయంతో పాటు సకల సౌకర్యాలూ కల్పిస్తోంది. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 2001 మందిని హజ్ యాత్రకు పంపించింది. గత ప్రభుత్వంలో నిరుపయోగమైన కడప హజ్ హౌస్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.10కోట్లు మంజూరు చేసింది. రాజధాని అమరావతిలో ఇస్లామిక్ కల్చర్ సెంటర్‌తో పాటు హజ్ హౌస్ నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ముస్లింల మాతృ భాష అయిన ఉర్దూ భాష అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు చేసింది. ఇలా ముస్లింల సంక్షేమంతో పాటు వారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది.

### అల్లా సేవకులకు రూ.220 కోట్లు విడుదల

అల్లా సేవకే అంకితమైన ఇమామ్, మౌజమ్‌లకు ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రభుత్వంలో క్రమం తప్పకుండా గౌరవ వేతనం ఇస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10వేల మందికి ఈ రెండు సంవత్సరాల్లో సుమారు రూ.220 కోట్లు విడుదల చేశారు. జీవో నెం.47తో వక్ఫ్ బోర్డు ఆస్తుల్ని గత వైసీపీ ప్రభుత్వం వివాదాల్లోకి నెట్టగా.. నేడు కూటమి ప్రభుత్వం 1,500 వక్ఫ్ బోర్డు ఆస్తుల్ని సర్వే చేసి ఆ మొత్తాన్ని ముస్లింల సంక్షేమానికి వినియోగిస్తోంది. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు ప్రభుత్వం తరపున జిల్లా, నియోజకవర్గ స్థాయి దాకా రూ.1.5 కోట్లు విడుదల చేసి ఇఫ్తార్ విందు ఇచ్చి మత సామరస్యాన్ని కాపాడుతోంది. ఈ రెండేళ్లలో మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.15,900 కోట్లు కేటాయించడం మైనార్టీల పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక ప్రేమ తెలియజేస్తోంది. నెల్లూరులో బారా షాహీద్ రొట్టెల పండుగను రాష్ట్ర పండుగా ప్రకటించి నిర్వహణకు రూ.10 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించారు. నూర్ బాషా/దూదేకుల కులస్తుల కోసం రూ.100 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ముస్లిం వర్గాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం మరింత సాయం చేస్తోంది.

### మైనార్టీలకు సంక్షేమ ఫలాలు

ఒక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సమాజంలో వెనుకబడిన వర్గాల్లో చిట్టచివరి వారికీ సంక్షేమ ఫలాలు అందితేనే సాధ్యపడుతుంది. అందుకే సమాజంలో వెనుకబడిన మైనార్టీలకు సంక్షేమ ఫలాలు అందజేయడంలో ఈ ప్రభుత్వం ఏమాత్రం రాజీపడటం లేదు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల రూపంలో 4.38 లక్షల మంది మైనార్టీలకు ఏటా రూ.3,511 కోట్లు ఖర్చు చేస్తోంది. సుమారు లక్ష మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' కింద రూ.128 కోట్లు విడుదల చేశారు. ఒక కుటుంబంలో ఐదారుగురు పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' అందజేస్తున్నారు. 19,215 మంది విద్యార్థులకు పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల రూపంలో రూ.264 కోట్లు విడుదల చేశారు. దీపం-2 పథకం కింద 6.20 లక్షల మంది మైనార్టీ కుటుంబాలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల రూపేణా రూ.158 కోట్లు ఖర్చు చేస్తున్నారు.

### జగన్ రెడ్డి పాలనలో మైనార్టీలకు అవమానాలెన్నో...

అవకాశం దొరికిన ప్రతిసారీ నా మైనార్టీ సోదరులు అని చెప్పుకుని వారితో ఓట్లు వేయించుకున్న జగన్ రెడ్డి.. అధికారం లోకి రాగానే వారి సంక్షేమాన్ని అటకెక్కించాడు. అల్లా సేవకులుగా భావించే ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం నిలిపివేసి మసీదుల నిర్వహణను గాలికొదిలేశాడు. విజయవాడ లో ఏపీ స్టేట్ హజ్ భవన్, కడప హజ్ హౌస్ నిర్మాణాలకు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మార్చాడు. రాష్ట్రంలో 60వేల ఎకరాల్లో ఉన్న వక్ఫ్ భూముల్లో 32వేల ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. హజ్ యాత్రకు ఆర్థిక సాయం చేస్తానని మోసం చేశాడు. మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించాడు. రంజాన్ తోఫా, దుకాన్ మకాన్, విదేశీ విద్యాధరణ, దుల్హన్ వంటి 10 పథకాలను రద్దు చేశాడు. ఐదేళ్లలో 50 మందికి పైగా ముస్లింలపై దాడులు జరగ్గా 11 మందిని హత్య చేశారు. అనేక మందిపై అక్రమ కేసులు పెట్టి వేధించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ముస్లింలకు ఆత్మరక్షణ కరువైంది.

**ఎన్.నీలంనాయుడు**
**అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

# బీసీ బాలికల విద్యకు భరోసా



- **బీసీ సంక్షేమ మంత్రి సవిత**
- **6 ఎంజేపీ స్కూళ్లను కళాశాలలుగా అప్‌గ్రేడ్**
- **జీవో జారీ చేసిన కూటమి ప్రభుత్వం**
- **ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం**
- **ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీ తరగతుల్లో అడ్మిషన్లు**
- **ఒక్కో గ్రూపులో 40 మంది విద్యార్థినులకు అవకాశం**
- **ఎంజేపీ బాలికల స్కూళ్లను కళాశాలలుగా అప్‌గ్రేడ్‌పై మంత్రి సవిత హర్షం**
- **సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు**

అమరావతి (చైతన్య రథం): బీసీ బాలికల విద్యను ప్రోత్సహిస్తూ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆరు మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల బాలికల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. విజయనగరం జిల్లాలోని కొత్తవలస (బాలికల), ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలోని గోలగముడి, అన్నమయ్య జిల్లాలోని కలికిరి (బాలికల), వైఎస్సార్ కడప జిల్లాలోని ఓనిపెంట (బాలికల), ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు (బాలికల), శ్రీ సత్యసాయి జిల్లాలోని నాసనకోట (బాలికల) ఎంజేపీ గురుకులాల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రారంభమైన నూతన విద్యా సంవత్సరం నుంచి ఈ ఆరు గురుకుల కళాశాలల్లో మొదటి ఇంటర్ ఎంపీసీ, బైపీసీ గ్రూపులు ప్రారంభం కానున్నాయన్నారు. ఒక్కో గ్రూపులో 40 మంది విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించనున్నట్లు తెలిపారు. ఒక్కో గురుకుల కళాశాలలో ఎనిమిది అధ్యాపకులను పార్ట్ టైమ్ పద్ధతిలో నియమించనున్నామన్నారు. వారితో ఒక కుక్‌ను, ల్యాబ్ అసిస్టెంట్‌ను అవుట్‌సోర్సింగ్ విధానంలో నియమించనున్నట్లు తెలిపారు. ఆయా గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు కళాశాల ప్రిన్సిపాళ్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

### సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

బీసీ బాలికల విద్యకు ప్రోత్సహిస్తూ ఆరు గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. ఎంజేపీ గురుకులాల విద్య కోసం విద్యార్థులకు, వారి తల్లిదండ్రుల నుంచి విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. నాణ్యమైన విద్య, భోజనం, వసతి సౌకర్యాలు లభిస్తుండడంతో, రాష్ట్రవ్యాప్తంగా ఎంజేపీ గురుకులాల్లో విద్యనభ్యసించడానికి విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారన్నారు. ప్రజల నుంచి వస్తున్న డిమాండ్‌తో పాటు బాలికల విద్యకు వెన్నుదన్నుగా నిలుస్తూ ఆరు ఎంజేపీ స్కూళ్లను అప్‌గ్రేడ్ చేసినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. త్వరలో రూ.500 కోట్లతో పది ఎంజేపీ గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించబోతున్నట్లు తెలిపారు.

## పచ్చని పంటలపై అబద్ధాల ‘ఆత్మఘోష’

# అన్నదాతకు ‘చంద్రన్న’ సుఖీభవ

### అప్పుల ఊబి నుంచి ‘సాగు’ ప్రగతి వైపు... కూటమి ప్రభుత్వ పాలనలో రైతుల జైత్రయాత్ర

రాష్ట్రంలోని రైతులు కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న సాగు భరోసా, ఆర్థిక తోడ్పాటుతో హర్షం వ్యక్తం చేస్తుంటే... అది ఓర్వలేని కొన్ని పత్రికలు పచ్చని పంటలపై విషం చిమ్మడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. ‘సాక్షి’ పత్రికలో వచ్చిన ‘అన్నదాత... ఆత్మఘోష’ అనే కథనం పూర్తిగా రాజకీయ దుర్బుద్ధితో, పచ్చి అబద్ధాలతో అల్లిన ఒక కల్పిత గాథ. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తూ వ్యవసాయాన్ని పండుగలా మారుస్తున్న కూటమి ప్రభుత్వంపై బురద చల్లడమే ధ్యేయంగా ఈ అభూత కల్పనలను సృష్టించారు.






**‘అన్నదాత సుఖీభవ’తో రికార్డు స్థాయి లబ్ధి**

మాటలు చెప్పడం జగన్ రెడ్డి ప్రభుత్వానికి అలవాటైతే... ఇచ్చిన హామీని సమయానికి చేతల్లో చూపించడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ప్రత్యేకత. ‘సూపర్ సిక్స్’ హామీల్లో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్’ పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికీ ఏడాదికి ఏకంగా రూ.20వేలు (రాష్ట్ర వాటా రూ.14వేలు,(కేంద్ర వాటా రూ.6వేలు) అందిస్తూ కూటమి ప్రభుత్వం అన్నదాతకు వెన్నుదన్నుగా నిలిచింది. జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన 1,16,021 అటవీ భూమి (ఆర్ఓఎఫ్ ఆర్) సాగుదారులైన గిరిజన రైతు కుటుంబాలను కూడా ఇందులో భాగస్వాములను చేసి కూటమి ప్రభుత్వం నిజమైన సామాజిక న్యాయాన్ని చాటిచెప్పింది.

ఖరీఫ్, రబీ, వేసవి సీజన్లలో మూడు విడతల్లో (రూ.7,000 ంరూ.7,000ంరూ.6,000) నేరుగా రైతుల ఖాతాల్లోనే నిధులు జమవుతున్నాయి. ఈ క్రమంలోనే 2025-26 ఆర్థిక సంవత్సరంలో 46.85 లక్షల మంది రైతు కుటుంబాల ఖాతాల్లోకి మూడు విడతలుగా కలిపి మొత్తం రూ.8,985.41 కోట్లను కూటమి ప్రభుత్వం విజయవంతంగా విడుదల చేసింది. జగన్ రెడ్డి ప్రభుత్వం తన ఐదేళ్ల హయాంలో ‘రైతు భరోసా’ కింద ఏడాది సగటున కేవలం రూ.6,728 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే... కూటమి ప్రభుత్వం కేవలం ఒక్క ఏడాదిలోనే రికార్డు స్థాయిలో రూ.8,985.41 కోట్లు అందించి తామే “నిజమైన రైతు పక్షపాతి” అని నిరూపించుకుంది.

**గిట్టుబాటు ధరలతో భరోసా...**

జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో దళారీల దోపిడీతో పంటలకు గిట్టుబాటు ధర లేక అన్నదాతలు రోడ్డునపడితే... ప్రస్తుత కూటమి ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి (PSF) ద్వారా రైతులకు నిజమైన రక్షణ కల్పించింది. ‘రైతు పండించాలి-ప్రభుత్వం అండగా ఉండాలి’ అనే లక్ష్యంతో 2025-26లోనే కేటాయించిన రూ.428.33 కోట్లలో ఏకంగా రూ.342.05 కోట్లను మార్కెట్ జోక్య చర్యల కోసం విడుదల చేసి 5.03 లక్షల మెట్రిక్ టన్నుల పంటను సేకరించి 94,338 మంది రైతులకు ప్రత్యక్ష లబ్ధి చేకూర్చింది. జగన్ రెడ్డి పాలనలోని నిర్లక్ష్యానికి భిన్నంగా... ఈ ప్రభుత్వం మామిడి రైతులకు రూ.190 కోట్లు, కోకో రైతులకు రూ.12.16 కోట్లు, మిర్చి ధరలు పడిపోయినప్పుడు రూ.11,781.25 కనీస మద్దతు ధరతో కాపాడింది. అంతేకాదు ఉల్లి రైతులకు కొనుగోళ్లతో పాటు హెక్టారుకు రూ.50వేలు చొప్పున రూ.128.33 కోట్ల పరిహారం అందించింది. ధరలు పతనమైనప్పుడల్లా టమాటా రైతులను ఆదుకుంటూనే పత్తి రైతులకు మద్దతుగా CCI ద్వారా 2025-26లో ఏకంగా రూ.1,556.93 కోట్ల విలువైన పత్తిని సేకరించి గిట్టుబాటు ధర కల్పించింది. అంతేకాక CM App, e-NAM, ‘డిజి రైతు బజార్’ వంటి ఆధునిక సంస్కరణలను తెస్తూ రాబోయే 2026-27 సంవత్సరానికి ఏకంగా రూ.500 కోట్ల ధరల స్థిరీకరణ నిధిని కేటాయించి రైతు పక్షపాత ప్రభుత్వంగా నిలిచింది.

**ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డులు**

జగన్ రెడ్డి పాలనలో ధాన్యం కొనుగోళ్లలో విచ్చలవిడి అవినీతి జరిగి తడిసిన ధాన్యం పేరుతో రైతులను మోసగించడమే కాకుండా ఏకంగా 84,724 మంది రైతులకు రూ.1,674.47 కోట్ల బకాయిలు పెట్టి ఆరు నెలల పాటు తిప్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోపే ఆ బకాయిలన్నీ తీర్చి టెక్నాలజీ & పారదర్శకతతో సరికొత్త రికార్డులు సృష్టించింది. జగన్ రెడ్డి హయాంలో రబీ ధాన్యం సేకరణ కేవలం 12.64 లక్షల టన్నులకే పరిమితమైతే కూటమి సర్కారు రబీలో రికార్డు స్థాయిలో 19.84 లక్షల టన్నులు సేకరించింది. 2024-25లో మొత్తం 55.79 లక్షల టన్నుల ధాన్యాన్ని రూ.12,857.59 కోట్లతో సేకరించడమే కాకుండా 2025-26 ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి రూ.11,300 కోట్లను కేవలం 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసింది. అందు లోనూ రూ.7,300 కోట్లను కేవలం 8 గంటల్లోనే జమ చేసి దేశంలోనే సరికొత్త చరిత్ర లిఖించింది. రాబోయే రబీ సేకరణ కోసం 1,917 కేంద్రాలు, 5.40 కోట్ల గన్నీ బ్యాగులు సిద్ధం చేయడంతో పాటు రైతులు ఇంటి నుంచే వాట్సాప్ (73373-59375) ద్వారా AI వాయిస్ గైడెన్స్‌తో సులువుగా రిజిస్ట్రేషన్ చేసుకునేలా పక్కా ఏర్పాట్లు చేసి కూటమి ప్రభుత్వం రైతుల ఎడ్ల తన నిబద్ధతను మరోసారి చాటుకుంది.

**ఆత్మహత్యల రికార్డు జగన్ రెడ్డిది.. కొండంత భరోసా చంద్రన్నది**

రైతుల ఆత్మహత్యల గురించి ‘సాక్షి’ పత్రిక మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది. ఎన్సీఆర్బీ నివేదికల ప్రకారం జగన్ రెడ్డి తన ఐదేళ్ల సాగు వ్యతిరేక పాలనలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే రైతుల ఆత్మహత్యల్లో 3వ స్థానానికి, కౌలు రైతుల మరణాల్లో 2వ స్థానానికి నెట్టి అన్నపూర్ణ లాంటి రాష్ట్రాన్ని ఆత్మహత్యల నిలయంగా మార్చారు. చంద్రబాబు గత పాలనతో పోలిస్తే జగన్ రెడ్డి హయాంలో ఏకంగా 2,552 మంది రైతులు (ఏడాదికి సగటున 400-500 మంది) బలవన్మరణాలకు పాల్పడ్డారు. కానీ జూన్ 2024న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 16 నెలల్లో ఆత్మహత్యల సంఖ్య 128కి (ఏడాదికి 100 లోపునకు) పడిపోయింది. జగన్ రెడ్డి గద్దె దిగే ముందు ఆరు నెలల్లోనే 213 మంది రైతులు చనిపోతే... వారి కుటుంబాలను గాలికొదిలేసిన జగన్ నైజానికి భిన్నంగా, కూటమి ప్రభుత్వం ఆ బాధిత కుటుంబాలకు రూ.7 లక్షల చొప్పున రూ.5.67 కోట్ల పెండింగ్ ఎక్స్‌గ్రేషియా బకాయి లను వెంటనే విడుదల చేసింది. అంతే కాదు 2025-26 బడ్జెట్‌లో ఎక్స్‌గ్రేషియా కోసం రూ.22 కోట్లు కేటాయించి గత జగన్ రెడ్డి ప్రభుత్వం ఎగ్గొట్టిన బాధితులతో కలిపి మొత్తం 214 మందికి రూ.14.98 కోట్ల పరిహారాన్ని వేగంగా అందిస్తూ చంద్రబాబు ప్రభుత్వం అన్నదాతకు కొండంత అండగా నిలిచింది.

**ఆర్బీకేల పేరుతో మోసం...**

గత ప్రభుత్వం ఆర్బీకేల (రైతు భరోసా కేంద్రాలు) చుట్టూ భారీగా ప్రచారం చేసుకున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అవి రైతులకు ఏమాత్రం ఉపయోగపడకుండా పూర్తిగా నిర్వీర్యమైపోయాయి. విత్తనాలు, ఎరువులు అందిస్తామన్న పేరుతో ప్రారంభించిన ఈ కేంద్రాలు.. జగన్ రెడ్డి పాలనా వైఫల్యం వల్ల రైతులకు సేవలందించడం మానేసి, వైసీపీ నేతల అవినీతికి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారిపోయాయి. రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంలో, నాణ్యమైన పురుగు మందులు సరఫరా చేయడంలో ఘోరంగా విఫలమైన ఈ ఆర్బీకేలను ప్రక్షాళన చేస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని ఆర్ఎస్‌కేలు (రైతు సేవా కేంద్రాలు)గా మార్చి సరికొత్తగా పునః ప్రారంభించింది.

**అప్పుల ఊబి నుంచి సాగును గట్టెక్కిస్తున్న ‘కూటమి’ రుణాలు**

జగన్ రెడ్డి హయాంలో కౌలు రైతులను కనీసం మనుషులుగా కూడా గుర్తించకుండా వారికి బ్యాంకుల నుంచి పైసా రుణం అందకుండా చేసి అప్పుల బాధలతో ఆత్మహత్యలకు కారణమైతే... ప్రస్తుత కూటమి ప్రభుత్వం భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు సైతం రికార్డు స్థాయిలో రుణాలందించి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచింది. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో వ్యవసాయ రుణాల కోసం రైతులు అల్లాడిపోతే, కూటమి ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాది 2024-25లోనే నిర్దేశించుకున్న రూ.2,64,000 కోట్ల లక్ష్యాన్ని మించి... ఏకంగా రూ.3,07,089 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి రికార్డు సృష్టించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.3,06,000 కోట్ల భారీ లక్ష్యానికి గాను ఇప్పటికే రూ.2,96,764 కోట్లు అన్నదాతలకు అందించి సాగుకు పెట్టుబడి ధోకా లేకుండా చేసింది. ముఖ్యంగా జగన్ రెడ్డి హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన కౌలు రైతులపట్ల ఈ ప్రభుత్వం అత్యంత మానవీయతతో వ్యవహరిస్తోంది. 2024-25లోనే కౌలు రైతులకు లక్ష్యం కంటే ఎక్కువగా రూ.4,474.11 కోట్ల పంట రుణాలు ఇవ్వడమే కాకుండా 2025-26లో ఏకంగా 8.25లక్షలకు పైగా పంట సాగుదారుల హక్కు పత్రాలు జారీ చేసి రూ.8వేల కోట్ల రుణ లక్ష్యంతో కౌలు రైతులకు చట్టబద్ధమైన హక్కులు, రాయితీ విత్తనాలు, అన్నదాత సుఖీభవ పథకాలను వర్తింపజేస్తూ నిజమైన సామాజిక న్యాయాన్ని చేతల్లో చూపిస్తోంది.

**నాణ్యమైన విత్తనాలతో భరోసా**

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో నాణ్యమైన విత్తనాలు దొరక్క, నకిలీ విత్తనాలతో రైతులు నిలువునా మునిగిపోయారు. 2019-20లో 11.18 లక్షల క్వింటాళ్లుగా ఉన్న సబ్సిడీ విత్తనాల పంపిణీని జగన్ రెడ్డి తన సాగు వ్యతిరేక విధానాలతో 2022-23 నాటికి 7.16 లక్షల క్వింటాళ్లకు దిగజార్చారు. విత్తనాలు సరఫరా చేసిన సంస్థలకు రూ.477 కోట్ల సబ్సిడీ ఎగ్గొట్టారు. కూటమి ప్రభుత్వం రాగానే ఆ వ్యవస్థను ప్రక్షాళన చేసి నాణ్యమైన, ధ్రువీకరించిన విత్తనాలను నేరుగా రైతు గుమ్మం వద్దకే పారదర్శకంగా చేరుస్తోంది.

**పాడి రైతుకు కొండంత అండ**

గత ఐదేళ్ల తుగ్లక్ పాలనలో పశువైద్య వ్యవస్థ పూర్తిగా పడకేసింది. మందులు లేక, బీమా అందక పాడి రైతులు అల్లాడిపోతే... చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పశుసంవర్ధక రంగాన్ని గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన రక్షణ కవచంగా మార్చింది. రైతు సంక్షేమం అంటే కేవలం పంటలే కాదు పశుసంపద కూడా అని నమ్మిన కూటమి సర్కారు గత రెండేళ్లలోనే విప్లవాత్మక మార్పులు తెచ్చింది. అధిక దిగుబడినిచ్చే ఆడ దూడల ఉత్పత్తి కోసం ‘సెక్స్ సార్టెడ్ సీమెన్’ వినియోగాన్ని రికార్డు స్థాయిలో 3.30 లక్షలకు పెంచింది. జగన్ రెడ్డి హయాంలో పశువుల మేత కోసం కూడా కటకటలాడితే... కూటమి ప్రభుత్వం ఏకంగా 30,313 గోకులాలు ఏర్పాటు చేసింది. 31,202 మెట్రిక్ టన్నుల పశుగ్రాసం, 4,217 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేసి పాడి రైతులకు అండగా నిలిచింది.

ఐదేళ్ల పాటు రైతులను నిలువునా ముంచి బకాయిల పేరుతో నట్టేట ముంచిన జగన్ రెడ్డి పాపాలను కడిగేస్తూ... వ్యవసాయాన్ని మళ్లీ పండుగలా మార్చిన ఘనత కూటమి సర్కారుదే! సొంత పత్రికలో రాసే అబద్ధాల ‘ఆత్మఘోష’లకు, క్షేత్రస్థాయిలో అమలవుతున్న వాస్తవాల ‘అన్నదాత సుఖీభవ’కు అస్సలు పోలికే లేదు. రైతులు జగన్‌రెడ్డి అబద్ధాలను నమ్మే రోజులు పోయాయి. వారు ఎప్పుడో వాస్తవాల వైపు నిలిచారు!

బి.నిర్మలాజ్యోతి
అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# ఆక్వా రైతులను ఆదుకుంటున్నది ఎన్డీఏ ప్రభుత్వమే

●రాజకీయ లబ్ధి కోసమే గొడ్డలి పార్టీ విమర్శలు

●రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు మంత్రి అచ్చెన్నాయుడు



పార్వతీపురం (చైతన్యరథం): ఆక్వా రంగాన్ని అస్తవ్యస్తం చేసి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్న గొడ్డలి పార్టీకి వాస్తవాలు మాట్లాడే అర్హత లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. పార్వతీపురం మన్యం జిల్లాలో సమీక్షా సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రతి చిన్న విషయాన్ని రాజకీయ కోణంలో చూస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం గొడ్డలి పార్టీ అధ్యక్షుడికి వెన్నతో పెట్టిన విద్య అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఫీడ్ తయారీ సంస్థలు ఏకపక్షంగా ధరలు పెంచేందుకు ప్రయత్నించినప్పుడు, ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి ఆ ప్రక్రియను వెంటనే నిలిపివేసిందని మంత్రి స్పష్టం చేశారు. "రైతులపై భారం మోపే ఏ ప్రయత్నాన్ని ఈ ప్రభుత్వం ఉపేక్షించదు. విజయవాడలో ఏపిడా ఆధ్వర్యంలో సుదీర్ఘ సమావేశం నిర్వహించి, ప్రపంచవ్యాప్త ముడి పదార్థాల ధరల పెరుగుదల వల్ల కలిగిన ఇబ్బందులను రైతులకు, యాజమాన్యాలకు వివరించాం. ధరల విషయంలో పారదర్శకత ఉండాలని, ఏ నిర్ణయం తీసుకున్నా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే జరగాలని తేల్చిచెప్పాం" అని ఆయన పేర్కొన్నారు.

**అబద్ధపు ప్రచారానికి చెక్**

గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ సబ్సిడీ పేరుతో జరిగిన మోసాలను మంత్రి ఎండగట్టారు. "అప్పుడు ఎన్నికల ముందు అందరికీ రూపాయిన్నరకు విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక జోన్, నాన్‌జోన్ అంటూ రైతుల మధ్య చిచ్చు పెట్టారు. కానీ, నేడు ఎన్డీఏ ప్రభుత్వం ఎలాంటి పరిమితులు లేకుండా ప్రతి రైతుకూ రూపాయిన్నరకే విద్యుత్ అందిస్తోంది. గత ప్రభుత్వం 57 నెలల్లో రూ. 3,300 కోట్లు ఇస్తే, మేము ఒక్క సంవత్సరంలోనే రూ. 1,170 కోట్ల సబ్సిడీని నేరుగా రైతుల ఖాతాల్లోకి చేరుస్తున్నాం. ఇది కదా రైతు పక్షపాత ప్రభుత్వం అంటే?" అని సవాల్ విసిరారు.

గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ల్యాబ్‌లన్నీ కేవలం బోర్డులకే పరిమితమని, రాష్ట్రంలో ఎక్కడా ఒక్క ల్యాబ్ కూడా పూర్తిస్థాయిలో పనిచేయడం లేదని అచ్చెన్నాయుడు ఆరోపించారు. "ఏ గ్రామానికి రమ్మన్నా వస్తా.. అక్కడ ఒక్క పని చేసే ల్యాబ్ చూపిస్తే నా పదవికి రాజీనామా చేస్తా. మీది అబద్ధాల పునాదుల ప్రభుత్వం, మాది వాస్తవాల ప్రభుత్వం" అని ఆయన నిప్పులు చెరిగారు. రొయ్యల ఫీడ్ ధరల నిర్ణయంలో రైతుల ప్రమేయం ఉండాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వివరించారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేసిందని, అందులో రైతులు, తయారీదారులు, ప్రభుత్వ అధికారులు ఉంటారని చెప్పారు. ఇకపై ధరల పెరుగుదలైనా, తగ్గుదలైనా చర్చల ద్వారానే జరుగుతుందని స్పష్టం చేశారు.

"రాజకీయాల కోసం రైతుల ఉసురు తీసుకోవద్దు. ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలను చూసి ఓర్వలేక విమర్శించడం మానుకోండి. నిజాలు మాట్లాడటం నేర్చుకోండి" అని గొడ్డలి పార్టీ అధ్యక్షుడు ఉద్దేశించి మంత్రి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు

# గుడివాడ అమర్నాథ్ వెంటనే క్షమాపణ చెప్పాలి

● భీమిలి నియోజకవర్గం టీడీపీ మహిళల డిమాండ్



భీమిలి (చైతన్యరథం): మహిళలను కించపరిచే విధంగా హోమ్ మంత్రి అనిత పై అవమానకరంగా మాట్లాడిన గుడివాడ అమర్నాథ్ సారీ చెప్పాక పోతే తెలుగు మహిళలు అయినా గృహం ముట్టడిస్తామని భీమిలి తెలుగు మహిళ ప్రెసిడెంట్ బోయి రమాదేవి హెచ్చరించారు. మంగళవారం భీమిలి పార్టీ కార్యాలయం ఆవరణలో గుడివాడ అమర్నాథ్ చిత్ర పటానికి తెలుగు మహిళలు కోడి గుడ్డుతో కొట్టి వ్యతిరేకత ప్రదర్శించారు. అనంతరం భీమిలి పోలీసు స్టేషన్లో గుడివాడ అమర్నాథ్ పై ఎస్.సీ ఎస్.టి కేసు నమోద్ చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బోయే రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రానికి హోంమంత్రిగా చేస్తున్న మహిళ పై వేషధారణను కించపరచడం మహిళలు పట్ల వారికి ఉన్న గౌరవం ఎలాంటిది వ్యక్తమైందన్నారు. మహిళలను. అవమానం చేసిన వైఎస్సార్ పార్టీకి వచ్చే ఎనికలలో పుట్టగతులు ఉండవన్నారు. తెలుగు దేశం పార్టీలో మహిళలకు క్రమశిషణతో ఉంటారని మహిళను గౌరవించే రాష్ట్ర హోమ్ మంత్రిగా చేశారన్నారు. దళిత జాతికి చెందిన మహిళను నోటికొచ్చినట్లు మాట్లాడటం పోలీసులు అమర్నాథ్ పై కేసు నమోద్ చేయాలన్నారు. పార్లమెంట్ పరిధిమహిల అధికార ప్రతినిధి సతీపతి మంగదేవి మాట్లాడుతూ... జిల్లాలో అమర్నాథ్ మతిలేని నాయకుడుగా గుర్తింపు పొందారన్నారు. నోటికి ఎదివస్తే అదే మాట్లాడే అమర్నాథ్‌కు తగిన బుద్ధి చెబుతామన్నారు. 3వార్డు ప్రెసిడెంట్ పూకిల్ల లక్ష్మి కుమారి 5వార్డు పూస అరుణ జ్యోతి 8వార్డు గోడపాటి మినవతి 8వార్డు కార్యదర్శి లంబాడా సంతోష్ పెంటకోట బెంబేలు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి రంగంలో రాణిస్తున్న మహిళలు

●మహిళా పారిశ్రామికవేత్తల విజయాలను వేడుకగా జరుపుకున్న "ఎంటర్‌ప్రెనారీ ఉత్సవం"లో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం (చైతన్యరథం): మహిళలు వ్యాపార రంగంలో సాధిస్తున్న విజయాలు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకమని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్ అన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక మహిళా పారిశ్రామికవేత్త తయారు కావాలన్నదే కూటమి ప్రభుత్వ ఆకాంక్ష అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళా పారిశ్రామికవేత్తల సాధికారత, గ్రామీణస్థాయి నాయకత్వ వికాసాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో విశాఖపట్నంలోని నోవాటెల్‌లో నిర్వహించిన "ఎంటర్‌ప్రెనారీ ఉత్సవం" కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వివిధ ఉత్పత్తుల ప్రదర్శనలను ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ తిలకించారు. మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం ఉపాధి రంగంలో రాణిస్తున్న మహిళలు, గ్రామీణ స్థాయి నాయకులు వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులతో ఎంపీ శ్రీభరత్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎం.పి శ్రీభరత్ మాట్లాడుతూ... మహిళలు ఉద్యోగాలు వెతుక్కునే స్థాయి నుంచి ఉద్యోగాలను కల్పించే స్థాయికి ఎదగడం సమాజ పురోగతికి సంకేతమని ఆయన అన్నారు. ఆవిష్కరణలు, నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం మరియు నాణ్యతతో కూడిన సేవల ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో మరింత గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి నాయకత్వ లక్షణాలు, నిరంతర అభ్యాసం మరియు వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించడం అత్యంత ముఖ్యమని శ్రీభరత్ సూచించారు. ఈ కార్యక్రమంలో విఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, ఆస్పైర్ ఫర్ హార్ ఇన్నోవేషన్ సంస్థ నుంచి దివ్య సంపత్, వైజాగ్ పటం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సంధ్య గోడే, కార్యదర్శి ప్రవీణ్ హుసైన్, ఉపాధ్యక్షురాలు అనిలా నార్ల, పలువురు మహిళ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# 90 శాతం రాయితీపై గిరిజన రైతులకు విత్తనాల పంపిణీ

పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నాడు గౌరవ ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి చేతుల మీదుగా గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాలకు చెందిన గిరిజన రైతులకు ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన వరి, రాగులు, జొన్నలు తదితర విత్తనాలను 90 శాతం రాయితీపై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు స్వల్పకాలిక వరి రకాలు అయిన ఎంటీయూ-1121, ఆర్ఎన్ఆర్-15048, ఎన్ఎల్ఆర్-33349 వంటి రకాలను సాగు చేయాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని చిరుధాన్యాలైన కొర్రలు, జొన్నలు, రాగులను కూడా సాగు చేయడం ద్వారా మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. అలాగే రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను మరింత విస్తృతంగా అనుసరించి తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందాలని సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, వ్యవసాయ సలహాలు అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు కురుపాం మండలానికి 1,400 క్వింటాళ్ల వరి విత్తనాలు, గుమ్మలక్ష్మీపురం మండలానికి 1,580 క్వింటాళ్ల వరి విత్తనాలు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# పర్యాటక హబ్‌గా కైలాసగిరి... మరిన్ని ఆకర్షణీయ ప్రాజెక్టులు



విశాఖపట్నం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు విశాఖ పర్యాటక మణిహారమైన కైలాసగిరిని పర్యటక హబ్‌గా తీర్చిదిద్దే విధంగా తగిన ప్రతిపాదనలు చేయటం జరిగిందని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం అదనపు కమిషనర్ దాట్ల కీర్తి, ఓఎస్డీ కృష్ణ నాయక్, కార్యదర్శి మురళీ కృష్ణతో కలిసి కైలాసగిరిని సందర్శించారు. ఈ సందర్భంగా కైలాసగిరిపై అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న నిర్మాణాలను పరిశీలించారు. ఇక్కడ దుకాణ సముదాయం నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు చేయాలని సూచించారు. త్రిశూల్ వరకు వెళ్లేందుకు వీలుగా బ్యాటరీ కారులను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అలానే పర్యాకులను ఆకట్టుకునేలా ప్రపంచ ప్రఖ్యాత చెందిన నమూనాలను ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం ఆయన కైలాసగిరి వ్యాపారులతో సమావేశమయ్యారు. గ్లాస్ బ్రిడ్జి, త్రిశూల్ ఏర్పాటుతో కైలాసగిరి కిందకి, పైకి వచ్చే సందర్శకుల సంఖ్య పెరిగిందని, పర్యాటకులను విశేషంగా ఆకర్షించేలా మరిన్ని ప్రాజెక్టులు రానున్నాయని పేర్కొన్నారు. కైలాసగిరికి మంచి పేరు తీసుకువచ్చేలా అధికారులు వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ శ్రీ జే సి పి సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో ఘనంగా కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవాలు

● ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ నేత చింతకాయల రాజేష్



నర్సీపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నర్సీపట్నం ధర్మసాగరం స్టార్ హోమ్స్‌లో విజయోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సభను కూటమి నాయకులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు హాజరుకాగా, నర్సీపట్నం టీడీపీ పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్, ప్రధాన కార్యదర్శి లాలం మురళి, బీజేపీ రాష్ట్ర కన్వీనర్ గాదె శ్రీనివాస్, జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ సూర్యచంద్ర, జడ్పీటీసీ రమణమ్మ తదితర నాయకులు పాల్గొని ప్రసంగించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, పరిశ్రమలు లేక రాష్ట్రం తీవ్రంగా వెనుకబడిందని, ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేశారు. కానీ, 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం రెండేళ్ల వ్యవధిలోనే కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని హర్షం వ్యక్తం చేశారు.

**సమావేశంలో చింతకాయల రాజేష్ మాట్లాడుతూ...** కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే రాష్ట్రం అభివృద్ధి బాటలో దూసుకువెళ్తోందని అన్నారు. సూపర్-6 పథకాల్లో భాగంగా 'తల్లికి వందనం' కింద 67 లక్షల మంది విద్యార్థులకు రూ.10 వేల కోట్లు ఖర్చు చేశామని, 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఉచితంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సు ప్రయాణం, 'దీపం' పథకం ద్వారా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. సామాజిక పింఛన్లను రూ.4 వేలకు పెంచడంతో పాటు, మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు, ఆటో డ్రైవర్లకు రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఆయన ఉద్ఘాటించారు.

# రైతాంగ సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత

● రాష్ట్ర జీడీపీలో వ్యవసాయ, అనుబంధ రంగాల ప్రధాన పాత్ర... రెండేళ్లలో రూ.65వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం

● సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచింది : మంత్రి నాదెండ్ల మనోహర్



ఏలూరు (చైతన్యరథం): రైతాంగ సంక్షేమమే కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యతని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక ఇండోర్ స్టేడియంలో మంగళవారం రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధితో కలిసి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

**మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ...** దేశానికీ వెన్నుముక ఐన రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. విత్తనం నాటిన దగ్గరనుండి పండిన పంటకు గిట్టుబాటు దార కల్పించే వరకు రైతుకు అన్ని విధాలా తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం చివరిలో 4.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, 6.30 లక్షల మంది రైతుల నుండి 9132 కోట్ల రూపాయల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయ సీజన్లో కూటమి ప్రభుత్వం 7. 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 10.27 లక్షల మంది రైతుల నుండి కొనుగోలు చేసి 17వేల 455 కోట్ల రూపాయలను రైతులకు చెల్లించామన్నారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసి 6 నెలలకు పైగా బకాయిలు పెట్టిన ధాన్యం కొనుగోలు సొమ్ము 1674 కోట్ల రూపాయలను, నెల రోజుల్లోనే రైతుల ఖాతాలకు జమచేసి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలలోగా రైతుల ఖాతాలకు సొమ్మును జమచేస్తున్నామని మంత్రి చెప్పారు.

**మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ...** ఉమ్మడి జిల్లాను అన్నపూర్ణంగా అన్నదాతలు తీర్చిదిద్దారని, అన్నదాత అంటే అందరికీ భోజనం పెట్టేదాత అన్నారు. గత ప్రభుత్వం అన్నదాతకు రూ.16 వేలు బటన్ నొక్కి చేతులు దులుపుకున్నారని, కూటమి ప్రభుత్వంలో రూ.24 వేలు పెంచి రైతు అభివృద్ధి, సంక్షేమం కొరకు అహర్నిశలు కృషిచేస్తుందని అన్నారు. 2017 సంవత్సరంలో రూ.2,603 కోట్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు చింతలపూడి ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేశారని, గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టును గాలికి వదిలేసారని అన్నారు.

**పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ...** కేంద్ర, రాష్ట్రాలు ఒకే ప్రభుత్వాలు కంటిన్యూగా ఉంటే అభివృద్ధి, సంక్షేమం బ్రహ్మాండంగా జరుగుతాయని అన్నారు. కేంద్రంలో 12 ఏళ్లుగా ఒకే ప్రభుత్వం ఉండుట చేత ప్రపంచంలోనే మన భారతదేశం ఎన్నో ఘనవిజయాలు సాధించి మొదటి స్థానంలో ఉండేందుకు పోటీ పడుతుందని అన్నారు. 76 ఏళ్ళ వయస్సులో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్‌లో పర్యటిస్తున్నారని అన్నారు. కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషిచేస్తున్నామని అన్నారు.

**ఈ సందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ...** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయిందని అన్నారు. రెండు ఏళ్ళ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమం పథకాలు ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉందని, ఈ రోజున ఏలూరు జిల్లాలో విజయవంతంగా కార్యక్రమం జరిగిందని తెలిపారు.

**ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ...** దుర్మార్గపు పాలన నుండి ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు దేవుళ్ళని అన్నారు. పోలవరం, రాజధాని అమరావతి నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు వలన భూసమస్యలు అధికం అయ్యాయని 22 ఏ భూములకు ఏలూరు జిల్లాలో రెండు సార్లు పిజిఆర్‌ఎస్ ఇన్‌ఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన నిర్వహించి ఎంతో మంది రైతులకు విముక్తి కలిగించాలని అన్నారు. కొల్లేరు సమస్యను శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఇందుకు 95 శాతం పనులు అయ్యాయని అన్నారు.

**ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ...** గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అన్ని వర్గాలోని ప్రజలు జీవితాల్లో విశేష మార్పులు తీసుకు వచ్చాయని తెలిపారు. నిరుపేదలు, రైతులు, మహిళలు, యువత, వృద్ధులతో సహా అన్ని వర్గాలు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.

# వైసీపీ అరాచకాలను ప్రజలు అంతం చేశారు

**●సత్తెనపల్లిలో కూటమి విజయోత్సవ సభలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి**



సత్తెనపల్లి (చైతన్యరథం): సత్తెనపల్లిలో జరిగిన కూటమి రెండు ఏళ్ల పాలపై ప్రభుత్వ విజయోత్సవ సభలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అరాచకాలు, అవినీతి మరియు దోపిడీలను గమనించిన ప్రజలు, తమ ప్రజాస్వామ్య వజ్రాయుధంతో ఆ పార్టీని తునాతునకలు చేసి, ఎన్డీఏ కూటమిని 94 శాతం మెజారిటీతో (164 స్థానాల్లో) గెలిపించి చారిత్రాత్మక విజయాన్ని అందించారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన 50 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవంతో రాష్ట్రాన్ని 'స్వర్ణాంధ్రప్రదేశ్'గా మార్చడమే ధ్యేయంగా పెట్టుకున్నారని, 2047 నాటికి ప్రతి కుటుంబం తలసరి ఆదాయాన్ని రూ.53 లక్షలకు పెంచడమే కాకుండా 'ఇంటికో పారిశ్రామికవేత్తను' తయారుచేయడమే ఆయన ఆశయమని వివరించారు. కష్టసమయంలో చంద్రబాబుకు తోడుగా నిలిచిన పవన్ కళ్యాణ్ బంధం శ్రీరామునికి లక్ష్మణుడిలాంటిదని, రాబోయే 20 ఏళ్ల పాటు ఈ కూటమి బలంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశవిదేశాల్లో భారత ఖ్యాతిని పెంచుతూ సుపరిపాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని, సత్తెనపల్లి ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణ అనుభవాన్ని ఆయన కొనియాడారు. గత 2014-19 మధ్య ఎంతో అభివృద్ధి చేసినా, వైసిపి మాయమాటలు, నవరత్నాల ఆశలు మరియు విషప్రచారాల వల్లే తాము 2019లో ఓడిపోయామని విశ్లేషించారు. జగన్ మోహన్ రెడ్డికి కౌన్సిలర్ అయ్యే అర్హత కూడా లేదని, ఆయన హయాంలో నాసిరకం మద్యం వల్ల లక్షలాది మంది ఆరోగ్యం పాడై ప్రాణాలు కోల్పోయారని, యువతను గంజాయికి బానిసలుగా మార్చారని తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు కూటమి నేతలందరూ సమన్వయంతో, సమిష్టిగా ముందుకు సాగి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఏపీ రైతులకు శుభవార్త... జూన్ 20న అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

రైతులకు శుభవార్త. కేంద్ర ప్రభుత్వం జూన్ 20వ తేదీన పీఎం కిసాన్ యోజన నిధులు విడుదల చేయనుంది. ఏటా మూడుసార్లు నిధులు విడుదల చేస్తున్న కేంద్రం.. జూన్ 20న(శనివారం) పీఎం కిసాన్ యోజన 23వ విడత నిధులు రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయనుంది. పీఎం కిసాన్ యోజన కింద రూ.2 వేల చొప్పున మూడు విడతల్లో ఏటా రూ.6000 పెట్టుబడి సాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి అన్నదాత సుఖీభవ పథకం, పీఎం కిసాన్ యోజన కలిపి అమలు చేస్తున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏటా రూ.14 వేలు అందిస్తున్న ఏపీ ప్రభుత్వం.. పీఎం కిసాన్ యోజన సాయం రూ.6000 కలిపి.. అర్హులైన ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20 వేలు బ్యాంక్ ఖాతాలలో జమ చేస్తోంది.

# మహిళల గౌరవాన్ని కించపరిచేలా అమర్నాథ్ వ్యాఖ్యలు

**●బేషరతుగా మంత్రి అనితకు... మహిళలకు క్షమాపణ చెప్పాలి**

**●రాజమహేంద్రవరంలో తెలుగు మహిళలు డిమాండ్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు మహిళలను కించపరిచేలా ఉన్నాయని తెలుగు మహిళలు అన్నారు. హోంమంత్రి వంగలపూడి అనితపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను తెలుగు మహిళ నాయకురాళ్లు తీవ్రంగా ఖండించారు. గోరక్షణపేటలోని శ్రీకారం ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాజమండ్రి పార్లమెంట్ తెలుగు మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, రాజమహేంద్రవరం నగర తెలుగు మహిళ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు కప్పల వెలుగు కుమారి మాట్లాడారు. మహిళల పట్ల గౌరవం లేకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం వైసీపీ నాయకుల సంస్కృతికి నిదర్శనమని విమర్శించారు. ఒక సాధారణ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఎమ్మెల్యేగా, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలిగా, ప్రస్తుతం రాష్ట్ర హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న అనిత ప్రజాసేవలో విశిష్ట పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.

# కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**● ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన**

**● రూ.3.90 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన**

**● రూ.45 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే గోరంట్ల**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగుతుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... ప్రజా సంక్షేమం మరియు ప్రాంతీయ అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామాలు, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈరోజు సాటిలైట్ సిటీ గ్రామంలో రూ.3.90 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, అలాగే రూ.45 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించామని తెలిపారు. ప్రాంత అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులను కేటాయించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సదుపాయాలు, తాగునీటి వసతులు కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రతి కాలనీ, ప్రతి గ్రామానికి మౌలిక వసతులు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే గోరంట్ల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బీసీలపై జగన్ కక్షకు అమర్‌నాథ్ ఘటన నిదర్శనం

**●కాకినాడలో అమర్నాథ్ గౌడ్‌కు నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు**

కాకినాడ (చైతన్యరథం): అమర్నాథ్ గౌడ్ హత్య ఘటనకు మూడేళ్లు పూర్తైన సందర్భంగా కాకినాడ రూరల్లోని వాకలపూడి మహాలక్ష్మి నగర్‌లో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు బాలుడి చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అక్కను వేధిస్తున్న విషయాన్ని ప్రశ్నించినందుకే అమర్నాథ్ గౌడ్‌ను దారుణంగా హత్య చేయడం రాష్ట్ర ప్రజలను కలచివేసిందన్నారు. ఈ ఘటనకు మూడేళ్లు పూర్తైనా బాధిత కుటుంబం ఇంకా న్యాయం కోసం ఎదురుచూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని, అనేక దారుణ ఘటనల్లో బాధితులకు న్యాయం జరగలేదని విమర్శించారు. అమర్నాథ్ గౌడ్ హత్య కేసులో నిందితులు బెయిల్‌పై బయటకు వచ్చి బాధిత కుటుంబాన్ని బెదిరించడం వంటి పరిణామాలు అప్పటి పాలన వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీల సంక్షేమం పేరుతో ప్రజలను మోసం చేసిన గత వైసీపీ ప్రభుత్వం, బాధిత కుటుంబాలకు అండగా నిలవడంలో విఫలమైందని ఆరోపించారు. అమర్నాథ్ గౌడ్ ఘటన ఒక కుటుంబానికి జరిగిన విషాదం మాత్రమే కాకుండా, అప్పటి శాంతిభద్రతల పరిస్థితిని ప్రతిబింబించే సంఘటనగా నిలిచిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బాధితులకు న్యాయం, నేరస్తులకు శిక్ష అనే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమేనన్న సూత్రంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదికగా మహిళా గ్రీవెన్స్

**● మహిళల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మహిళా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మహిళల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... మహిళలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునేందుకు ప్రత్యేక వేదికగా మహిళా గ్రీవెన్స్‌ను నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళల నుంచి ప్రధానంగా గృహ హింస, వేధింపులు, విద్య, ఉపాధి, ఆరోగ్యం, స్థానిక అభివృద్ధి పనులకు సంబంధించిన సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ఇప్పటివరకు వచ్చిన సమస్యల్లో దాదాపు 80 శాతం సమస్యలకు పరిష్కారం అందించామని, ప్రతి వారం వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేలా ప్రత్యేక బృందం పనిచేస్తోందని తెలిపారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో వికాస్ హాస్పిటల్స్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తోందని, స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో అభివృద్ధి, ఉపాధి, విద్య, ఆరోగ్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో గత రెండేళ్లలో రహదారులు, పారిశుధ్యం, డ్రైనేజీ, స్ట్రీట్ లైటింగ్, ఆరోగ్య సదుపాయాలు, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. సుమారు 1,500 మందికి జాబ్ మేళాల ద్వారా ఉద్యోగాలు కల్పించామని, రూ.500 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. మహిళా గ్రీవెన్స్, కార్యకర్తల గ్రీవెన్స్, ప్రజా గ్రీవెన్స్, ఫీల్డ్ విజిట్ల ద్వారా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# SIR కార్యక్రమం విజయవంతం చేయాలి

**● పార్టీ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపు**



నందిగామ (చైతన్యరథం): పట్టణంలోని కాకానినగర్‌లో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సమన్వయ కమిటీ సభ్యులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుత ప్రజా కార్యక్రమాల అమలు, గ్రామీణాభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... జూలై 14, 2026 వరకు నిర్వహించనున్న SIR కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా చేపట్టి విజయవంతం చేయాలని సూచించారు. సమన్వయ కమిటీ సభ్యులు తమ తమ పరిధిలో పూర్తి బాధ్యతలు స్వీకరించి ప్రజలకు చేరువగా పనిచేయాలని, కార్యక్రమం లక్ష్యాలు నెరవేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. అన్ని గ్రామాల్లో డొంక రోడ్ల నిర్మాణ పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు మరింత సౌలభ్యం కలిగేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతో పాటు గ్రామీణాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సభ్యులకు సూచించారు. సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గన్నవరంలో పగడ్బందీగా ఎస్.ఐ.ఆర్. అమలు

గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 15 నుంచి జులై 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో గన్నవరం టీడీపీ పోల్‌మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, ప్రజా ప్రతినిధులు, బి.ఎల్.ఓ.లు, బి.ఎల్.ఎ.లతో కలిసి ఇంటింటికి తిరిగి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ బాపులపాడు మండలంలో 84 పోలింగ్ బూత్ లు ఉండగా నేటికి 72,238 మంది ఓటర్లుగా నమోదయ్యారని, టీడీపీకి సంబంధించిన బి.ఎల్.ఎ.లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఓటర్ల జాబితాలో లోటుపాట్లు లేకుండా ఉండడానికి విజయవంతం చేయాలని సూచించారు. జులై 1, 2026 అర్హత తేదీగా ఎస్.ఐ.ఆర్. నిర్వహిస్తున్నారని, బి.ఎల్.ఓ.లు ఇంటింటి సర్వే ద్వారా ఫారం-6తో కొత్త ఓటర్ల నమోదు, ఫారం-7తో మరణించిన, షిఫ్ట్ అయినవారి తొలగింపు, ఫారం-8తో వివరాల సవరణ చేస్తున్నారని అన్నారు.

# రెండేళ్లలో నమ్మకం - సంక్షేమం - అభివృద్ధికి చిరునామాగా కూటమి ప్రభుత్వం

**●ప్రతి కుటుంబానికి చేరిన సంక్షేమం... ప్రతి గ్రామానికి చేరిన అభివృద్ధి**

**●వేమూరులో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయోత్సవ సభలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**



వేమూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా వేమూరు గ్రామంలోని ఎన్టీఆర్ పురవేదికలో నిర్వహించిన "అభివృద్ధి - సంక్షేమం - ప్రతి కుటుంబానికి చేరిన ప్రభుత్వం" విజయోత్సవ సభ అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు హాజరై ప్రసంగించారు. వేలాదిగా ప్రజలు, మహిళలు, యువత, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... 2024లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును అధికారంగా కాకుండా బాధ్యతగా స్వీకరించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్ర పునర్నిర్మాణానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, పరిపాలనా వైఫల్యాలు, అభివృద్ధి నిలిచిపోవడం, పెట్టుబడులు తరలిపోవడం వంటి పరిస్థితులు నెలకొన్నాయని, అలాంటి పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేసిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తల్లికి వందనం పథకం ద్వారా 67 లక్షల మందికి పైగా విద్యార్థులకు రూ.10,090 కోట్లకు పైగా ఆర్థిక సాయం అందించగా, ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల కింద రూ.65 వేల కోట్లకు పైగా పంపిణీ చేశామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి 71 కోట్లకు పైగా ప్రయాణాలు నమోదు అయ్యాయని తెలిపారు. రైతాంగ సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అన్నదాత సుఖీభవ, రైతు సంక్షేమ కార్యక్రమాలు, పెట్టుబడి సాయం, సాగునీటి ప్రాజెక్టులు, ప్రకృతి వ్యవసాయం వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు అండగా నిలుస్తోందన్నారు.

# అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది : ఎమ్మెల్యే బొండా



విజయవాడ (చైతన్యరథం): తన సోదరిని వేధిస్తున్న వారిని ప్రశ్నించినందుకు 2023 జూన్ 15న పాఠశాలకు వెళ్తున్న 15 ఏళ్ల బీసీ బాలుడు అమర్నాథ్ గౌడ్‌ను దారుణంగా కొట్టి, కట్టేసి సజీవదహనం చేశారని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని పాలించిన అప్పటి ప్రభుత్వం ఈ ఘటనపై స్పందించకపోవడం అత్యంత బాధాకరమని, బీసీలు, దళితులపై జరిగిన అనేక దాడులు, హత్యల పట్ల జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిందని విమర్శించారు. ఒక యువతి తరపున న్యాయం కోరినందుకు అమర్నాథ్ గౌడ్ ప్రాణాలు కోల్పోయాడని, ఆ ఘటన జరిగి నేటికి మూడేళ్లు పూర్తవుతున్నప్పటికీ ఆ కుటుంబం పట్ల కనీస మానవీయ స్పందన కూడా చూపలేదని, అమర్నాథ్ గౌడ్ కుటుంబం ఎదుర్కొన్న బాధను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ గారు ఆ కుటుంబానికి అండగా నిలిచారని గుర్తు చేశారు. కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించడంతో పాటు అమర్నాథ్ గౌడ్ అక్కకు ఉచిత విద్యను అందిస్తున్నారని, ఇంటి నిర్మాణానికి కూడా సహాయం చేశారని తెలిపారు. కుటుంబ భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుందని చెప్పారు.

# పేద ప్రజల సంజీవని సీఎంఆర్‌ఎఫ్ : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ సంజీవనిగా మారిందని గుంటూరు తరపు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మంగళవారం గుంటూరు తూర్పు కార్యాలయంలో 51 మంది సీఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులకు రూ.20 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే నసీర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో అందిస్తున్నామని తెలిపారు. స్థానిక మా కార్యాలయంలో 51 మంది లబ్ధిదారులకు 20 లక్షల రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశాం. అనుకోని అనారోగ్యం కుటుంబాన్ని కుంగదీసిన సమయంలో సీఎం రిలీఫ్‌ఫండ్ అండగా నిలిచిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు రూ.11 కోట్లకుపైగా విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందించామని తెలిపారు. ఇది పేద ప్రజల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని చెప్పారు. రాష్ట్రానికి తలమానికంగా ఉన్న గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్‌కు తలదన్నేలా చేశామని తెలిపారు. ప్రభుత్వం నిధుల కేటాయింపుతోపాటు దాతల సాయంతో అన్ని వార్డులను బలోపేతం చేస్తున్నామన్నారు.

# రాజకీయాల్లో ఉండేందుకు వైసీపీ అర్హత లేదు : ఎమ్మెల్యే బూర్ల



ప్రత్తిపాడు (చైతన్యరథం): రాజకీయాల్లోకి ఉంటేందుకు వైసీపీ ఎటువంటి అర్హత లేదని, వారికి ప్రజాస్వామ్యమన్న, రాజ్యాంగమన్న ఏమాత్రం లెక్కలేదని, కేవలం హింసతోనే ప్రజల్ని భయపెట్టి రాజకీయం చేయాలని చూస్తోందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు వ్యాఖ్యానించారు. తన అక్క కోసం పోరాడి ప్రాణాలర్పించిన అమర్నాథ్ గౌడ్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం గుంటూరులోని 48వ డివిజన్‌లో అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ... గత వైసీపీ ఆరాచక పాలనలో వైసీపీ గూండాలు బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన విద్యార్థి అమర్నాథ్ గౌడ్ అక్కను ర్యాగింగ్ చేస్తుంటే, మీరు చేస్తుంది తప్పు... మా అక్కను ఏం అనొద్దు... అని ఎంత బ్రతిమలాడినా, అమర్నాథ్ నోటిలో గుడ్డను కుక్కి, పెట్రోల్ పోసి మహా దారుణంగా చంపడం ఒక రాక్షస చర్య అనే ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అమర్నాథ్ గౌడ్ సోదరిపై జరిగిన వేధింపుల నుండి రక్షించే క్రమంలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, వైసీపీ పాలనలో జరిగిన ఈ దారుణ ఘటన శాంతి భద్రతల వైఫల్యానికి, మహిళల అభద్రతాభావానికి ఒక నిలువెత్తు ప్రతీకగా నిలిచిందన్నారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి

**● హెూంమంత్రి స్థాయి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం**



కోవూరు (చైతన్యరథం): మహిళల రాజకీయ సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇస్తున్నాయని కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు రాజకీయంగా మరింత ముందుకు రావాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువనేత మంత్రి నారా లోకేష్‌బాబు 33 శాతం రిజర్వేషన్ కల్పించి వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నారనన్నారు. దళిత మహిళగా ఉన్నత విద్యను అభ్యసించి, రాజకీయంగా ఎన్నో పోరాటాలు చేసి రాష్ట్ర హోంమంత్రిగా ఎదిగిన వంగలపూడి అనితపై వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలు అత్యంత నిచమన్నారు. ఆయన వ్యాఖ్యలు రాష్ట్రంలోని మహిళలతో పాటు దేశంలోని ప్రతి మహిళను అవమానించే విధంగా ఉన్నాయన్నారు. రాజకీయంగా ప్రత్యర్థులను ఎదుర్కోలేక వ్యక్తిగత అంశాలు, వ్యక్తిగత హననం, దుస్తులు, మేకప్ వంటి విషయాలను ప్రస్తావించడం తగదని ఆమె పేర్కొన్నారు. రాజకీయాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ తల్లి, చెల్లి, భార్య వంటి మహిళా బంధువులు ఉంటారని, మహిళలను కించపరిచే వ్యాఖ్యలు చేయడం సమాజానికి మంచిది కాదన్నారు. రాజకీయ నాయకుల విధానాలు, నిర్ణయాలపై విమర్శలు చేయవచ్చునని, కానీ వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని స్పష్టం చేశారు. సాధారణ కుటుంబం నుంచి ఉపాధ్యాయునిగా ఉద్యోగ జీవితం ప్రారంభించి, కష్టపడి హోంమంత్రి స్థాయికి చేరుకున్న అనితపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. రాష్ట్ర హోంమంత్రి హోదాలో ఉన్న ఒక దళిత మహిళ ఆత్మవిశ్వాసంతో, గౌరవప్రదంగా ఉండకూడదా అని ప్రశ్నించారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసే వారిని ఆయా పార్టీల నాయకత్వం నియంత్రించాలని సూచించారు. 33 శాతం రిజర్వేషన్ అమలుతో భవిష్యత్తులో మరింత మంది మహిళలు రాజకీయాల్లోకి వస్తారని, వారిని నిరుత్సాహపరిచే ప్రయత్నాలు ఫలించవని అన్నారు. హోంమంత్రి అనితపై చేసిన వ్యాఖ్యలు వారిని మరింత ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపిస్తాయని పేర్కొన్నారు. జిల్లాలో కోవూరు నియోజకవర్గం నుండి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, పెద్ద కుటుంబమని గొప్పలు చెప్పుకునేవారు గతంలో తమను ఎదుర్కోలేక తన గురించి కూడా మాట్లాడితే వారి పార్టీ నాయకులు ఖండించకుండా వారిని ప్రోత్సహించారన్నారు.

## ప్రతి గడపకు వెళ్దాం... రెండేళ్ల కూటమి పాలనలో చేసిన అభివృద్ధిని గర్వంగా చెప్పుకుందాం



దర్శి (చైతన్యరథం): దర్శి టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ నాయకత్వంలో మంగళవారం దర్శి పట్టణం, కురిచేడు రోడ్‌లోని పి.టి.యస్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రజా ప్రభుత్వం రెండేళ్ల కూటమి పాలనపై విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయగలిగామని, సంక్షేమం, అభివృద్ధి చేస్తూ... నిరంతరం ప్రజల మధ్య ఉంటున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు తరల కోసం పరిశ్రమలు, ఉపాధి, విద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ కొత్త సాంకేతిక విప్లవంతో ఆంధ్ర రాష్ట్రాన్ని సాంకేతిక రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో గత ఐదేళ్ళు వైసీపీ పాలనలో పెద్దఎత్తున విధ్వంసం జరిగిందని, కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం ప్రతి గడపకు చేర్చాలన్న లక్ష్యంతో ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం మీ గొట్టిపాటి లక్ష్మి మీ కుటుంబ సభ్యురాలుగా కూటమి ప్రతినిధిగా నిరంతరం శ్రమిస్తుందని తెలిపారు. మన ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీతో 16,347వేల మంది టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత మన లోకేదేనని, అది చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్నారని, ఎంపికైన ఉపాధ్యాయులలో అలజడి కలిగిస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం నాలుగు కాలాలపాటు అధికారంలో ఉంటే మన భవిష్యత్తు, మన పిల్లల భవిష్యత్తు, ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు దేశ దేశాలలో విస్తరిస్తుంది. మనం బాగుంటాం మన పిల్లలు బాగుంటారు. అందుకే ఐక్యంగా ముందుకు వెళ్దామని గొట్టిపాటి లక్ష్మీ పిలుపునిచ్చారు.

## అమర్నాథ్ గౌడ్ త్యాగాన్ని సమాజం ఎప్పటికీ మరవదు

**●సోదరి గౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన అమర్నాథ్ గౌడ్‌కు నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ**




రాజమహేంద్రవరం (చైతన్యరథం): బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పలవారిపాలెంకు చెందిన అమర్నాథ్ గౌడ్ దారుణ హత్య జరిగి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఉదయం స్థానిక అబ్దుల్ ఫంక్షన్ హాల్‌లో రాజమహేంద్రవరం నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ పాలనలో బీసీలపై అనేక రూపాల్లో కక్షసాధింపు జరిగిందన్నారు. తన సోదరిని వేధిస్తున్న విషయమై ప్రశ్నించినందుకే అమర్నాథ్ గౌడ్ అనే అమాయక విద్యార్థిని సజీవ దహనం చేయడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు అప్పటి అధికార వైసీపీ పార్టీకి చెందిన వ్యక్తి కావడం వల్లే అధికార మదంతో రెచ్చిపోయారన్నారు. ఘటన జరిగిన సమయంలో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి అండగా నిలిచిందని గుర్తు చేశారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడంతో పాటు, అమర్నాథ్ సోదరి హేమశ్రీ విద్యాభ్యాస బాధ్యతలను నారా భువనేశ్వరి స్వీకరించడం మానవత్వానికి నిదర్శనమన్నారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆమెకు ఉచిత విద్య అందించడంతో పాటు రూ.10 లక్షల ఆర్థిక సాయం, ఇంటి నిర్మాణానికి అవసరమైన సహాయాన్ని కూడా అందించారని తెలిపారు. సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీల భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేసు విచారణను మరింత వేగవంతం చేసి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రత్యేక న్యాయ సలహాదారులను కూడా నియమించిందని పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రజల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమమే ఊపిరిగా రెండేళ్ల సుపరిపాలన : ఎమ్మెల్యే కురుగొండ్ల



వెంకటగిరి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు విజయవంతమైన సంవత్సరాలు పూర్తి చేసుకున్న వేళ, వెంకటగిరి నియోజకవర్గ స్థాయిలో, సైదాపురం మండల కేంద్రం నందు నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ, బహిరంగ సభ అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ... గడిచిన రెండేళ్ల కాలంలో నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి తాము చేసిన కృషిని వివరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, "తిరుగులేని సంక్షేమం-అద్భుతమైన అభివృద్ధి అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. నియోజకవర్గ పురోగతిలో భాగంగా కేంద్రం నుండి 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం నుండి 40 శాతం నిధులను పక్కా ప్రణాళికతో వినియోగిస్తున్నామని, గత ప్రభుత్వంతో పోలిస్తే నేడు నిధుల పంపిణీలో పారదర్శకత పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

## పెనమలూరులో అమర్నాథ్ గౌడ్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్



పెనమలూరు (చైతన్యరథం): నియోజకవర్గం కంకిపాడు మండలం ప్రొద్దుటూరు గ్రామ బీసీ కాలనీలో అమర్నాథ్ గౌడ్ మూడో వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్, బీసీ సంఘాల ప్రతినిధులు, కూటమి నాయకులు, టీడీపీ కార్యకర్తలు, మహిళలతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడేప్రసాద్ మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాలు, అకృత్యాలను ప్రజలకు గుర్తు చేయడం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్న వయసులోనే అమర్నాథ్ గౌడ్‌పై జరిగిన దారుణ ఘటన రాష్ట్రాన్ని కలచివేసిందని, అమాయక బాలుడిపై పెట్రోల్ పోసి సజీవదహనం చేయడం మానవత్వానికే మచ్చ అని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ఎస్సీ, బీసీ, బలహీన వర్గాల ప్రజలపై దాడులు, హత్యలు, వేధింపులు జరిగాయని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేశారని విమర్శించారు. సైకో పాలనలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతిన్నాయని, అలాంటి దురాగతాలను ప్రజలకు గుర్తు చేస్తూ బాధితులకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో అమర్నాథ్ గౌడ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికార దాహంతో కుటుంబ సభ్యులపైనే అన్యాయం చేశారని, నేడు కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

## రెండేళ్లలో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన ప్రభుత్వం కూటమిదే : ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 13వ డివిజన్ డొంక రోడ్డు చివర ఆంత్ర కళ్యాణ మండపంలో నిర్వహించిన విజయోత్సవ సభలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ప్రధాన ఆకర్షణగా నిలిచారు. భారీ సంఖ్యలో హాజరైన కూటమి శ్రేణులను ఉద్దేశించి ఆయన చేసిన ప్రసంగం సభకు ప్రత్యేక ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ,... ప్రజల ఆశలు-ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా పనిచేస్తోందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుతో పాటు రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదులు వేసిందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి అవకాశాల సృష్టి వంటి అంశాల్లో ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించిందని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. విజయవాడను మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదాలు, కార్యకర్తల అంకితభావం వల్లే కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయవంతమైందని ఆయన అన్నారు.

## అమర్‌నాథ్‌ను బలిగొన్న అరాచక పాలన : టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.నరసింహయాదవ్

తిరుపతి (చైతన్యరథం): బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పలవారిపాలెంకు చెందిన 14 ఏళ్ల ఉప్పాల అమర్‌నాథ్ ను సజీవ దహనం చేసిన అమానుష ఘటనకు నేటితో మూడేళ్లు పూర్తయ్యాయని, ఈ ఘటన వైఎస్సార్సీపీ పాలనలో నెలకొన్న అరాచక పరిస్థితులకు నిదర్శనమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి. నరసింహ యాదవ్ అన్నారు. తిరుపతిలో తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తన అక్క మానాభిమానాలను కాపాడేందుకు వైసీపీకి చెందిన అల్లరి మూకలను ప్రశ్నించినందుకే అమర్‌నాథ్‌ను పెట్రోల్ పోసి సజీవ దహనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాలు గడిచినా ఆ కుటుంబం అనుభవిస్తున్న బాధ ఇప్పటికీ తీరలేదన్నారు. అమర్‌నాథ్ హత్య జరిగిన సమయంలో అప్పటి ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు స్వయంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించారని గుర్తు చేశారు. అమర్‌నాథ్ సోదరి చదువు, భవిష్యత్ బాధ్యతలను తానే చూసుకుంటానని ప్రకటించి కుటుంబానికి అండగా నిలిచారని తెలిపారు.

## మహిళలు తిరగబడితే ఎక్కడ ఉంటారో చూసుకోండి

**●వైసీపీ నాయకులకు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక**

**●పుట్టపర్తిలో జరిగిన రెండేళ్ల సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**●రెండేళ్లుగా రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి విప్లవం జరుగుతోందని వెల్లడి**



రాప్తాడు (చైతన్యరథం): మహిళల గురించి నీచంగా మాట్లాడుతున్న వైసీపీ నాయకులపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఘాటుగా స్పందించారు. మహిళా మంత్రులు, ఎమ్మెల్యేల మీద వైసీపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. ఒక్కసారి మహిళలు తిరగబడితే ఎక్కడుంటారో చూసుకోవాలని హెచ్చరించారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనపై నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆమె పాల్గొన్నారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలతో మమేకమవుతూ ఆమె ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో నరకాసుర పాలన ముగిసి రెండేళ్లవుతోందన్నారు. గత ఐదేళ్లలో ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడ్డారని, రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయిందని ఎమ్మెల్యే సునీత అన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాకనే రాష్ట్రం గాడిలో పడిందని... పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నారన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి పథకం వంటి వాటి గురించి ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత ప్రభుత్వంలో పార్టీలు చూసి సంక్షేమ పథకాలు అమలు చేశారని.. ఎంతోమంది అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో పార్టీలు చూడకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ, అభివృద్ధి విప్లవం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని... మరి ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లాలో యుద్ధ విమానాలు తయారు చేసే పరిశ్రమ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఉన్న పరిశ్రమలు వెనక్కు వెళ్లిపోయాయన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో రాప్తాడులో జాకీ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తే వైసిపి వచ్చిన తర్వాత కమీషన్ల కోసం ఆ కంపెనీ హైదరాబాద్ వెళ్లిపోయేలా చేశారన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే మళ్లీ అదే స్థానంలోనే రేమాండ్స్ పరిశ్రమ తీసుకువచ్చామన్నారు. మరోవైపు రాష్ట్రంలో మహిళల గురించి వైసిపి మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోం మంత్రి అనితపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యల మీద తీవ్రంగా స్పందించారు. మహిళల వ్యక్తిగత విషయాల మీద మాట్లాడే హక్కు ఎవరిచ్చారని నిలదీశారు. మంత్రి సవిత విషయంలో కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కూడా మహిళల గురించి కించపరిచే విధంగా మాట్లాడుతున్నారన్నారు.. ఇలాంటి వారిపై మహిళలు తిరగబడితే ఏం జరుగుతుందో ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. తాము చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలనుకోవడం లేదని పోలీసులు వారిపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రెండేళ్లలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ నిరసన కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే వారికి బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.

## గుడివాడ అమర్నాథ్‌పై మహిళా కమీషన్ చర్యలు తీసుకోవాలి

**●హోమ్ మంత్రిని అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం : మార్కెట్ యార్డు చైర్మన్ లక్ష్మీదేవి**



కళ్యాణదుర్గం (చైతన్యరథం): రాష్ట్ర హోమ్ మంత్రి, దళిత మహిళా నాయకురాలు వంగలపూడి అనిత కట్టు, బొట్టు గురించి అనుచిత వ్యాఖ్యాలు చేసిన మాజీమంత్రి గుడివాడ అమరనాథ్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని కళ్యాణదుర్గం మార్కెట్ యార్డు చైర్మన్, మహిళా నాయకులు డిమాండ్ చేశారు. నేడు ప్రజావేదికలో అమరనాథ్‌రెడ్డి ఫ్లెక్సీకి కోడిగుడ్లతో కొట్టి మరొక్కసారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అమరనాథ్ రెడ్డి... మంత్రిగా పనిచేసి వ్యక్తి ఇలాంటి అనుచిత వ్యాఖ్యాలు చేయడం సమంజసం కాదని, మీ ఇంట్లో కూడా మహిళలు ఉంటారన్నా విషయం గుర్తుంచుకోవాలన్నారు. మీ పార్టీలో కూడా విడుదల రజని, ఆర్కే రోజా ఉన్నారని వాళ్ళు బయటకు వచ్చేటప్పుడు మసిపూసుకు వస్తారా ఎవవ నాయకుడికి మహిళలంటే గౌరవం లేదు కాబట్టే మీరు కూడా ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని బహిరంగ క్షమాపణ చెప్పకపోతే పరిణామలు తీవ్రంగా ఉంటాయాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రభావతి, అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పద్మావతి, మాజీ కౌన్సిలర్లు కోనంకి అమరబిందు, మహాలక్ష్మి, ప్రియదర్శిని, నాగమణి, నిర్మల, రమాదేవి, కల్పన, మమత పాల్గొన్నారు.

## అమర్‌నాథ్ గౌడ్ హత్య అత్యంత దారుణం : ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి



డోన్ (చైతన్యరథం): బీసీ సామాజిక వర్గానికి చెందిన 10వ తరగతి విద్యార్థి అమర్‌నాథ్ గౌడ్‌ను అత్యంత కిరాతకంగా హత్య చేయడం బాధాకరమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. తన అక్కను వేధించిన వ్యక్తిని ప్రశ్నించినందుకు అమర్‌నాథ్‌పై పెట్రోల్ పోసి సజీవ దహనం చేయడం మానవత్వానికే మచ్చ తెచ్చే ఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. అమర్‌నాథ్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే... ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ఘటన జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ బాధిత కుటుంబానికి అండగా నిలిచాయని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమర్‌నాథ్ సోదరి హేమశ్రీ ఉన్నత విద్యకు పూర్తి బాధ్యత వహిస్తామని ప్రకటించడం బాధిత కుటుంబానికి గొప్ప భరోసానిచ్చిందన్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నేరస్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని తగిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. సమాజంలో ఇలాంటి దారుణ ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే, అమర్‌నాథ్ కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం పొందాలని ఆకాంక్షించారు.

## గత వైసీపీ హయాంలో రాష్ట్ర అభివృద్ధి శూన్యం : ఎమ్మెల్యే గుమ్మనూరు



ఆలూరు (చైతన్యరథం): పామిడి మండలం నెమలపల్లి మెయిన్ రోడ్డు నుండి వంకరాజు కాలువ గ్రామానికి కోటి 97 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం బీటీ రోడ్డును ప్రారంభించడానికి గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, ఆయన తనయుడు యువనేత గుత్తి పామిడి ఇన్‌ఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు ఈశ్వర్ రిబ్బన్ కట్ చేసి బిటి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ... గతంలో ఎంతో మంది పాలకులు వచ్చినా కూడా ఈ వంక రాజు కాలువ గ్రామానికి రోడ్డును నిర్మించలేకపోయారని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో కోటి 97 లక్షల రూపాయలతో ఈ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించి గ్రామస్తుల రవాణా సౌకర్యానికి వీలుపడేందుకు దోహదపడ్డామని తెలిపారు. అదేవిధంగా పోయిన ఐదేళ్లలో వైసీపీ గవర్నమెంట్‌లో రాష్ట్రం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని తాను అప్పటి మంత్రిగా ఉన్నా కూడా ఏమీ అభివృద్ధి చేయలేకపోయానని ఇప్పుడు మనరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహాయ సహకారాలతో గుంతకల్ నియోజకవర్గంలో కనీవిని ఎరగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇటీవల గుంతకల్ నియోజకవర్గంలో వైసీపీ నాయకులు వెన్నుపోటుకు రెండేళ్లు అనే కార్యక్రమం చేపట్టడం చాలా విడ్డూరంగా ఉందని, ఎటువంటి అభివృద్ధి చేయకుండా ఇప్పుడు కూటమి అభివృద్ధి చేస్తుంటే దాన్ని కూడా తప్పుడు మార్గంలో చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని మీలో మీరు గొడవలు పడుతూ రెండేళ్లలో మీకు మీరే వెన్నుపోటు పొడుచుకున్నారని ఇంకా చంద్రబాబు వెన్నుపోటు పొడిచారు అనడం సిగ్గుచేటని మీకు నిజంగా సిగ్గు ఉంటే ప్రభుత్వం చేస్తున్న మంచిని కూడా చెడుగా చూపించే ప్రయత్నం చేయరని ఇకనైనా సిగ్గు తెచ్చుకుని కూటమి అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో పామిడి మండల మరియు పట్టణ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు అన్ని అనుబంధ సంఘాల నాయకులు అధికార యంత్రాంగం పెద్దఎత్తున పాల్గొన్నారు.

## హోంమంత్రి అనితపై అమర్నాధ్ వ్యాఖ్యలను ఖండించిన కూటమి మహిళలు

**●ఎన్టీఆర్ టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ ఆధ్వర్యంలో కోడిగుడ్లతో నిరసన**

**●గుడివాడ అమర్నాధ్ తక్షణం క్షమాపణలు చెప్పాలని డిమాండ్**



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదే హెూంశాఖ మంత్రి వంగలపూడి అనితపై మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు గుడివాడ అమర్నాధ్ వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం నాడు తెలుగు మహిళలు తీవ్రంగా ఖండించారు. తక్షణం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఆంత్ర కళ్యాణ మండపంలో జరిగిన కూటమి 2 సంవత్సరాల వార్షికోత్సవాల వద్ద అమర్నాధ్ ఫోటోపై కోడిగుడ్లు విసిరికొట్టి, డౌన్ డౌన్ అని నినదించారు. ఎన్టీఆర్ టీడీపీ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమము జరిగింది. హోం మంత్రి అనిత పై మాజీ మంత్రి అమర్నాధ్ వ్యఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు అనురాధ పేర్కొన్నారు. అమర్నాధ్ వాడిన భాష, ఆ పదజాలాన్ని ఏ మహిళా ఆమోదించరని చెప్పారు. అటు మోడీ, ఇటు చంద్రబాబు, లోకేష్‌లు మహిళలకు 30 శాతం రిజర్వేషన్ ఇద్దామని మాట్లాడుతుంటే వైకాపా నాయకులు మాత్రం మహిళలను కించిపరుస్తున్నారు. ఇటువంటి ప్రేలాపనల వల్లనే ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా చేశారని అభిప్రాయపడ్డారు. టీచర్ వృత్తి నుండి పైకొచ్చి మంత్రి పదవిని చేపట్టిన అనిత ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇట్లా మాట్లాడుతున్నారని విమర్శించారు. పార్టీని చిత్తు చిత్తుగా ఓడించినా తమ తీరును వైకాపా నాయకులు మార్చుకోవడం లేదన్నారు. అమర్నాధ్ తక్షణం హోం మంత్రి అనితకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## జై అమరావతి నినాదాలతో సిడ్నీలో తెలుగు ఎన్నారై కుటుంబ సభ్యుల సంబరాలు



సిడ్నీ, ఆస్ట్రేలియా (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి కేంద్రబిందువైన అమరావతి రాజధాని నిర్మాణానికి మద్దతుగా ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు, తెలుగుదేశంపార్టీ జాతీయ అధికార ప్రతినిధి కలిశెట్టి అప్పలనాయుడు తెలుగు ఎన్నారై కుటుంబ సభ్యులతో కలిసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా "జై అమరావతి" నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి, అభివృద్ధి విజన్‌ను ప్రశంసిస్తూ, అమరావతి నిర్మాణం కోసం స్వచ్ఛందంగా తమ భూములను సమర్పించిన రైతు కుటుంబాలకు ఎంపీ అప్పలనాయుడు, ఎన్నారై తెలుగు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి అనేది కేవలం ఒక రాజధాని మాత్రమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో అమరావతి కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. అనంతరం మాట్లాడిన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ఎన్నారైలు అమరావతి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని, రాష్ట్ర అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని కోరారు.



# ఖండాలు దాటినా... తీయని పలుకు తెలుగే

## నెదర్లాండ్స్‌లో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంత్యుత్సవం

### తెలుగు భాషకు, జాతికి గుర్తింపు తెచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్: కొనియాడిన మన్నవ సుబ్బారావు

**ఆమ్‌స్టర్‌డామ్:** నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టర్‌డామ్‌లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నెదర్లాండ్స్ ఎన్‌ఆర్‌ఐ టీడీపీ కార్యదర్శి వెంకట్ కృష్ణ కోక, నవీన్ ఆచంట సమన్వయపరిచారు. ఈ సందర్భంగా గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ... 'ఒక జాతి అస్తిత్వాన్ని, ప్రత్యేకతను చాటిచెప్పేది మాతృ భాషే అని గుర్తించిన ఎన్టీఆర్ తెలుగును ప్రోత్సహించారు. యూరప్‌లో నివసిస్తున్న ప్రవాసాంధ్రులు ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా వారి పిల్లలను అమెరికాలోని సిలికానాంధ్ర తోడ్పాటుతో చక్కటి తెలుగు నేర్పిస్తున్నారు. మాతృభూమికి దూరమైన మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటున్నారు. నెదర్లాండ్స్‌లో మన బడి ద్వారా 25 మంది వాలంటరీలుగా ఏర్పడి వారానికి రెండు రోజులు నాలుగు గంటల పాటు 250 మందికి తెలుగు నేర్పించడం గర్వకారణం.' అన్నారు. మాతృ భాషను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఐరోపా ఖండంలో తెలుగు వెలుగులు విరజిమ్ముతున్న తెలుగు వారందరికీ సుబ్బారావు అభినందలు తెలియజేశారు.

సంపత్ ఐనంపూడి మాట్లాడుతూ... 'మా పిల్లలు తెలుగు భాషతో పాటు స్కూళ్లలో డచ్, ఇంగ్లీష్, జర్మన్, ఫ్రెంచ్ తదితర భాషలు కూడా నేర్చుకుంటున్నారు. భౌగోళిక సరిహద్దులు భాషకు బంధనాలు కావని వారు నిరూపిస్తున్నారు. భాష సాంస్కృతిక వారధి. అలాంటి వారసత్వ సంపదను పదిలంగా ఉంచుకుంటున్నా'మన్నారు. అనంతరం సిలికానాంధ్ర ఆధ్వర్యంలో నడుస్తున్న మనబడి బోధనా కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో నెదర్లాండ్స్ ఎన్‌ఆర్‌ఐ టీడీపీ అధ్యక్షుడు వివేక్ కరియావుల, ఆచంట గోపాలరావు, సత్యనారాయణ సలకి, అమర్‌చంద్ రావి, వివేక్ కరిఆవుల, ప్రసాద్ రామినేని, పవన్ గుమ్మడి, ప్రవీణ్ ముమ్మినేని, చైతన్య వెల్లంకి, నవీన్ పరుచూరి, ఫణీష్ పోతురాజు, నంద ఉదయగిరి తదితరులు పాల్గొన్నారు.







# పెన్సిల్వేనియాలో 'తానా' త్రోబాల్ సందడి

### అదరగొట్టిన మహిళా క్రీడాకారిణులు... ట్రోఫీ కైవసం చేసుకున్న డ్రాగన్స్ టీమ్... రన్నరప్‌గా అల్టిమేట్ వారియర్స్





**పెన్సిల్వేనియా:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం అటు సేవా కార్యక్రమాలతో పాటు ఆటల పోటీలను కూడా నిర్వహిస్తూ వస్తోంది. ఇందులో భాగంగా పెన్సిల్వేనియాలోని ఓక్స్ నగరంలోని లోయర్ పెర్కియోమెన్ వ్యాలీ పార్క్‌లో 'తానా' మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో మహిళల త్రోబాల్ టోర్నమెంట్-2026 విజయవంతంగా జరిగింది. ఎంతోమంది మహిళలు ఈ పోటీల్లో పాల్గొని క్రీడా ప్రతిభ చాటారు.

టోర్నమెంటు ప్రారంభానికి ముందు 'తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి పోటీల్లో పాల్గొంటున్న టీములకు శుభాకాంక్షలు తెలియజేసి వారిని ఉత్సాహపరిచారు. ఈ టోర్నమెంటును 'తానా' బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్ అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, బెనిఫిట్ కో-ఆర్డినేటర్ వెంకట్ సింగు ప్రారంభించి విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. 60 మందికి పైగా మహిళా క్రీడాకారిణులు పాల్గొనడంతో పోటీలు ఎంతో ఉత్సాహభరితంగా, హోరాహోరీగా సాగాయి. లీగ్ మ్యాచ్‌లు, సెమీఫైనల్స్, ఫైనల్స్‌ల్లో అన్ని టీములు అద్భుతమైన క్రీడా స్ఫూర్తి, ప్రతిభ కనబరిచాయి.

మ్యాచ్‌లను నిష్పక్షపాతంగా నిర్వహిస్తూ టోర్నమెంటు సజావుగా సాగడానికి విశేష కృషి చేసిన మ్యాచ్ రిఫరీలు దీప్తి కోక, చైతన్య కట్టాలకు నిర్వాహకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రంజిత్ మామిడి, దీప్తి కోక, చలం పావులూరి అద్భుతమైన సమన్వయం, అంకితభావంతో టోర్నమెంటు ఘనంగా ముగిసింది. 'యూత్ వాలంటీర్ రాఫెల్ ప్రైజ్' విజేతలుగా నిలిచిన యువ వాలంటీర్లు కేతన్ మామిడి, కార్తికేయ రావత్‌లకు ప్రత్యేక గుర్తింపు లభించింది.

ఈ టోర్నీలో డ్రాగన్స్ టీము విజేతగా నిలిచింది. సభ్యులు అనురాధ సౌందరరాజన్, రూబి ఈశ్వరమూర్తి, శేత్ర సంతానం, మధు మాగేష్, నందిని జనార్దనన్, దివ్యతేజస్విని తిరుమలశెట్టి, రీష్మా దొమ్మరాజు, దివ్య కరుప్పన్, శ్వేత శ్రీగణేష్ విశేష ప్రతిభ కనబరిచారు. 'అల్టిమేట్ వారియర్స్' రన్నరప్‌గా నిలిచింది. ఈ టీములోని సుధ, అభి, కల్పన, భాను, మాలతి, తంగం, హుస్సేని, రంజని సత్తా కనబరిచారు.

టోర్నీకి అండగా నిలిచిన తానా మిడ్ అట్లాంటిక్ బృందానికి, ముఖ్యంగా సునీల్ కోగంటి, ప్రసాద్ క్రొత్తపల్లి, శ్రీధర్ సాదినేని, విశ్వనాథ్ కోగంటి, సురేష్ యలమంచి, ఈవెంట్ గ్రాండ్ స్పాన్సర్ గౌరి కర్రోతు, ఇతర స్పాన్సర్లకు తానా మిడ్ అట్లాంటిక్ నాయకులు కృతజ్ఞతలు చెప్పారు.





### సిడ్నీలో మార్మోగిన

# జై అమరావతి నినాదం






**సిడ్నీ:** ఆస్ట్రేలియాలోని సిడ్నీలో అమరావతికి మద్దతుగా తెలుగు ఎన్‌ఆర్‌ఐ సభ్యులు నిర్వహించిన కార్యక్రమానికి విజయనగరం ఎంపీ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కలిశెట్టి అప్పలనాయుడు హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి కేవలం ఒక రాజధాని మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి ప్రతీక అన్నారు. రాష్ట్ర ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో అమరావతి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రవాసాంధ్రులు అమరావతి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని, రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. "జై అమరావతి" నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి, అభివృద్ధి విజన్‌ను ప్రశంసిస్తూ అమరావతి నిర్మాణం కోసం తమ భూములను స్వచ్ఛందంగా సమర్పించిన రైతుల కుటుంబాలకు ఎంపీ అప్పలనాయుడు, ఎన్‌ఆర్‌ఐ తెలుగు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి నిర్మాణానికి తెలుగు ఎన్‌ఆర్‌ఐ కుటుంబ సభ్యులు పూర్తి మద్దతు ప్రకటిస్తూ రాష్ట్ర పురోగతికి అండగా నిలుస్తామని చెప్పారు.






## నీట్ రీ ఎగ్జామ్..

# 22 వరకు 'టెలిగ్రామ్' నిలిపివేత

న్యూఢిల్లీ: నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం లేపిన నేపథ్యంలో.. రీ ఎగ్జామ్ విషయంలో కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్‌ను కేంద్రం బ్లాక్ చేసింది. నీట్ రీటెస్ట్ జూన్ 21న నిర్వహిస్తుండగా.. జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) సిఫార్సుల మేరకు ఈ తాత్కాలిక ఆంక్షలు విధించింది.

అలాగే జూన్ 30 వరకు మెసేజ్ ఎడిటింగ్ ఫీచర్‌ను భారత్‌లో డిసేబుల్ చేయాలని టెలిగ్రామ్ ను ఆదేశించింది. టైమ్ స్టాంప్‌ను స్థిరంగా ఉంచుతూ గతంలో పోస్ట్ చేసిన మెసేజ్‌ను సవరించడంతో పాటు, పేపర్ లీక్ సాక్ష్యాలను, నిందితుల పేర్లను తారుమారు చేసేందుకు ఈ ఫీచర్‌ను ఉపయోగిస్తున్నట్లు ఎన్టీఏ గుర్తించింది. తమకు ప్రశ్నపత్రం యాక్సెస్ ఉందని మోసపూరిత ప్రచారం చేస్తోన్న అనేక ఛానళ్లు, గ్రూప్లు, బాట్లను అధికారులు ఇప్పటికే తొలగించారు. అయితే ఈ చర్యలు సరిపోవని భావించడంతో, ఆంక్షల అవసరం ఏర్పడిందని ఎన్టీఏ వెల్లడించింది. ఈ ఆంక్షల వల్ల చట్టబద్ధమైన యూజర్లకు అసౌకర్యం ఏర్పడనుంది. ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ.. దేశంలో అత్యంత కీలమైన ప్రవేశ పరీక్షల్లో ఒకటైన నీట్ సమగ్రతను కాపాడేందుకే ఈ చర్యలు తీసుకున్నామని పేర్కొంది.

గతనెల 3న జరిగిన నీట్ ప్రశ్న పత్రాలు లీకైన నేపథ్యంలో దాన్ని రద్దు చేసిన సంగతి తెలిసిందే. కాగా.. 'నీట్ – యూజీ'ని ఈనెల 21న తిరిగి నిర్వహించనున్న నేపథ్యంలో, ఎలాంటి అక్రమాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కేంద్ర ఆరోగ్య, విద్యాశాఖల ఉన్నతాధికారులు ఇటీవల పార్లమెంటరీ సంఘానికి వెల్లడించారు.

**అందుకే టెలిగ్రామ్ బ్లాక్..**

టెలిగ్రామ్ తరహాలోనే వాట్సాప్ ద్వారా కూడా సమాచారం వేగంగా వ్యాపిస్తుంది. అయితే అధికారుల దృష్టిలో ప్రస్తుతం సమస్యకు కేంద్రంగా ఉన్నది టెలిగ్రామ్ ఛానెల్‌ల నెట్‌వర్క్ మాత్రమే. టెలిగ్రామ్‌లో పెద్ద సంఖ్యలో పబ్లిక్ ఛానెల్‌లు, అనామక అడ్మిన్ వ్యవస్థ, భారీ స్థాయిలో ఫైల్ షేరింగ్ సౌకర్యాలు ఉండటం వల్ల చీటింగ్ రాకెట్లకు అది సులభ వేదికగా మారింది. పేపర్ లీక్డ్ నీట్, రీ–నీట్ 2026, ప్రైవేట్ మాఫియా పేరిట కొన్ని టెలిగ్రామ్ ఛానళ్లు.. పరీక్ష పేపర్లకు యాక్సెస్ ఉందని ప్రచారం చేస్తున్నాయి.

ఆ పేపర్లు కావాలనుకున్న అభ్యర్థుల నుంచి రూ. లక్షల్లో డిమాండ్ చేస్తున్నాయని ఎన్టీఏ గుర్తించింది. సదరు ఛానళ్లు, గ్రూప్లను తొలగించినా సమస్య మాత్రం అలాగే ఉంది. దాంతో ఈ యాప్ ను బ్లాక్ చేయాలని కేంద్రానికి సిఫార్సులు చేసింది. దాంతో జూన్ 21న నీట్ రీటెస్ట్ ఉండగా.. జూన్ 22 వరకు టెలిగ్రామ్ పై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. అంతేగాకుండా అందులో చక్కర్లు కొట్టే సమాచారం ఎడిట్ చేసే వీలులేకుండా జూన్ 30 వరకు మెసేజ్ ఎడిటింగ్ ఫీచర్‌ను భారత్‌లో డిజేబుల్ చేయాలని ఆదేశించింది.


**మోసపూరిత గ్రూప్‌లు..**

ఇక మోసపూరిత గ్రూప్‌ల విషయానికొస్తే ఎక్కువగా టెలిగ్రామ్ పేరే వినిపిస్తుంటుంది. ఇక, వాట్సాప్‌తో పోల్చుకుంటే టెలిగ్రామ్ వినియోగదారుల గోప్యతపై ఎక్కువ దృష్టి పెడుతుంది. ఎవరైనా టెలిగ్రామ్‌లో ప్రొఫైల్‌ను సృష్టించుకున్నప్పుడు, ఫోన్ నంబర్‌ను దాచి, కేవలం యూజర్‌నేమ్‌తోనే యాప్‌ను ఉపయోగించవచ్చు వివరాలు బయటకు పొక్కకుండా గ్రూపులు నడిపేందుకు వెసులుబాటు ఉంది. ఒకసారి టెలిగ్రామ్‌లో ప్రొఫైల్ సృష్టించుకున్న తర్వాత, గుర్తింపును అజ్ఞాతంగా ఉంచుకుంటూ, అపరిమిత సంఖ్యలో సబ్‌స్క్రైబర్‌లు ఉండే ఛానెల్‌ను సృష్టించడం చాలా సులభం. అంటే, ఒక బృందం తమ గుర్తింపును దాచుకుని, లక్షలాది మంది సబ్‌స్క్రైబర్‌లతో ఒక ఛానెల్‌ను నడపగలదు. ఆ ఛానెల్ వెనుక ఎవరున్నారో గుర్తించడం చాలా కష్టం. వాట్సాప్‌లో అలాంటి సౌలభ్యం ఉండదు. ఇక ఫైల్ షేరింగ్ విషయంలో కూడా టెలిగ్రామ్ చాలా ఎక్కువ సౌకర్యాలను అందిస్తుంది. ఈ ప్లాట్‌ఫామ్‌లో మీరు ఎలాంటి కంప్రెషన్ లేకుండా 2జీబీ ఫైళ్లను కూడా షేర్ చేయవచ్చు.

టెలిగ్రామ్‌లో వాట్సప్‌లో మాదిరిగా ఎండ్ టు ఎండ్ ఎన్ క్రిప్షన్ డీఫాల్ట్‌గా ఉండదు. మాన్యువల్‌గా సెలక్ట్ చేసుకోవాల్సి ఉంటుంది. వినియోగదారులు వ్యక్తిగతంగా ఏమి పంచుకుంటున్నారో, దేని గురించి మాట్లాడుతున్నారో తాము చూడలేమని వాట్సాప్ చెబుతున్నప్పటికీ, అది ఏఐ టూల్స్‌ని ఉపయోగించి పబ్లిక్ గ్రూపులలో వినియోగదారుల ప్రవర్తనను పర్యవేక్షించగలదు. ఈ పర్యవేక్షణ కారణంగానే సైబర్ నేరగాళ్లు, మోసగాళ్లు వాట్సాప్ కాకుండా టెలిగ్రామ్ వైపు మొగ్గు చూపుతుంటారు.

# స్లోవేకియాతో సంబంధాలు మరింత దృఢం

**- ప్రధాని నరేంద్ర మోదీ**



బ్రటిస్లావా: స్లోవేకియాతో సంబంధాలను సమున్నత శిఖరాలకు చేర్చేందుకు ప్రయత్నిస్తున్నామని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. జీ7 శిఖరాగ్ర సదస్సులో భాగంగా యూరప్‌లో పర్యటిస్తున్న ప్రధాని మోదీ సోమవారం స్లోవేకియాలో దేశ రాజధాని బ్రటిస్లావాలో ఆ దేశ ప్రధాని రాబర్ట్ ఫీకోతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరుదేశాల మధ్య సత్సంబంధాలను మరింత దృఢం చేసుకుంటామని చర్చల సందర్భంగా ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ సందర్భంగా కీలక రంగాల్లో పరస్పర సహకారం, వాణిజ్యం బలోపేతమే లక్ష్యంగా 11 కీలక ఒప్పందాలను ఇరుదేశాల అగ్రనేతలు కుదుర్చుకున్నారు.

వలసలు, డిజిటల్ సాంకేతికత, రక్షణ, ఉన్నత విద్య, క్వాంటం కమ్యూనికేషన్స్ మొదలు పలు రంగాలపై చర్చలు జరిపారు. ద్వైపాక్షిక ఆర్థిక బంధం పటిష్టతే లక్ష్యంగా వీలైనంత త్వరగా ఇండియా–యూరప్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలుకు కృషిచేయాలని ఇరు నేతలు అంగీకారానికి వచ్చారు. దీనిపై ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ద్వైపాక్షిక, బహుముఖ సహకారం మరింత పెరగాలి. అందుకే బంధాన్ని సమగ్ర భాగస్వామ్యం స్థాయికి పెంచుతున్నాం. సమగ్ర భాగస్వామ్యం అనేది మన రెండు దేశాల ఉమ్మడి విశ్వాసాలు, ప్రాధమ్యాలు, ఉమ్మడి భవిష్యత్‌కు ప్రతీక. తాజా చర్చలు రెండు దేశాల బంధాన్ని మరింత సమున్నత శిఖరాలకు చేర్చాయి. అణు శక్తి, జియోథర్మల్ విద్యుత్ వంటి ఇంధన వనరుల ద్వారా ఇంధన భద్రత, సుస్థిరత, స్వావలంభన సాధిద్దాం. మన ఉమ్మడి సామర్థ్యం అమోఘం. మన సంకల్పాలు అత్యున్నతం. ఆటోమొబైల్స్, రైల్వేలు, అధునాతన తయారీకేంద్రాలు, హరిత సాంకేతికతలకు అధిక ప్రాధాన్యతనిద్దాం. పరస్పర విశ్వాసం, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించే దిశగా కలిసి ముందడుగువేద్దాం. భారత్–ఐరోపా సమాఖ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి స్లోవేకియా సమ్మతి తెలిపింది. ఒప్పందం అమల్లోకి వస్తే ఇరుదేశాల్లోని పరిశ్రమలు, అంకుర సంస్థలు, వాణిజ్యం మునుపెన్నడూలేనంతగా ప్రయోజనం పొందటం ఖాయం.. అని మీడియా సంయుక్త ప్రకటనలో ప్రధాని మోదీ అన్నారు.

# ఆయనో పెద్ద జోకర్

***- రాహుల్‌పై డీఎంకే విమర్శలు***



చెన్నై: తమిళనాడులో కాంగ్రెస్– డీఎంకేల మధ్య వైరం రోజురోజుకి పెరుగుతోంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై డీఎంకే ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఆయన పెద్ద జోక్ అంటూ ఎగతాళి చేసింది. ప్రతిపక్ష పార్టీల మధ్య ఐక్యతను రాహుల్ బలహీనపరుస్తున్నారంటూ విమర్శలు గుప్పించింది.

తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో ఐదు సీట్లు నెగ్గిన కాంగ్రెస్.. విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం(టీవీకే)కు మద్దతు తెలిపిన సంగతి తెలిసిందే. దీన్ని డీఎంకే వెన్నుపోటుగా అభివర్ణించింది. దీంతో ఆ పార్టీతో పొత్తును రద్దు చేసుకుంది. ఈ విషయం పై డీఎంకే ఐటీ విభాగం ఎక్స్‌లో తాజాగా ఓ పోస్టు పెట్టింది. 'కాంగ్రెస్ రాజకీయ ఉనికి కోసం పోరాడుతుండగా.. మేం వారిని మా భుజాలపై మోశాం. కానీ.. ఒక కొత్త బొమ్మ రాగానే వారు మాకు హ్యాండ్ ఇచ్చి వెళ్లిపోయారు' అని రాసుకొచ్చింది. ఈసందర్భంగా రాహుల్‌ను ఒక పెద్ద జోక్‌గా అభివర్ణించింది. ఇదే సమయంలో డీఎంకే అధికారిక పత్రిక మురసోలి తన సంపాదకీయంలో రాహుల్‌పై విమర్శలు గుప్పించింది. ప్రతిపక్ష పార్టీల మధ్య విభేదాలు తలెత్తడానికి ఆ కాంగ్రెస్ నాయకుడే కారణమని ఆరోపించింది.

ఇటీవల ఇండియా కూటమి సమావేశంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టింది. 'ఐక్యత గురించి రాహుల్ తెగ ఉపన్యాసాలు ఇచ్చేస్తున్నారు. కానీ పలు రాష్ట్రాల్లో ఆ ఐక్యతను బలహీనపరిచింది ఎవరు? అని ప్రశ్నించింది. కేరళలోని వామపక్ష పార్టీలు ఆయనపై చేసిన విమర్శలను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించింది. రాహుల్‌కు రాజకీయ పరిపక్వత, స్థిరత్వం లేకపోవడమే కూటమిలో విభేదాలకు కారణమని అభిప్రాయపడింది. కూటమిలో ప్రస్తుతం ఉన్న అనేక సమస్యలు కాంగ్రెస్ సొంత చర్యల నుంచే మొదలయ్యాయని పేర్కొంది. ఈ విమర్శలపై కాంగ్రెస్ అధికారికంగా స్పందించలేదు. అయితే, తమిళనాడు ప్రజల తీర్పునకు అనుగుణంగానే పార్టీ వ్యవహరించిందని కాంగ్రెస్ వర్గాలు ఈ ఆరోపణలను తోసిపుచ్చాయి.

# మత్తుమందు ఇచ్చి అత్యాచారం



**- మతం మార్పించి బలవంతంగా వివాహం**
**- భర్తతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసిన వివాహిత**
**- బాధితురాలు ఐఏఎఫ్ అధికారి భార్య**

నాగ్‌పూర్: మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందన ఒక ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారి (ఐఏఎఫ్) భార్యకు డ్రగ్స్ ఇచ్చి.. ఆమె స్నేహితుడు పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడటమే కాకుండా, బెదిరించి మతం మార్పించి.. అమెను బలవంతంగా వివాహం చేసుకున్న దారుణం వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఫిర్యాదు చేస్తానని ఆమె ఎదురుతిరగడంతో గతంలో తీసిన అభ్యంతరకర ఫొటోలు, వీడియోలను నిందితుడు సోషల్ మీడియాలో షేర్ చేశాడు. తనపై జరుగుతున్న అఘాయిత్యాన్ని బాధితురాలు తన భర్తకు తెలియజేయడంతో చివరికి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాయుసేనకు చెందిన అధికారి భార్య 2025 ఫిబ్రవరి 8న ఓ హోటల్లో తన స్నేహితుడు అయాజ్ తాజ్ మదారే అనే వ్యక్తిని కలిసింది. ఆ సమయంలో అతడు ఆమెకు శీతల పానీయంలో మత్తుమందు కలిపి ఇవ్వడంతో అది తాగిన వెంటనే స్పృహ కోల్పోయింది. అనంతరం అతడు ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆ తరువాత తన స్నేహితులతో కలిసి పలుమార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఈ విషయం బయటకు చెపితే అభ్యంతరకర ఫొటోలు ఆమె భర్తకు పంపుతానని, సోషల్ మీడియాలో ప్రచారం చేస్తానని బెదిరించాడు. అంతే కాకుండా అదే ఏడాది మే 31న కల్మేశ్వర్ అనే ప్రాంతానికి తీసుకెళ్లి ఓ మౌలానా సాయంతో మతం మార్చి.. బలవంతంగా వివాహం చేసుకున్నాడు. ఈ విషయం బయటకు రాకుండా ఆమెను నిత్యం బెదిరంచేవాడు. ఏడాదిగా తనపై జరుగుతున్న అఘాయిత్యాన్ని బాధితురాలు ఇటీవల తన భర్తకు చెప్పడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో ఒక వీడియో కీలక సాక్ష్యంగా మారింది. ఆ వీడియోలో నిందితుడు అయాజ్ సదరు మహిళకు మత్తుమందు ఇచ్చి.. ఓ ద్రవాన్ని చల్లుతూ హిప్నటైజ్ చేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. వీడియో ఆధారంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో అయాజ్ సహా ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులు బాధితురాలి నుంచి రూ.4లక్షలు కాజేసినట్లు విచారణలో వెల్లడయ్యిందన్నారు. మతమార్పిడి ఆరోపణలు ఎదుర్కొంటున్న మౌలానా కోసం గాలింపు కొనసాగుతోందన్నారు.

# హర్మూజ్ దాటిన ఇరాన్ నౌకలు

### దిగ్బంధనాన్ని సడలించిన అమెరికా



అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందం అధికారికంగా ఖరారు కానున్న నేపథ్యంలో హర్మూజ్ జలసంధిపై దిగ్బంధనాన్ని అమెరికా ఎత్తివేసింది. ఇంతకాలం హర్మూజ్ జలసంధిని నియంత్రించిన అమెరికా.. పట్టు సడలించింది. దాంతో కనీసం ఐదు ఇరాన్ నౌకలు ఆ జలసంధిని దాటి, అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించాయని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించిన తర్వాత ఆ ప్రభావం హర్మూజ్ జలసంధిలో రాకపోకలపై పడింది. అమెరికా, దాని మిత్రదేశాల నౌకలను ఇరాన్ అడ్డుకోగా.. ఇరాన్ పోర్టుల నుంచి రాకపోకలు సాగించే నౌకలను అడ్డగిస్తూ అమెరికా దిగ్బంధనం ప్రకటించింది. అటు ఇరాన్.. ఇటు అమెరికా హర్మూజ్‌ను దిగ్బంధించడంతో ప్రపంచ దేశాలు ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయాయి.

ఇప్పుడు శాంతి ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్ వర్క్ (మీఖ)పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ బృందానికి నాయకత్వం వహించిన ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాగేర్ ఘాలిబఫ్ సంతకాలు చేశారు. డిజిటల్ రూపంలో ఈ సంతకాలు జరగ్గా.. శుక్రవారం స్విట్జర్లాండ్లోని జెనీవాలో అధికారిక కార్యక్రమం ఉంటుంది. ఈ వరుస పరిణామాల వేళ.. ఇరాన్‌తో శాంతి ఒప్పందపై ప్రకటన చేసినప్పుడే హర్మూజ్ దిగ్బంధనాన్ని ఎత్తివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడది వాస్తవ రూపం దాల్చినట్లు కనిపిస్తోంది.

### రెండు దశలుగా చర్చలు..

అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు రెండు దశల్లో జరుగుతాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వెల్లడించారు. తొలి దశలో ప్రధానాంశం హర్మూజ్ జలసంధి అని వెల్లడించారు. దాంతోపాటు అమెరికా దిగ్బంధనం, ఇరాన్ పునర్నిర్మాణం గురించి చర్చలు ఉంటాయని చెప్పారు. అణు సంబంధిత అంశాలు, ఆంక్షల నుంచి ఉపశమనం వంటివి రెండోదఫాలో చర్చిస్తామని పేర్కొన్నారు. అయితే, లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక కార్యకలాపాలే ఈ ఒప్పంద చర్చలు ఎటువెళ్లాలో నిర్ణయిస్తాయని, ఈ విషయం ట్రంప్ యంత్రాంగానికి బాగా తెలుసునని అన్నారు. ఇజ్రాయెల్ ను కట్టడి చేయాల్సిన బాధ్యత అమెరికా పైనే ఉందని, అది ట్రంప్ నకు పెద్ద సవాలుగా మారబోతోందని వ్యాఖ్యలు చేశారు.

### హర్మూజ్‌పై ఇరాన్ మెలిక

హర్మూజ్ జలసంధి విషయంలో ఇరాన్ మెలిక పెట్టింది. ఎలాంటి రుసుములూ ఉండబోవని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగా.. కొంత సర్వీస్ ఛార్జీగా వసూలుచేస్తామని ఇరాన్ చెప్తోంది. ఈ ఛార్జీల విషయాన్ని ఆ దేశ విదేశాంగశాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బకేయి మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు.

నౌకలు హర్మూజ్ లో ప్రయాణిస్తున్నందుకు ట్రాన్సిట్ టోల్ వసూలు చేయబోం. ఇదే విషయాన్ని ఎప్పటినుంచో చెప్తున్నాం. అయితే నావిగేషన్ సర్వీసులు, పర్యావరణ పరిరక్షణ, నౌకలకు బీమా, ఇతర సముద్రయాన సర్వీసులకు మాత్రం కొంత ఛార్జీలు వసూలు చేస్తామని స్పష్టం చేశారు. అలాగే యుద్ధం ముగించేందుకు ఒక ఒప్పందానికి వచ్చినప్పటికీ.. అమెరికాను విశ్వసించలేమని పేర్కొన్నారు. గత అనుభవాలే తమ అభిప్రాయానికి కారణమని తెలిపారు.

అంతర్జాతీయ సముద్ర చట్టాన్ని పర్యవేక్షించే యునైటెడ్ నేషన్స్ ఒప్పందాల ప్రకారం.. తమ సరిహద్దుగా ఉన్న జలసంధి మీదుగా నౌకలు వెళ్లడానికి ఆయా దేశాలు ఫీజు వసూలుచేయడానికి అనుమతి లేదు. అయితే పైలటింగ్, టగ్గింగ్, పోర్ట్ సర్వీసులు అందిస్తే.. పరిమిత స్థాయిలో ఫీజు వసూలు చేసుకోవచ్చు. ఈ ఫీజు పేరిట ఏ దేశాన్నీ లక్ష్యంగా చేసుకోకూడదు. జలసంధి సహజంగా ఏర్పడుతుంది. కాబట్టి సరిహద్దు దేశాలు ఎలాంటి రుసుములు వసూలు చేయరాదు. అలాకాకుండా తవ్వడం ద్వారా ఏర్పడిన కాలువలను జలసంధికి భిన్నంగా పరిగణిస్తారు. అంతర్జాతీయ వాణిజ్యంలో కీలకమైన సూయిజ్, పనామా కాలువల విషయంలో ఈజిప్ట్, పనామా దేశాలు కొంత రుసుము వసూలు చేయడానికి అనుమతి ఉంది. సూయిజ్‌కు ఈజిప్ట్ కొంత భూమి ఇవ్వడం వల్లే ఆ అనుమతి లభించింది. కాగా.. సుంకాలు విధిస్తే హర్మూజ్‌లో యుద్ధానికి ముందున్న స్థితి ఎప్పటికీ తిరిగి రాకపోవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## ఇజ్రాయెల్ ప్రయోజనాలే మాకు ముఖ్యం: నెతన్యాహూ



అమెరికాతో సంబంధాల విషయంలో తాము సొంత ప్రయోజనాలకే కట్టుబడి ఉంటామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ స్పష్టం చేశారు. అమెరికా- ఇరాన్ మధ్య శాంతిఒప్పందం కుదిరిన నేపథ్యంలో నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తోనూ తనకు కొన్నిసార్లు విభేదాలు వస్తుంటాయని అంగీకరించారు. ఓ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

అమెరికా- ఇరాన్ మధ్య ఒప్పందానికి సంబంధించి ఎదురైన ప్రశ్నకు నెతన్యాహు బదులిస్తూ.. నాకు, ట్రంప్‌నకు మధ్య కొన్నిసార్లు విభేదాలు వస్తుంటాయి. అమెరికాతో సంబంధాల విషయంలో ఇజ్రాయెల్ తన సొంత ప్రయోజనాలకే కట్టుబడి ఉంది. ఇరాన్‌తో శాంతి ఒప్పందాన్ని ట్రంప్ కుదుర్చుకున్నారు. అది ఆయన నిర్ణయం. మాకు మా సొంత ప్రయోజనాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు లేకుండా చూడటమే తన లక్ష్యమన్నారు. తాను అధికారంలో ఉన్నంత కాలం దానిని అడ్డుకుంటానన్నారు శాంతిఒప్పందం ఉన్నా.. లేకున్నా ఇరాన్ వద్ద అణ్వాయుధాలు మాత్రం ఉండవని పేర్కొన్నారు.

ఇటీవల జరిగిన సైనిక ఘర్షణల్లో ఇరాన్ ఆర్థికవ్యవస్థ పతనమైందని నెతన్యాహు పేర్కొన్నారు. దాని సైనికులకు, వ్యూహాత్మక మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఈ నష్టం విలువ వందల బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ సందర్భంగా ఘర్షణ ఇంకా ముగియలేదంటూ నెతన్యాహు హెచ్చరికలు చేశారు. ఇరాన్ దాని మిత్రదేశాల నుంచి ఎదురయ్యే ముప్పులను సమర్థవంతంగా ఎదుర్కొంటూనే ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ రక్షణ వ్యయానికి అదనంగా 350 బిలియన్ షెకెళ్లను (ఇజ్రాయెల్ కరెన్సీ) కేటాయిస్తున్నట్లు నెతన్యాహు ప్రకటించారు.

## కూలిన అమెరికా బీ 52 బాంబర్

### - 8 మంది మృతి



అమెరికా సైన్యానికి చెందిన బీ-52 బాంబర్ ప్రమాదానికి గురైంది. కాలిఫోర్నియాలోని మిలటరీ ఎయిర్‌బేస్‌లో కుప్పకూలింది. ఈ ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. సోమవారం ఎడ్వర్డ్స్ ఎయిర్ ఫోర్స్ బేస్‌లో భోజన విరామం సమయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంపై ఎడ్వర్డ్స్ ఎయిర్ ఫోర్స్ బేస్ ఓ ప్రకటన విడుదల చేసింది. రొటీన్ టెస్ట్ మిషన్‌లో భాగంగా బీ-52 బాంబర్ ఉదయం 11.20 గంటల సమయంలో గాల్లోకి లేచింది.. గాల్లోకి లేచిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలింది. ప్రమాదం జరిగిన సమయంలో లోపల 8 మంది ఉన్నారు. వారందరూ ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. నాన్ కమర్షియల్ విజటర్ పాస్‌లను తాత్కాలికంగా నిలిపి వేశామని ప్రకటించారు. ఇక, ఈ ప్రమాదంపై ఎయిర్ బేస్ అధికార ప్రతినిధిని మీడియా ప్రశ్నించగా.. ఆయన మరింత సమాచారం ఇవ్వడానికి తిరస్కరించారు.

### అత్యంత శక్తివంతమైన యుద్ధ విమానం..

బీ-52 స్ట్రాటోఫోర్ట్రెస్ అమెరికా వైమానిక దళానికి చెందిన అత్యంత శక్తివంతమైన లాంగ్ రేంజ్, సబ్‌సోనిక్ యుద్ధ విమానం. బీ-52 యుద్ధ విమానాలను బోయింగ్ సంస్థ తయారుచేస్తోంది. 1950 నుంచి ఈ యుద్ధ విమానాలు అందుబాటులో ఉన్నాయి. ఇవి 70 వేల పౌండ్ల యుద్ధ సామాగ్రిని రవాణా చేయగలవు. అణు ఆయుధాలతో పాటు అత్యాధునిక క్షిపణులు, బాంబులను మోసుకెళ్లగలవు. బీ-52 బాంబర్లు దాదాపు 50,000 అడుగుల ఎత్తులో ప్రయాణించగలవు. శత్రుదేశాల రక్షణ వలయాలను ఛేదించి, సుదూర ప్రాంతాలపై దాడి చేయడం వీటి ప్రత్యేకత.

అమెరికా వాయు సేన అమ్ములపొదిలో చాలా పాత బాంబర్ విమానాల్లో బి-52 ముఖ్యమైంది. ఇది 1955లో ఆ దేశ వాయుసేన చేతికి వచ్చింది. మొత్తం 744 విమానాలను తయారుచేయగా.. చివరి బి-52 హెచ్ వేరియంట్‌ను 1962లో తయారుచేశారంటే అవెంత పాతవో అర్థం చేసుకోవచ్చు. ఇది ఒక్కటే 20 క్రూజ్ క్షిపణులను ప్రయోగించగలదు. దీనిని అవసరాలకు అనుగుణంగా అమెరికా యుద్ధాల్లో వాడుకుంటోంది. కోల్డ్‌వార్ వేళ అణ్వాయుధాలను ప్రయోగించగల బాంబర్‌గా ఇది భయపెట్టగా.. వియత్నాం యుద్ధంలో చిన్నస్థాయి బాంబర్ మాదిరిగా సేవలు అందించింది. ఇరాన్‌పై దాడుల్లో కూడా ఈ విమానాలను అమెరికా వాడుకుంది..

స్ట్రాటోఫోర్ట్రెస్ విమానాలు చూడటానికి ఆకారంలో చాలా భారీగా ఉంటాయి. యుద్ధ రంగంలో వ్యూహాత్మక దాడులు, క్లోజ్ ఎయిర్ సపోర్ట్, కౌంటర్ ఎయిర్, మారిటైమ్ ఆపరేషన్లకు వీటిని వాడతారు.



## జీ7 సదస్సులో మోదీ, ట్రంప్ కరచాలనం

ఫ్రాన్స్ వేదికగా జీ7 సదస్సు ప్రారంభమైంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కరచాలనం చేశారు. గతేడాది ఫిబ్రవరి తర్వాత వీరిద్దరూ ప్రత్యక్షంగా పలకరించుకోవడం ఇదే మొదటిసారి. సదస్సులో ఇద్దరూ పక్కపక్కనే కూర్చున్నారు. బుధవారం ఇరు దేశాధినేతలు సమావేశం కానున్నారు. అంతకుముందు జీ7 సదస్సు వేదిక వద్ద మోదీకి ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ స్వాగతం పలికారు.

## క్రీడా సంబరాల్లో హింస

### - రణరంగంలా న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్



ఎన్‌బీఏ విజయోత్సవ సంబరాల్లో చెలరేగిన హింసతో అమెరికాలోని న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ ప్రాంతం రణరంగాన్ని తలపించింది. నేషనల్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ (ఎన్బీఏ)లో 53 ఏళ్ల అనంతరం న్యూయార్క్ నిక్స్ జట్టు ఛాంపియన్‌గా నిలవడంతో ప్రజలు సంబరాలు చేసుకుంటుండగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా కొందరు కాల్పులు జరపగా.. పదుల సంఖ్యలో ప్రజలు గాయాలపాలయ్యారు. వెంటనే స్పందించిన పోలీసులు సాయుధుల నుంచి తుపాకులు స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో పోలీసు అధికారులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు తాజాగా బయటకు వచ్చాయి. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అదే సమయంలో కొందరు వ్యక్తులు బ్యాట్లతో పోలీసు వాహనాలను ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటి వరకు 63 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## భారత్ ఏ ఫైనల్ చేరాలంటే...

# భారీ తేడాతో గెలవాలి

**- ముక్కోణపు సిరీస్‌లో నేడు అఫ్గాన్‌తో మ్యాచ్**

**- తీవ్ర ఒత్తిడిలో భారత యువజట్టు**

శ్రీలంకలో జరుగుతున్న ముక్కోణపు సిరీస్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన భారత్ 'ఎ' జట్టు ప్రస్తుతం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. వైభవ్ సూర్యవంశీ, ప్రభ్‌సిమ్రన్ సింగ్, ప్రియాంశ్ ఆర్య, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్ వంటి ప్రతిభావంతులున్నా ఇండియా 'ఎ' జట్టు ఆశించిన ప్రదర్శన చేయట్లేదు. దీంతో జట్టు టైటిల్ గెలవడం కాదు కదా కనీసం ఫైనల్‌కు చేరడం కూడా కష్టంగా కనిపిస్తోంది. తిలక్ వర్మ సారథ్యంలోని యువ జట్టు తొలిమ్యాచ్‌లో శ్రీలంక 'ఏ' పై ఓటమి అంచుల వరకు వెళ్లి చివరకు ఎనిమిది పరుగుల తేడాతో గట్టెక్కింది. తర్వాత అఫ్గాన్‌తో మ్యాచ్లో బ్యాటర్లు రాణించినా బౌలర్లు చేతులేత్తేశారు. దీంతో ఆ మ్యాచ్లో భారత్ డీఎల్ఎస్ ప్రకారం 4 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఇక, తాజాగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో టాప్ ఆర్డర్ నిరాశపర్చడంతో భారత్ భారీ స్కోరు చేయలేకపోయింది. బౌలింగ్ దళం కాస్త మెరుగైన ప్రదర్శన చేయడంతో మ్యాచ్ సూపర్ ఓవర్ దాకా వెళ్లినా చివరకు ఓటమే ఎదురైంది.

**ఫైనల్‌కు చేరుతుందా?**

ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇండియా ఎ జట్టు ఫైనల్కు చేరాలంటే బుధవారం అఫ్గాన్‌తో ఆడాల్సిన చివరి మ్యాచ్లో తప్పక గెలవాలి. అది కూడా భారీ విజయం సాధించాలి. అలా అయితేనే భారత్ ఎ ఫైనల్ చేరే అవకాశాలుంటాయి. ఒకవేళ అఫ్గానిస్థాన్ చేతిలో ఓడితే తిలక్ సేన ఇంటిముఖం పట్టాల్సిందే. అదే సమయంలో అఫ్గాన్ తమ చివరి మ్యాచ్‌లో



శ్రీలంకపై ఓడిపోవాలి. అలా కాకుండా భారీ తేడాతో గెలిస్తే సమీకరణాలు మరింత క్లిష్టంగా మారతాయి. ఎందుకంటే అఫ్గానిస్థాన్‌పై ఇండియా.. శ్రీలంకపై అఫ్గాన్ విజయం సాధిస్తే అప్పుడు మూడు జట్లూ నాలుగేసి పాయింట్లతో సమానంగా ఉంటాయి. మెరుగైన నెట్ రన్‌రేట్ ఉన్న మొదటి రెండు జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఒకవేళ అఫ్గాన్ చివరి రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోతే భారత్, శ్రీలంక ఫైనల్లో తలపడతాయి.

**ఇండియా ఎ జట్టులోకి అశోక్ శర్మ**

ఇండియా ఎ జట్టులోకి ఫాస్ట్ బౌలర్ అశోక్ శర్మను తీసుకున్నారు. ఈ ముక్కోణపు సిరీస్ లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడని యుధ్వీర్ సింగ్ భుజం గాయం కారణంగా సిరీస్ నుంచి వైదొలిగాడు. అతడి స్థానంలో అశోక్‌ను ఎంపిక చేశారు. ఐపీఎల్ 2026లో గుజరాత్‌కు ఆడిన అశోక్.. ఓ మ్యాచ్‌లో 154.2 కి.మీ. వేగంతో బంతిని విసిరి వార్తల్లో నిలిచాడు.

## నేషన్స్ కప్ మహిళల హాకీ టోర్నమెంట్ సెమీస్‌లో భారత్



ఎఫ్ఐహెచ్ హాకీ మహిళల నేషన్స్ కప్ 2026 టోర్నమెంట్లో భారత్ సెమీస్‌కు చేరింది. మంగళవారం న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరంలో నార్త్ హార్బర్ నేషనల్ హాకీ సెంటర్‌లో జరిగిన పూల్– ఎ మ్యాచ్‌లో భారత్ 2–1 తేడాతో జపాన్‌ను ఓడించి సెమీస్‌కు చేరింది. భారత్ తరఫున కెప్టెన్ సలీమా టెటే 33వ నిమిషంలో, ఫార్వర్డ్ లాల్ రెమ్‌సియామి 49వ నిమిషంలో గోల్స్ చేశారు. ప్రత్యర్థి జట్టులో హిరామిట్సు 35వ నిమిషంలో గోల్ చేసింది.

తొలి అర్ధభాగం హోరాహోరీగా సాగింది. ఇరు జట్లు కూడా కొంతసేపు బంతిని తమ ఆధీనంలో ఉంచుకుని, గోల్ చేసే అవకాశాలను సృష్టించుకున్నాయి. అయితే విరామ సమయం వరకు కూడా ఏ జట్టు గోల్ చేయలేదు. మూడవ క్వార్టర్‌లో భారత్ పెనాల్టీ కార్నర్ వ్యూహాన్ని చక్కగా అమలు చేసి గోల్ చేసి ఆధిక్యంలోకి వెళ్లింది. 33వ నిమిషంలో నవనీత్ కౌర్ కొట్టిన షాట్‌ను నిక్కీ ప్రధాన్ చాకచక్యంగా కెప్టెన్ సలీమా వైపునకు మళ్లించింది. ఆమె వెంటనే సమీపం నుంచి గోల్ చేసి భారత్‌కు ఆధిక్యాన్ని అందించింది. జపాన్ కూడా దాదాపు వెంటనే స్పందించింది. రెండు నిమిషాల తర్వాత అంటే 35వ నిమిషయంలో హిరామిట్సు పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి స్కోరును సమం చేసింది.

ఆఖరి పావుగంటలో మ్యాచ్ హోరాహోరీగా సాగుతుండగా, 49వ నిమిషంలో ఫార్వర్డ్ లాల్ రెమ్‌సియామి గోల్ కొట్టి.. భారత్ ను మరోసారి ఆధిక్యంలో నిలిపింది. ఆట చివరి దశలలో స్కోరును సమం చేసేందుకు జపాన్ ప్లేయర్లు తీవ్రంగా ప్రయత్నించి విఫలమయ్యారు. చివరకు 2–1 తేడాతో భారత్ విజయం సాధించింది. వరుసగా రెండు విజయాలు సాధించి పూల్– ఎలో 6 పాయింట్లతో భారత్ అగ్రస్థానంలో ఉండటమే కాకుండా సెమీస్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. జూన్ 18న జరిగే తమ చివరి గ్రూప్ దశ మ్యాచ్‌లో ఉరుగ్వేతో తలపడనుంది.

## సర్‌ప్రీత్ సింగ్ అరుదైన ఘనత



ఫిఫా ప్రపంచ కప్– 2026లో న్యూజిలాండ్ ప్లేయర్ సర్‌ప్రీత్ సింగ్ అరుదైన ఘనత సాధించాడు. ప్రపంచ కప్ మ్యాచ్ తుది జట్టులో చోటు దక్కించు కున్న తొలి భారత సంతతి ఆటగాడిగా నిలిచాడు. న్యూజిలాండ్ తరఫున బరిలోకి దిగిన అతడు ఇరాన్‌పై జరిగిన మ్యాచ్ మొత్తం ఆడి చరిత్ర సృష్టించాడు.

సర్‌ప్రీత్ సింగ్ న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో జన్మించాడు. అయితే అతడి తల్లిదండ్రుల స్వస్థలం పంజాబ్. 27 ఏళ్ల ఈ అటాకింగ్ మిడ్‌ఫీల్డర్‌ను న్యూజిలాండ్ కోచ్ డారెన్ బెజెలీ ఇరాన్‌తో కీలక మ్యాచ్‌లో స్టార్టింగ్ ఎలెవన్‌లోకి ఎంపిక చేశాడు. నంబర్ 10 జెర్సీలో బరిలోకి దిగిన సర్‌ప్రీత్.. 90వ నిమిషం వరకు మైదానంలో కొనసాగాడు. ఇరాన్ గోల్‌పోస్ట్‌పై మూడుసార్లు ప్రయత్నాలు చేయగా.. 61వ నిమిషంలో చేసిన షాట్ గోల్ కీపర్‌ను దాటలేకపోయింది. చివరకు ఈ మ్యాచ్ 2–2తో డ్రాగా ముగిసింది.

ఇదిలా ఉండగా, ఈ వరల్డ్ కప్‌లో భారత మూలాలు కలిగిన మరో ఇద్దరు ఆటగాళ్లు కూడా ఉన్నారు. ఖతార్ జట్టులో తాహ్సిన్ మహ్మద్ జామ్‌షిద్, డీఆర్ కాంగో జట్టులో సామ్యూల్ చోటు దక్కించుకున్నారు. అయితే ఇప్పటివరకు వారిద్దరూ ఇంకా బరిలోకి దిగలేదు.

# శ్రీలంకతో 'ఏ' మ్యాచ్‌లో గొడవ..గొడవ!

**- హేళనగా మాట్లాడిన లంక ఆటగాళ్లు**

**- సహనం కోల్పోయిన వైభవ్ సూర్యవంశీ**

**- అంపైర్ల వివాదాస్పద నిర్ణయాలు**

శ్రీలంక ఏ, భారత ఏ జట్ల మధ్య సోమవారం జరిగిన వన్‌డే మ్యాచ్‌లో పలు వివాదాలు చోటు చేసుకున్నాయి. అంపైర్ల వివాదాస్ప నిర్ణయాలకు తోడు, మైదానంలో తీవ్ర ఆగ్రహావేశాలకు లోనైన ఆటగాళ్లు పరస్పరం తోపులాటకు దిగారు. సూపర్ ఓవర్లో శ్రీలంక ఏడు పరుగుల తేడాతో విజయం సాధించిన తర్వాత ఆ జట్టు సంబరాలు చేసుకుంది. ఓటమి బాధలో ఉన్న వైభవ్‌ను ఉద్దేశించి లంక ఆటగాడు హలంబాగే ఏదో అనడంతో చివర్లో పెద్ద గొడవ తప్పలేదు. వైభవ్ అతడి మీదికి దూసుకెళ్లగా.. అతనూ మీదికొచ్చాడు. సహచర ఆటగాళ్లు వారిని వెనక్కి లాగారు. వైభవ్‌ను హలంబాగే ఏమన్నాడో తాజాగా బయటికొచ్చింది. "మ్యాచ్ ముగిసింది.. ఇక నువ్వు ఇంటికి వెళు.. అంటూ వెక్కిరింతగా మాట్లాడటంతో వైభవ్‌కు కోపమొచ్చినట్లు జాతీయ మీడియాలో వార్తలొస్తున్నాయి. హలంబాగే మాటలతో సూర్యవంశీ సహనాన్ని కోల్పోయి ప్రత్యర్థి జట్టు ఆటగాడిని ఛాతిపై చేయి వేసి తోసేయడానికి ప్రయత్నించాడు. సహచర ఆటగాళ్లు కలుగజేసుకుని వైభవ్‌ను శాంతింపజేశారు. ఇరు జట్ల ఆటగాళ్లు భౌతికంగా నెట్టుకునే వరకు పరిస్థితి వెళ్లడంతో అంపైర్లు జోక్యం చేసుకుని సర్ది చెప్పారు. ఈ ఘటనపైనా, అలానే స్టేడియంలో తగినంత వెలుతురు లేకపోయినా సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చినందున లంక డ్రెస్సింగ్ రూమ్‌లోనూ చర్చ నడిచిందని, భారత జట్టుకు క్షమాపణలు చెప్పాలని కొందరు లంక సభ్యులు సూచించినట్లు సమాచారం.

**శ్రుతిమించిన విమర్శలు**

శ్రీలంక క్రికెట్ బోర్డు మీడియా మాజీ మేనేజర్ బ్రేన్ థామస్ శ్రుతిమించి మాట్లాడాడు. సూర్యవంశీతో పాటు భారత ప్రజల్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేశాడు. సూర్యవంశీ.. అతడి చెత్త కోపానికి



సంబంధించిన ఫుటేజీని ఇప్పుడే చూశాను. క్రికెట్లో ఎల్లో, రెడ్ కార్డులు లేకపోవడం విచారకరం. ఈ కౌబాయ్‌ను తదుపరి మ్యాచ్ ఆడకుండా మ్యాచ్ రిఫరీ నిషేధం విధిస్తే బాగుంటుంది. అప్పుడే ఎలా ప్రవర్తించాలో అతడికి తెలిసి వస్తుంది. అయినా.. ఇండియాలోని గ్రామానికి చెందిన పిల్లాడి నుంచి ఇంతకంటే ఎక్కువగా ఏం ఆశించగలము? శ్రీలంకలో మాదిరి అక్కడి పిల్లల పెంపకం అంత గొప్పగా ఏమీ ఉండదు. హేయ్ సూర్యవంశీ నువ్వు గనుక సంతోషంగా లేకుంటే.. ఇండియాలో నిన్ను పొగుడుతూ నెత్తికెక్కించుకునే వాళ్ల దగ్గరికి వెళ్లిపో. మీ ఇంటికి పో. ఇది జెంటిల్మెన్ గేమ్.. అంటూ బ్రేన్ థామస్ పరుష పదజాలంతో వైభవ్‌ను కించపరిచాడు. దీంతో భారత నెటిజన్లు సైతం థామస్‌కు గట్టిగానే కౌంటర్లు ఇచ్చారు.

స్పెల్లింగ్ సరిగా రాయడం రాని నువ్వు చదువు గురించి మాట్లాడుతున్నావా? 15 ఏళ్ల పిల్లాడిపై ఇంత విషం చిమ్ముతావా?' అంటూ చురకలు అంటించారు.

**అంపైర్ల నిర్ణయాలపై వివాదం**

266 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక ఆఖరి ఓవర్లో 5 పరుగులు చేయాల్సి వచ్చింది. దీంతో మ్యాచ్ చివర్లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. అర్షద్ ఖాన్ గొప్పగా బౌలింగ్ చేసి 5 బంతుల్లో 3 పరుగులే ఇచ్చాడు. చివరి బంతికి లంకకు రెండు పరుగులు అవసరం కాగా.. అర్షద్ వేసిన యార్కర్ బంతి చమిక గుణశేఖర ప్యాడ్‌కు తాకింది. అతను లెగ్ బై కోసం ప్రయత్నించాడు. రెండో పరుగు తీసే క్రమంలో రనౌటవడంతో మ్యాచ్ టై అయింది. లంక 50 ఓవర్లలో 265/9తో నిలిచింది. అయితే చమిక షాట్ ఆడే ప్రయత్నమే చేయలేదు కాబట్టి లెగ్ బై లెక్కలోకి రాదంటూ భారత్–ఎ కెప్టెన్ తిలక్ వర్మ వాదించగా.. అంపైర్లు కొట్టిపారేశారు. దీంతో సూపర్ ఓవర్ అనివార్యమైంది.

ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమికి అంపైర్ల పెనాల్టీ నిర్ణయం కూడా ఒక ముఖ్య కారణమైంది. భారత ఆల్‌రౌండర్ విప్రాజ్ నిగమ్ పిచ్‌పై నిషేధిత ప్రాంతంలో పరుగెత్తాడనే కారణంతో అంపైర్లు ప్రగీత్ రాంబుక్వెల్లా, శాంత ఫొన్సేకా భారత్‌కు 10 పరుగుల పెనాల్టీ విధించారు. ఫలితంగా శ్రీలంక ఇన్నింగ్స్ ప్రారంభానికి ముందే వారి ఖాతాలో 10 పరుగులు చేరాయి. చివరికి అదే 10 పరుగులు భారత జట్టు ఓటమిని శాసించడం గమనార్హం. ఒక 'ఎ' టీమ్ మ్యాచ్‌లో ఇంతటి ఉత్కంఠ, వివాదాలు చోటుచేసుకోవడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**క్రమశిక్షణ చర్యలు ఉంటాయా?**

'ఎ' సిరీస్ మ్యాచ్‌ల పర్యవేక్షణకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అధికారులను నియమించదు. ఈ మ్యాచ్‌లకు సంబంధించిన క్రమశిక్షణా వ్యవహారాలను పర్యవేక్షించదు. అయినప్పటికీ ప్రస్తుత వివాదంతో సంబంధం ఉన్న ఆటగాళ్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. తగినంత వెలుతురు లేదని సమాచారం ఉన్నప్పటికీ 'సూపర్ ఓవర్'ను కొనసాగించడానికి అనుమతించినందుకు మ్యాచ్ అధికారులపై విమర్శలు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో వారిపై ఐసీసీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

చైతన్య రథం సినిమా

బుధవారం 17 జూన్ 2026 X


# 'మహానటి'కి ఆమె ఎంతో సాయం చేసింది..



'మహానటి'సినిమాలో సావిత్రి పాత్రను పోషించడానికి, ఆమె కుమార్తె తనకు ఎంతగానో సహాయపడ్డారని ఆ సినిమా హీరోయిన్ కీర్తి సురేష్ వెల్లడించారు. సావిత్రి జీవితాన్ని తెరపై ప్రదర్శించడానికి చేసిన సన్నాహాల గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కీర్తి పంచుకున్నారు. "ఈ సినిమా చేయడానికి ముందు సావిత్రి నటించిన ఎన్నో సినిమాలను క్షుణ్ణంగా పరిశీలించాను. కానీ, కేవలం నటనను చూసి తెర వెనుక ఆమె వ్యక్తిత్వం గురించి ఎలా తెలుసుకోవాలా అని ఆలోచిస్తూ.. ఆమె కుమార్తె విజయ చాముండేశ్వరితో మాట్లాడాను. ఆమె నాతో ఎన్నో విషయాలను పంచుకున్నారు. అలాగే, షూటింగ్‌కు వచ్చినప్పుడు ఆమె తన వ్యక్తిగత జ్ఞాపకాలను నాతో పంచుకునేవారు. అవి నా మనసులో సావిత్రి పాత్రను తీర్చిదిద్దుకోవడానికి ఎంతగానో సహాయపడ్డాయి. ఒకసారి టీవీలో సావిత్రి గారు ఇచ్చిన ఇంటర్వ్యూ విన్నాను. అది కేవలం రెండు నిమిషాలే ఉన్నప్పటికీ, విన్నాక ఆమె వ్యక్తిత్వం గురించి మనసులో ఒక స్పష్టమైన చిత్రం ఏర్పడింది.

ఆమె ఎంతో సరదాగా, సహజంగా ఉండేవారని, మంచి హాస్య చతురత కలిగినవారని అర్థమైంది. అంతేకాకుండా, ఆ సినిమాకు సంతకం చేసిన తర్వాత, నేను ఎక్కడికి వెళ్లినా ప్రజలు మీరు సావిత్రి గారి సినిమా చేస్తున్నారు కదా! మా అమ్మమ్మ ఆమె గురించి ఇలా చెప్పేవారు.. అంటూ తమ అనుభవాలను పంచుకునేవారు. మా అమ్మకు కూడా ఆమె కథలు తెలుసు. ఇలా వాటన్నింటినీ జోడిస్తే నాకు అవగాహన వచ్చింది. ఆమె వ్యక్తిత్వం బహుశా ఇలా ఉంటుంది. ఇక దీనికి నేను ఎలా ప్రాణం పోయాలి.. అని ఆలోచించాను. కుటుంబ కథలు, వ్యక్తిగత జ్ఞాపకాలు, ఇంటర్వ్యూలు, సావిత్రి అభిమానులు పంచుకున్న కథలే ఆ దిగ్గజ నటి వ్యక్తిత్వాన్ని ఊహించుకోవడానికి నాకు సహాయపడ్డాయని కీర్తి వివరించారు.

'మహానటి' చిత్రంలో దిగ్గజ నటి సావిత్రిగా కీర్తి సురేష్ నటన భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రశంసలు పొందిన ప్రదర్శనలలో ఒకటిగా నిలిచింది. ఈ పాత్ర కీర్తికి ప్రశంసలతో పాటు, ఉత్తమనటిగా జాతీయ చలనచిత్ర అవార్డును తెచ్చిపెట్టింది. 2018లో విడుదలైన ఈ చిత్రానికి నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు. సావిత్రి పాత్రలో కీర్తి సురేష్ నటించగా, దుల్కర్ సల్మాన్, సమంత, విజయ్ దేవరకొండ, రాజేంద్రప్రసాద్, భానుప్రియ ముఖ్య పాత్రల్లో కనిపించారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందించారు. ఇక, ప్రస్తుతం కీర్తి పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఆమె తదుపరి రఘ్తార్, సత్యవాన్ సావిత్రి, రౌడీ జనార్దన, అక్కా సిరీస్‌లో కనిపించనున్నారు.



# ఆ రెండు సినిమాల కథలు నావే..!

షేన్ నిగమ్ కథానాయకుడిగా నటించిన మలయాళ సూపర్‌హిట్ మూవీలు 'భూతకాలం', 'దృఢం'. ఇటీవల మలయాళంలో విడుదలైన 'దృఢం.. తాజాగా ఓటీటీ ప్రేక్షకులనూ అలరిస్తోంది. ఈ రెండు చిత్రాల కథలు తనవేనని చెబుతున్నారు కేరళ బీజేపీ కౌన్సిలర్, మాజీ ఐపీఎస్ అధికారిణి ఆర్. శ్రీలేఖ. ముఖ్యంగా 'భూతకాలం' తాను రాసిన 'భూత భవనం'కు చాలా దగ్గరగా ఉందని పేర్కొన్నారు. అలాగే 'దృఢం' పోలీస్ కథ అని తెలిసి చూశానని, అది కూడా తాను రాసిన స్టోరీనేనని పేర్కొన్నారు. ఈ మేరకు ఫేస్‌బుక్ వేదికగా పోస్ట్ పెట్టారు.

"దృఢం' నేను రాసిన కథే. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. కొన్నేళ్ల కిందట మాతృభూమి వార పత్రికలో 'కరింకుడి పోలీస్ స్టేషన్' పేరుతో ఆ స్టోరీ ప్రచురితమైంది. అదే కథను నా యూట్యూబ్ ఛానల్ వేదికగానూ ఆడియో వెర్షన్ అందుబాటులో ఉంచాను. ఆ కథను చదవలేని వారు ఇక్కడ వింటారనే ఉద్దేశంతో రికార్డు చేశాను. ఇక 'భూతకాలం' కథ కూడా 'భూత భవనమ్' టైటిల్ తో నేను పంచుకున్న అనుభవాల నుంచి తీసిందే. ఈ రెండు చిత్రాల్లో షేన్ నిగమ్ కథానాయకుడిగా నటించడం విశేషం. 'పరవ' మూవీ చూసినప్పటి ఆయన్ను అభిమానిస్తున్నా" అని పేర్కొన్నారు.

## కొట్టిపారేసిన దర్శకుడు

శ్రీలేఖ పేర్కొన్న అంశాలను 'దృఢం' దర్శకుడు మార్టిన్ జోసెఫ్ తోసిపుచ్చారు. ఆమె చెబుతున్న దానిలో వాస్తవం లేదన్నారు. ఈ మేరకు విలేకరులతో మాట్లాడారు. మూవీ చూసిన వారికి ఆమె రాసిన కథతో తీయలేదని ఇట్టే అర్థమవుతుంది. ఇదే విషయాన్ని మా స్క్రీన్‌ప్లే రైటర్స్ వద్ద ప్రస్తావించాను. ఆ వీడియోను మొదటిసారి చేశామని వాళ్లు స్పష్టంగా చెప్పారు. అలాంటప్పుడు ఆమె కథను తీసుకునే అవకాశం ఉండదు కదా.. అని మార్టిన్ తెలిపారు.

'దృఢం' మూవీ జియో హాట్‌స్టార్ స్ట్రీమింగ్ అవుతుండగా, రాహుల్ సదాశివన్ దర్శకత్వంలో వచ్చిన 'భూతకాలం' సోనీలివ్ వేదికగా అందుబాటులో ఉంది. ఈ మూవీ కేరళ స్టేట్ అవార్డును సైతం సొంతం చేసుకోవడం విశేషం.

# అనిల్ రావిపూడి రేర్ ఫీట్!





ప్రస్తుత తెలుగు సినిమా రంగంలోని నలుగురు సీనియర్ స్టార్ హీరోలు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్. ఈ నలుగురితోనూ ముందు తరంలో కొంతమంది ప్రముఖ దర్శకులు సినిమాలు చేసి ఘన విజయాలు సాధించారు. అయితే అలాంటి అవకాశం ఈ తరం దర్శకులలో ఎవరికీ దక్కలేదు. ఇప్పుడు ఆ అరుదైన ఘనతకు హిట్ సినిమాల దర్శకుడు అనిల్ రావిపూడి ఒక్క అడుగు దూరంలో ఉన్నారు. ఇప్పటికే చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్‌లతో సినిమాలు తీసి హిట్ కొట్టాడు అనిల్. ఇక మిగిలిన సీనియర్ హీరో అక్కినేని నాగార్జునతోనూ ఓ సినిమా చేయబోతున్నట్టు అనిల్ తాజాగా ప్రకటించడం విశేషం.

ఇటీవల ఓ ఛానెల్‌లో జరిగిన కార్యక్రమంలో అనిల్ రావిపూడి ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. అలనాటి అందాల నాయిక రాధతో అనిల్ మాట్లాడుతూ, త్వరలోనే నాగార్జునతో సినిమా చేయబోతున్నట్టు తెలిపారు. దాంతో కింగ్ నాగ్ అభిమానులు తెగ ఆనంద పడుతున్నారు. ఎందుకంటే ఇప్పటికే వెంకటేష్‌తో నాలుగు సినిమాలు చేసిన అనిల్... ఇప్పుడు ఐదో సినిమాను వెంకీ, కళ్యాణ్ రామ్ కాంబోలో చేస్తున్నారు. అలానే బాలకృష్ణతో 'భగవంత్ కేసరి' మూవీ చేసి, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక చిరంజీవితో చేసిన 'మన శంకర వరప్రసాద్ గారు' ఘన విజయం సాధించింది. త్వరలోనే నాగార్జునతోనూ మూవీ చేస్తే... అది కూడా బ్లాక్ బస్టర్ కావడం ఖాయమని నాగ్ అభిమానులు భావిస్తున్నారు. వీరిద్దరి కాంబో నుంచి గతంలో వచ్చిన 'హలో బ్రదర్', 'ఘరానా బుల్లోడు', 'ఆవిడ మా ఆవిడే' తరహా అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైన్‌మెంట్ మూవీని ఫ్యాన్స్ ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు.



# నెల్సన్‌తో సూర్య 50?

కరుప్పు' (తెలుగులో వీరభద్రుడు) చిత్రానికి ముందు సూర్య నటించిన చిత్రాలన్నీ నిరాశ పరిచాయి. ఈ సినిమా సక్సెస్‌తో మళ్లీ హిట్ ట్రాక్‌లోకి వచ్చారు సూర్య. 'కరుప్పు' రూ. 340 కోట్ల కలెక్షన్లు రాబట్టడంతో తదుపరి చిత్రాలపై కూడా భారీ ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ప్రస్తుతం ఆయన హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రం తెరకెక్కుతోంది. ఆగస్ట్ 14న ఈ చిత్రం విడుదల కానుంది. ఇప్పుడు సూర్యకి సంబంధించి మరో వార్త నెట్టింట వైరల్ అవుతోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలో సూర్య మైల్ స్టోన్ సినిమా 'సూర్య 50' చేయనున్నారట. నెల్సన్ దిలీప్ కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారని టాక్. ఈ మైలురాయి చిత్రాన్ని ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తీయాలని ప్లాన్ చేస్తున్నారట. దీనికి అనిరుధ్ సంగీతం అందిస్తారని తెలుస్తోంది. అయితే దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. త్వరలోనే వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం నెల్సన్, రజనీకాంత్ తో 'జైలర్ 2' పనుల్లో బిజీగా ఉన్నారు. దీంతో 'సూర్య 50' సెట్స్ పైకి వెళ్లేందుకు ఇంకా టైమ్ పడుతుంది. నెల్సన్-సూర్య కాంబో కుదిరితే తెలుగు, తమిళ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొంటాయి.

# మహేష్, సందీప్ రెడ్డి కాంబో కుదిరిందా?

సూపర్‌స్టార్ మహేష్ బాబు, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో ఓ సినిమా ఉంటుందని ఎప్పటి నుంచో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి.



'యానిమల్' సినిమా కంటే ముందే మహేష్‌తో సినిమా చేయడానికి ప్రయత్నించారు సందీప్ రెడ్డి వంగా. అయితే అది కార్యరూపం దాల్చలేదు. తదుపరి మహేష్, పరుశురామ్‌తో 'సర్కారు వారి పాట' మూవీ చేశాడు. దాంతో ఆ ప్రాజెక్ట్ పక్కకు వెళ్ళింది. ప్రస్తుతం మహేశ్ 'వారణాసి' చిత్రంతో, సందీప్ రెడ్డి 'స్పిరిట్' చిత్రాలతో బిజీగా ఉండటం వల్ల ఆ వార్తల హడావిడి తగ్గింది. అయితే ఇప్పుడు మరోసారి మహేశ్, సందీప్ కాంబో సినిమా గురించి చర్చ మొదలైంది.

వీరిద్దరి కలయికలో సినిమా దాదాపు ఖరారైందని, ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ను ఏషియన్ సినిమాస్ పాన్ ఇండియా స్థాయిలో నిర్మించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఇప్పటిదాకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఆ వార్త ఎప్పుడొస్తుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే వారణాసి చిత్రం పూర్తయిన తర్వాత ఈ చిత్రం మొదలయ్యే అవకాశం ఉంది.

